RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 7(3) Monthly July 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



శ్రీ నేదునూరి గంగాధరం గారు



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 7 (3) - July 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

నేదునూరి గంగాధరం

జానపద వాఙ్మయోద్ధారకుడు శ్రీ నేదునూరి గంగాధరం. జానపద సాహిత్యం మీద మక్కువతో ఆరు వేలకు పైగా జానపద పాటలను సేకరించారు. పల్లె పాటలు, పల్లె పదాలు, పల్లె సాహిత్యం అనగానే మనకు మొదటగా గుర్తుకు వచ్చే పేరు నేదునూరి.

నేదునూరి 1904 సంవత్సరంలో జూలై 4న రాజమండ్రికి మూడు మైళ్ళ దూరంలో ఉన్న కెంతమూరు గ్రామంలో జన్మించారు. 1930లో ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా తన జీవన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఒకవైపు ఉపాధ్యాయుడిగా వృత్తిధర్మాన్ని నిర్వర్తిస్తూ మరొకవైపు తన అభిరుచిలో భాగమైన సాహిత్యానికి ఎనలేని కృషి చేశారు. సాహిత్య విమర్శలో దిట్ట అయిన మానవల్లి రామకృష్ణ కవి శిష్యుడిగా, వారి ఆధ్వర్యంలోనే ఎన్నో నాటకాలు, పద్య కవితలు రచించారు.

నేదునూరి జానపద విజ్ఞానానికి సంబంధించిన విషయాలను సేకరించడానికి సంకల్పించారు. జానపద విజ్ఞానాన్ని వెలికి తీయడానికి నేదునూరి తనకున్న ఆరు ఎకరాల భూమి, చివరకు తన భార్య మెడలోని పుస్తెలు సహితం అమ్మి అపారమైన జానపద వాఙ్మయాన్ని సంపాదించారు. వీరు సేకరించిన వాటిలో జానపద పాటలు, మాటలు, ఆటలు, సామెతలు, జాతీయాలు, నుడికారాలు, నానుడులు, కథలు, గాథలు, యుక్తి లెక్కలు, పొడుపు కథలు, స్త్రీ వేడుక పాటలు, రంగవల్లులు, కథా పదాలు, ప్రాచీన కవుల సాహిత్యం, భజన పాటలు, సాంప్రదాయక సాహిత్యం, జ్యోతిష్యం, వేమన పద్యాలు, త్యాగరాజు కృతులు, సారంగపాణి పదాలు, భక్తి పాటలు, శృంగార సాహిత్యం, నృత్యాలు మొదలగు ఆణిముత్యాల్లాంటి జానపద విజ్ఞానాన్ని వెలికి తీశారు.

నేదునూరి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తూ సెలవుల్లో వూరూరా తిరిగేవారు. వీరు తన పాటలతో జనాన్ని ఆకర్షించి తనకు కావలసిన సమాచారాన్ని వారి నుండి సేకరించేవారు. పల్లె పాటలు, పల్లె పదాలు, పల్లె సాహిత్యం అనగానే నేదునూరి గంగాధరం అనే ఎనిమిది అక్షరాల పేరే సాక్షాత్కరిస్తుంది. నేదునూరి 40 ఏళ్ల నిర్విరామ కృషి ఫలితంగా మేలుకొలుపులు, మంగళ హారతులు, సెలయేరు, వ్యవసాయ సామెతలు, పసిడి పలుకులు, స్త్రీ వ్రత కథలు, జానపద గేయ వాఙ్మయవ్యాసావళి, ఆటపాటలు, మిన్నేరు, మున్నేరు, పండుగలు-పరమార్థములు, వ్యవసాయ ముహూర్త దర్పణం, గృహవాస్తు దర్పణం, పుట్టుమచ్చల శాస్త్రం, కోడిపుంజుల శాస్త్రం, కోడిపుంజుల శాస్త్రం మొదలగు వీరి రచనలు.

జానపద సాహిత్యంతో పాటు చైనా దురాక్రమణ, నెహ్రూ పూర్ణ చరిత్ర అనే బుర్ర కథలు రచించారు. జానపద వాఙ్మయోద్ధారకుడిగానే కాక జానపద ప్రదర్శనా కళల తొలి పరిశోధనా పితామహుడిగా ప్రసిద్ధులైయ్యారు. వీరి కృషికి ఫలితంగా కవి కోకిల, వాస్తు విశారద, వాఙ్మయోద్ధారక, జానపద బ్రహ్మ బిరుదులందుకున్నారు. జానపద సాహిత్యాన్ని ఉద్యమంగా నడిపిన నేదునూరి 1970 మార్చి 11న పరమపదించారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	నవకవులకు నాంది - మణిపూసలు	- అడ్డగూడి ఉమాదేవి	6
2.	ఆంధ్రదేశము, ఆంధ్రత్వము - భావనలు : ఒక పరిశీలన	- డా॥. డి. సహదేవుడు & - డా॥. యం. హరిప్రసాద్	9
3.	వెంగమాంబ వైధవ్య జీవితం - సామాజికాంశాలు	- డా॥. జి. పార్వతి	13
4.	అనంత జీవనం నవల : పేదరికం, పర్యావరణం, హక్కులు	- డా॥. వెంకట రామయ్య గంపా	15
5.	జాతరలో నా అనుభవాలు	- గునుగుంట్ల శైలజ	19
6.	కన్నడ కథల్లో యదార్థ జీవిత యదార్థ దృశ్యాలు	- డా॥. మల్లేశప్ప సిద్రాంపూర్ & - డా॥. శ్రీనివాసరావు కాసర్ల	23
7.	కళింగాంధ్ర గేయకథ 'పందిరి పాట'	- కూన వెంకటరామకృష్ణ	30
8.	డా॥. శాంతినారాయణ నాలుగు అస్థిత్వాలు నవలికల్లో సామాజిక దృక్పథం	- ఎం. అనంతలక్ష్మి	33
9.	మహాభారతం - విదురుని పాత్ర పరిశీలన	- డా॥. ఎం.లక్ష్మయ్య	38
10.	ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారి భక్తి తత్వం	- నలసాని రాం ప్రసాద్	42
11.	'కన్నీరు ఉప్పగా ఉంటుంది' కథా పరిశీలన	- నరకబోయిన రాము	50
12.	తెలంగాణ సాహితీ స్మరణీయులు-తొలి తెలుగు కథా రచయిత్రి అచ్చమాంబ	- రమావత్ రజిత	55
13.	'విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు' హాస్యం / వ్యంగ్యం	- దేవులపల్లి సాయికృష్ణ	58
14.	గంటేడ గౌరునాయుడు కథలు - స్త్రీల హక్కులు	- బలరామమహంతి శశికళ	62
15.	దక్షిణ కాశీగా, ఏకాంబరేశ్వరము : తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు	- డా॥. పి. శివకుమార్ సింగ్	67
16.	పాకాల యశోదారెడ్డి కథలు సామాజికాంశాలు	- సుధామల్ల ప్రవంతి	70
17.	దక్షిణాంధ్ర యుగంలో వైదిక కర్మాచరణం	- వై. శివకుమార్	74
18.	పాత్ర సృజన పద్ధతి	- ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు	77
19.	Afflictions of Contemporary Society ...	- Aadhyashree R & - Dr. Shibani Chakraverty Aich	85
20.	Geography Education in School Curriculum : Need to ...	- Dr. NrapendraVir Singh & - Deepak Kumar	92
21.	Custodians of Biosystem as Reflected in	- Dr. N. S. Vijayalakshmi & - R. S. Vetriselvi	100
22.	Totems of the Tribes of Chota Nagpur ...	- Dr. Anup Kumar Kujur	110

23. Story structure and its effects on human real life ...	- Dr. V. Srividya & - P. Anitha	121
24. Negotiating Public Space : An Analysis of Hijab ...	- Muhammadali Koran Kulangara	127
25. An ethno-cultural studyof Shershabadia dialect in ...	- Rahamat Shaikh	132
26. Moon Formula: Tamil Cinema Songs and Women	- B. Arthi & - Dr. Y. Srinivasa Rao	138
27. Dhokra Casting : The Traditional Craft form of India	- Dr. K. Mrutyunjaya Rao	146
28. Use of Dictionary : A tool to learn English Language	- Dr. P. Sarath Chandra	151
29. A Challenge and A Proposed Approach : Developming ...	- Sultana Parvin & - Dr. Samir Khan	158

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నవకవులకు నాంది – మణిపూసలు

– అడ్డగూడి ఉమాదేవి, తెలుగు అధ్యాపకురాలు, వరగంగల్.

తరంగిణీ సదృశ్యమైన సాహిత్య ప్రవాహంలో విలక్షణ ప్రక్రియగా ప్రవేశించి తన అస్తిత్వాన్ని నిలుపుకొని చైతన్య తరంగమై అనతి కాలంలోనే ఎందరో కవులను ,శ్రోతలను ఆకట్టుకున్న ప్రక్రియ మణిపూసలు.సాహిత్య ప్రక్రియలలో గానయోగ్యమైనవెన్నో ఉండగా తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని సాహితీ వినీలాకాశంలో విరిసిన నవ్య కౌముదీ ప్రసూనం మణిపూస.

విశ్వశ్రేయం కావ్యం అన్న నన్నయ్య నోటి మాటలను నిజం చేస్తూ ఎందరెందరో కవనసేద్యం చేస్తు కొత్త పుంతలను త్రొక్కుతున్నారు.

కళామతల్లి ఒడిలో ఎన్నో ప్రక్రియలు పురుడు పోసుకుంటున్న తరుణంలో అల్పాక్షరములననల్పార్థ రచన కల్పించుటయె గాదె కవి వివేకంబు ''అన్న పాల్కురికి సోమనాధులవారు ద్విపదకు పురుడు పోస్తే ఆధునిక కవులు పద్యాలను సులభశైలిలో రచించగా ,గురజాడ అప్పారావుగారు మాత్రా ఛందస్సులో ముత్యాల సరాలు వ్రాసి చిరకీర్తి గడించి సాహిత్య చరిత్రలో తనకంటు ఒక ప్రత్యేకతను సాధించారు.

ఆధునిక కాలంలో నవ్యశైలితో భావనవ్యత,భావ గాంభీర్యం, చమత్కారం, ధ్వని ప్రధాన లక్షణాలుగా ఆవిర్భవించిన నానీలు, హైకులు, గజల్స్, రుబాయిలు, మొగ్గలు, రెక్కలు, మెరుపుల వంటి అనేక లఘు రూపాల కాదరణ లభించగా, శ్రీపద అన్న కలం పేరుతో ఊరిపేరే ఇంటిపేరుగా స్థిరపడిన వడిచర్ల సత్యం కలం నుండి జాలువారిన ప్రక్రియ మణిపూసలు వడిచర్ల సత్యం అక్షరాలతో ఆడుకుందాం, విప్పిచెప్పు బాల, తెలుగు శతకం, తెలంగాణ గాంధీ కేసీఆర్, చెఱువు నవ్వింది వంటి అనేక గ్రంథాలు వెలువరించడమే గాక 26/4/2018 నాడు మణిపూసలకు అంకురార్పణ చేసారు.

గాలిలేకపోయినా
నీరులేక పోయినా
సృష్టికి చలనంబు లేదు

కాంతి లేకపోయినా అన్న నాలుగు పంక్తులు నాటి వాల్మీకి నోటి వెంట వెలువడిన అనుష్టుప్ ఛందస్సులా అప్రయత్నంగా సత్యం నోటి వెంట శారదా మాత పలికించగా ఇంతింతై వటుడింతయై అన్న చందంబుగా, ఆ ప్రక్రియలో మణిపూసలు వెల్లువలా ప్రవహిస్తూనే ఉండగా, మినీ కవితలా ఉన్న ఈ ప్రక్రియనాదరించి అనతి కాలంలోనే అనేకులు శతాధిక మణిపూసలు రాసారు. రవీంద్ర భారతిలో ఒకే వేదికమీద ఒకేసారి ఇరవై ఐదు మంది రాసిన మణిపూసల సంపుటాల ఆవిష్కరణ జరగడం విశేషం కాగా ఇంగ్లీషు, మరాఠీ, హిందీ భాషలలోకి కూడా అనువదించబడిన ప్రక్రియ మణిపూసలు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, తెలంగాణా బుక్ ఆఫ్ రికార్డులలో నమోదుగావించబడ్డ తొలి తెలుగు ప్రక్రియ అంటే అతిశయోక్తికాదు.

మణిపూసల నియమాలు :

ఇందులో

1) నాలుగు పాదాలుంటాయి
2) 1,2,4 పాదాలలో అంత్యప్రాస మరియు 10,11,12 మాత్రలలో ఏదైనా ఒక సంఖ్య ఉపయోగిం చాలి, అనగా ఈ పాదాలలో సమాన మాత్రలుండాలి.
3) మూడవ పాదానికి అంత్యప్రాస ఉండరాదు, 10 నుండి 12 మాత్రలుండాలి.
4) 3,4 పాదాలలో కవితామెరుపుండాలి.

(లఘువుకు(1) కు ఒక మాత్ర,గురువుకు (రెండు మాత్రలు)

సరళ నియమాలు, మాత్రా ఛందస్సుకావడం వలన

అవధానుల నుండి విద్యార్థుల వరకు ఆకర్షితులవు తున్నారు. విద్యార్థులలో నిగూఢంగా దాగిన సృజన శక్తిని, రచనా కౌశలాలను వెలికితీయడంలో ఉపయుక్తమైన ప్రక్రియ మణిపూసలు. వారి రచనా శైలిని గమనించి తగిన సలహాలు సూచనలతో ప్రోత్సహిస్తే భావోద్వేగంలో అలవోకగా రాసుకొని ఆత్మ సంతృప్తి చెందే వారికి ఇలాంటి ప్రక్రియలపై అవగాహన కలిగిస్తే ముందు తరాలకు రచయితలుగా ఎదుగగలరు. నిరంతరం సమాజ శ్రేయస్సు, సామాజిక బాధ్యత విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికై కృషిచేసే వడిచర్ల సత్యం మణిపూసలలో వెలువ రించిన తొలిపుస్తకం వడిచర్లమణిపూసలు

ఇందులో

పసందైన పద్యాలు
సకలనీతి గద్యాలు
కవితాప్రక్రియలన్నీజి
వాణికి నైవేద్యాలు

వస్తు రూపాల్లో కవులు ఎన్నో ప్రయోగాలు చేసినా భావానుగుణమైన ఛందస్సును ఎంపిక చేసుకొని సమాజ హితంకోరి పవిత్రమనసుతో రాసే రచనలన్నీ వాణికి నైవేద్యాలే అంటాడు. మానవులు అత్యాశాపరులై అక్రమాలకు దారితీస్తున్న తరుణంలో తనువే తనవెంట రానప్పుడు మిగిలేదేముందనే తత్వాన్ని తెలియజేస్తూ

నీకైనను అంతే
నాకైనను అంతే
ఎవరికైన మిగిలేది
ఆరడుగుల గుంతే

అంటాడు. అన్నీ తనకే చెందాలనుకునే మనిషికి ఊపిరాగిన తర్వాత మిగిలేది ఏమిటో చెప్పకనే చెప్పాడు.

ధనవంతులు కొందరు
గుణవంతులు కొందరు
కష్టజీవి చెమటలను
దోయనోళ్ళు ఎందరు

తాను పస్తులుండి జగతికి భుక్తినిడే రైతన్నకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ దళారుల దోపిడిని నిరసిస్తూ తన ఆర్తిని

మణిపూసలో తెలుపుతూ కష్టజీవులకొరకు పాటు పడుట కవి బాధ్యత అని తెలిపాడు.

పొయ్యిమీదనున్న పెనం
కాలుతున్న తాను ఘనం
అయిన గాని వదులుకోదు
సాయపడెడి గొప్పగుణం

పరోపకారార్థమిదం శరీరం అన్న ఆర్యోక్తికి నిదర్శనంగా సాయపడాలనే గుణముండాలిగానీ, మంటలైనా మంచుగానే భావిస్తూ,.ఎంత కష్టమైనా మహాత్ములు సాయపడే గుణాన్ని వదులుకోరని తెలిపారు.

కలిసి ఉండనివ్వదు
కూడి తిరుగనివ్వదు
చంచలమైనట్టి మనసు
మాటలాడనివ్వదుజి

"మనఃఏవ కారణం బంధమోక్షనాత్ " బంధానికైనా మోక్షానికైనా మనసే కారణం మనుషులు మనసును అదుపులో పెట్టుకోనప్పుడు నిలకడలేని మనసు చేతిలో బందీలమై చెప్పినట్టు వింటే అనర్థాలకు దారితీయును అంటాడు.

మణిపూసలలో వైవిధ్యం :

అలతి నియమాలున్న మణిపూసలకు సృజనజోడించిన కవులు కందగర్భ మణిపూసలు, ప్రశ్నోత్తర మణిపూసలు, ఆటవెలది గర్భ మణిపూసలు, షష్యంత మణిపూసలు, ఏకపాద మకుట మణిపూసలు, పొడుపుకథల వంటి అనేక రకాలుగా రాస్తుండగా కవుల పాండిత్యాన్ని వెలికితీస్తూ, ప్రయోగాలను తనలో ఇముడ్చుకుంటున్న రూపం మణి పూసలు. మాత్రా ఛందస్సులో గానయోగ్యమై ముత్యాల సరాలను తలపిస్తూ సమాజ శ్రేయస్సును కాంక్షిస్తున్న ప్రక్రియ ఇది.ఇందులో వంద నుండి ఇరవై వేలవరకు

మణిపూసలు రాసినవారు అనేకులుండగా వైవిధ్యముగా రాసిన వారిని తెలుగు సాహిత్యపీఠం, గోల్కొండ సాహితీ కళా సమితి, కాగ్నా కళా సమితి వారు పురస్కారాలతో ప్రోత్సహిస్తున్నారు. కవిత్వానికి ప్రాణభూతమైనది ధ్వని, భావనా శక్తి, పద్యంలో నడక, లయ తెలుసుకుంటే అలవోకగా మనసులో స్ఫురించిన ఆలోచనలకు అక్షర రూపమిచ్చి రాయగల సులభ రూపం మణిపూసలు, ఎందరో మన్ననలు పొంది, నవకవులకు నాందియై సాహితీ క్షేత్రంలో కాంతులీనుతున్న మేలిమి రత్నాలు మణి పూసలు.

ఆధార గ్రంథాలు :

1. వడిచర్ల మణిపూసలు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆంధ్రదేశము, ఆంధ్రత్వము – భావనలు : ఒక పరిశీలన

– డా॥. డి. సతీదేవుడు,
చరిత్ర ఉపన్యాసకులు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (ఎ),
అనంతపురము.

– డా॥. యం. వీరప్రసాద్
చరిత్ర ఉపన్యాసకులు, వై.వి.ఎన్.ఆర్.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కైకలూరు, కృష్ణా జిల్లా.

ఆంధ్రవదము ప్రప్రథమముగ ఐతరేయ బ్రాహ్మణమున ప్రవరింపడినది. పౌండ్ర, శబర, పుళింద, మూతిబ జాతుల కోవలో ఆంధ్రులు ఒకరుగా ఐతరేయ బ్రాహ్మణం పేర్కొనింది. బౌద్ధమత గ్రంథం సుత్తనిపాతలో అంధకరట్టం గోదావరి నది ఒడ్డున ఉన్నట్లు తెలిపింది. పిమ్మట భారతము, అశోకుని శిలాశాసనములు ప్లినీ చరిత్రయందును ఈ యాంధ్రశబ్దము జాతి వాచకముగ కన్పించుచున్నది. తదుపరి దేశవాచకముగ, తరువాత దాదాపు పదియవ శతాబ్ది నుండి భాషావాచకముగను ప్రయోగింపబడుచూ వచ్చినది. చరిత్రకు తెలిసిన ప్రథమాంధ్ర రాజులు శాతవాహనులు. కాని ఈ శాత వాహన రాజులు తాము ఆంధ్రరాజులమని శాసనాదులలో నెక్కడను పేర్కొనలేదు. వీరి తరువాత వచ్చిన రాజులు శాతవాహనులను ఆంధ్రులని పేర్కొని వాదించువారును కలరు. ఈ రాజుల కాలమున సంస్కృత ప్రాకృతములే రాజకీయ మత పండిత వ్యవహారములందు ప్రాముఖ్యము వహించి యుండినవి. కాని సామాన్య ప్రజా వ్యవహారమున దేశభాష యనున దొకటి యుండె ననియు, అది తెనుగు భాష యనియు శాసనాదుల ఆధారముల వలన నిర్ణయింపబడినది.

"షడ్భిర్మా సైస్త్వయా దేవశిక్షిత శ్చేత్తతోమయా। సంస్కృతం ప్రాకృతం తద్వద్దేశ భాషాచ సర్వదా భాషాత్రయ మిదం త్యక్త్వాయన్మనుష్యేషు సంభవేత్".

ఈ యాంధ్రభాషకు రాజపూజ్యత, సభాగౌరవము కలిగించిన వారు చాళుక్య రాజచంద్రులు. ఆదికవి నన్నయభట్టు, రాజరాజ నరేంద్రుని ప్రార్థనము నంగీకరించి తెనుగున ఆదికావ్యమునదగిన మహాభారత గ్రంథమును చేబట్టెను. చాళుక్యుల అనంతరము ఆంధ్రదేశము ఆంధ్రరాజులు, ఆంధ్రభాషయను పదములు ప్రాముఖ్యము వహించినవి.

ఆంధ్రభాషకు పర్యాయ పదములు తెలుగు, తెనుగు. ఈ పదములలో నేది ప్రాచీనమైనదో నిర్ణయింపలేదు. త్రిలింగశబ్దభవము తెలుగు. ద్రావిడభాషయందు 'తెన్' అనగా దక్షిణము. దక్షిణమునకు సంబంధించిన భాష తెనుగు. ఆంగ్లభాషా సాహచర్యము వలననే ఆంధ్రశబ్దము 'ఆంధ్ర'మైనది.

చాళుక్యుల తరువాత ఆంధ్రరాజులు కాకతీయులు. వీరికి సామంతరాజైన నెల్లూరి మనుమసిద్ధి యాస్థానమునే తిక్కన్న మహాకవి పవిత్రము చేసియున్నాడు. కాకతీయ రాజ్య పతనానంతరము ఆంధ్ర సంస్కృతి హిందూ మతములను మహమ్మదీయుల బారి నుండి రక్షించి పునరుద్ధరించిన వారు రెడ్డిరాజులు. ఈ రాజుల సాహితీ పోషణ కీర్తికి తోరణస్తంభములు ఎఱ్ఱన, శ్రీనాథులు. వీరు రాజ్యమేలినది దాదాపు శతాబ్దియేయైనను ఆంధ్ర సంస్కృతి దేదీప్యనానముగా ప్రకాశించినది. పిమ్మట దక్షిణా పథమును ఏకచ్ఛత్రాధిపత్యముగ పాలించి కటకము వఱకు జయించి "సాహితీ సమరాంగణ సార్వభౌమ" బిరుదమును పొందిన శ్రీకృష్ణదేవరాయల కాలమున ఆంధ్రసాహిత్యము పరాకాష్ఠనొందినది. అతని ఆస్థానము నందలి అష్టదిగ్గజ కవులు వారి ప్రబంధములు, రాయల ఆయుక్తమాల్యద ఆంధ్ర మహాజనులందరికి విదితమే. వానిని గూర్చి ఇక్కడ ప్రశంసింప నవసరము లేదు. విజయనగర రాజుల తరువాత దక్షిణాంధ్ర నాయక రాజులు సాహిత్యపోషణముతో పాటు సంగీతము, నాట్యములను గూడ పోషించిరి.

తురుష్కుల యొక్కయు, ఆంగ్లేయుల యొక్కయు పాలనమున భారతీయ సంస్కృతి మిగుల దెబ్బతినినది. వారు తమ మతమును, భాషను, భారతీయుల తలలపై రుద్దియున్నారు. ఆంగ్లేయుల పాలనమున అరాజక పరిస్థితులేర్పడి ప్రజలు స్వాతంత్ర్యోద్యమమును లేవదీసిరి. ఈ ఉద్యమమున మహాత్మగాంధీ ముఖ్య పాత్రను వహించెను. ఆ మహాత్ముని అకుంఠిత సత్యా హింసల దీక్షాప్రభావముననే భారతదేశము స్వాతంత్ర్యమును పొందగలిగెను. ప్రజాస్వామ్య ప్రభుత్వమేర్పడెను. పిదప దేశము భాషా రాష్ట్రములుగ విభజింపబడెను. పొట్టి శ్రీరాములను మహాత్ముని నిరశన తపః ఫలము నేటి మన ఆంధ్రదేశము.

ఆంధ్రత్వము :

ఆంధ్రుల 'ఆంధ్రత్వము'ను పరిశీలించాల్సి వచ్చినప్పుడు ఈ ఆంధ్రత్వమునకు అర్థము చెప్పుట కష్టమే. సామాన్యముగ ఈ పదమున నాగరకత, సంస్కృతి, ఆచారములు, సాహిత్యము, మతము మొదలగున వన్నియు చేరును. నేడు నాగరకత, సంస్కృతియమ పదములను ఒకదానికొకటి భేదము లేకయే పెద్దపెద్దవారే ప్రయోగించుచున్నారు. ఈ రెండింటికి చాల భేదము కలదు. సంస్కృతియను పదము అసామాన్యర్థమును బోధించును. ఇది కేవలము హృదయమునకు సంబంధించినదే యగును. నాగరకత బాహ్యరూపముననే గుర్తింపదగినది. నగరమున నివసించువారు నాగరకులు. నాగరకులు ఆచరించు పద్ధతులు, వ్యవహారములు నాగరికతయగును. సంస్కృతి యనునది నాగరకుని యందుగాని, గ్రామీణుని యందుగాని వృద్ధి చెందగలదు. ఆంధ్రుల బాహ్యమైన నాగరకతను, ఆంతరంగిక సంస్కృతిని పరిశీలించినచో అవగతమవుతుంది.

బాహ్యమైన ఆంధ్రత్వమున కట్టు, బొట్టు, జుట్టు, భోజనము, వావివరుసలు, ఆచారములు, పండుగలు మొదలగునవి చేరును. ఈ విషయములను విపులముగ చర్చించుటనవసరము. వేషధారణలో (పురుషుడైనను, స్త్రీయైనను) భారతీయులలో ఆంధ్రుల విశిష్టమైన పద్ధతి ననుసరింతురు. బోట్టు భారతీయ స్త్రీలకు అందునను ఆంధ్రస్త్రీలకు పెట్టని ఆభరణము, మంగళప్రదము. ఆంధ్రుల భోజనము గోంగూరతో ప్రత్యేకింపబడినది. దేశమంతటనున్న వావివరుసలే ఆంధ్రులకున్నను, వీరి వావివరుసలు ప్రత్యేకత కలిగియున్నవి. బావ-మరదిలను వరుసతో సరసమాడుదురు. అన్న-చెల్లెలను పదములు పవిత్రభావమును సూచించును. ఈ పదములకు ఆంధ్రులిచ్చెడి గౌరవము అధికమైనది. నేడు పట్టణములలో నాగరకత ప్రబలి 'అండి' మొదలగు పదములు సంబోధనమున నున్నవి గాని పల్లెలందు ఏకులమైనను, ఏ మతము వారైనను అడ-మగ, చిన్న-పెద్దలందరు ఏవో వరుసలు పెట్టియే మాటలాడుదురు. అటుల పిలుచు కొనుటలోనే వారి ఆత్మీయత గోచరించును.

పండుగలలో నాంధ్రులకు ముఖ్యమైనవి ఉగాది, సంక్రాంతి. ఉగాది సంవత్సరాది పండుగ చైత్యశుద్ధ పాడ్యమినాడు ఈ పండుగ జరుపుదురు. ఈ పండుగ ఆంధ్రుల జీవిత వేదాంతమును బోధింపగలదు. 'ఉగాది పచ్చడి'ని తయారుచేసి ప్రజలందరు ప్రసాదముగ భుజింతురు. క్రొత్తగ వచ్చిన చింతపండు, బెల్లము (లేక చెక్కర) వేపపువ్వును కలిపి ఈ పదార్థమును చేయుదురు. దీని కంతరార్థము కలదు. మానవుడు భరింప శక్యముగాని (పుల్లనివికాని, చేదైనవిగాని - ఈ రుచులు కష్టములకు ప్రతీకములు) కష్టములు వచ్చినను, మధురానుభూతిని కలిగించు సుఖములు వచ్చినను సహనముతో వానిని భరించి జీవిత పథమున ముందడుగు వేయవలయుననను వేదాంతమును ఈ పచ్చడి బోధింపగలదు.

సంక్రాంతి పండుగ దినమున ఆంధ్ర గృహములలో వ్యావసాయక ఫలము ప్రతిఫలించును. భారతదేశమే వ్యవసాయమున ప్రాధాన్యము వహించిన దేశము. రైతు గృహము పచ్చని తోరణములతో, పాడిపంటలతో, పిల్లలతో, నవవధూవరులతో కళకళలాడుచుండును. గృహ

ప్రాంగణములు వివిధములైన రంగవల్లులతో నలంక రింపబడి శోభాయమానముగ నుండును. ఆనాడు రైతు నాశ్రయించి జీవించెడి ప్రజలకెల్ల రైతు దానములు చేయును. పిల్లలు, పెద్దలు తెల్లవారుజాముననే లేచి 'భోగిమంటలు' వేయుదురు. ఈ పండుగల సంబరము లన్నియు పల్లెలో చూచి యానందింపవలసినదే.

ఇక అంతరంగికమైన సంస్కృతిని గూర్చి కొంత లోతుగా పరిశీలించినచో సహనము, సమన్వయము, రసికత మొదలగు సద్గుణములచే ఆంధ్రహృదయ మార్ద్రమైయున్నది. ఈ విషయమును గూర్చి తెలిసి కొనుటకు మునుపు మనము ఆంధ్రదేశము యొక్క భౌగోళిక ఉనికిని పరిశీలింపవలసి యున్నది. ఉత్తర, దక్షిణ దేశములకు నడుమ ఆంధ్రదేశము వర్ధిల్లుచున్నది. అందువలన రెండువైపుల వారి సంస్కృతులు, నాగరికతలు, మతము మొదలగునవి ఆంధ్రులపై ప్రభావము చూపుటకు వీలుపడినది. దక్షిణము నుండి కాని, ఉత్తరము నుండి కాని ఏ విప్లవమైనను, మతమైనను, యుద్ధసైన్యాదులు గాని తరలి పోవలయుననిన వారికి విశ్రామ ప్రదేశము ఆంధ్ర భూమి. ఇరువైపుల వారికి కలహములు కలిగినపుడు ఆంధ్రభూమి రణభూమియైనది. ఆ ఫలితములను అనుభవించినది ఆంధ్రదేశము. ఇట్టి పరిస్థితులనేకము లెదుర్కొని యుండుట చేతనే ఆంధ్రులకు సహనగుణము పట్టువడినది. విభిన్న దృక్పథములు గల జాతిమతము లను, పాలకులను ఆంధ్రులు సహనముతో భరించి యున్నారు.

సహన గుణముతో పాటు ఆంధ్రులకు మఱియొక సద్గుణము 'సమన్వయ గుణము' పట్టుపడినది. మన జాతిగ్రంథము భారతము ధర్మాద్వైతమును బోధించునదే. తెనుగుగడ్డలోని మహాకవి తిక్కన, వేదాంతి నాగార్జునుడు, సార్వభౌముడు కృష్ణదేవరాయలు సమన్వయతత్త్వమును పాటించినవారే. శైవవైష్ణవములకు కలిగిన కలహములను రూపుమాపి ''విష్ణురూపాయ నమశ్శివాయ'' అని హరిహరారాధనాతత్త్వము నుపదేశించిన వాడు తిక్కన. బుద్ధుని శూన్యవాదమునకు, శంకరుని మిథ్యావాదము నకు సమన్వయము కల్పించిన పూర్ణపురుషుడు నాగార్జునాచార్యులు. కృష్ణరాయలు వైష్ణవుడయ్యు పరమశైవుడగు ధూర్జటి మహాకవిని మిగుల ఆదరించి మతసహనము చూపెను. ఇతని కాలమున వీర శృంగారములకును సమన్వయము కల్పింపబడినది. ఔత్తరాహుల హృదయము దాక్షిణాత్యుల మేధ ఆంధ్రు లలో ప్రతిఫలించును. అందువలననే 'కవికోకిల' సరోజినీ దేవి ''ఉత్తరాది ఉద్వేగాలు మరియు దక్షిణాది ఆచరణాత్మకతల మధ్య ఆంధ్రుల స్థితి సహేతుకం'' అని వచించినది.

''ఔత్తరాహరసార్ద్ర హృదయం దాక్షిణాత్య విదగ్ధమేధా
తవశుభగళస్థ తరళ మంగళసూత్ర యుగళ దళే''

యిన నవీన కవి యొకరు ఆంధ్రమాతకు నీరాజనము సల్పియున్నారు. ఈ విషయములకు నేడును మనకు చక్కని నిదర్శనములు కలవు. నెహ్రూజీ ఔత్తరాముడు. హృదయమునకు ప్రసిద్ధి. చక్రవర్తి రాజగోపాలాచారిగారు దాక్షిణాత్యుడు, మేధకు ప్రసిద్ధుడు. వీరిరువురి హృదయము, మేధ సమపాళ్ళలో మేళవింపబడిన ఆంధ్రుడు శ్రీ రాధాకృష్ణ పండితుడు. ఇతను ''సహనమే సంస్కృతి'' యని వచించెను.

రసికతకు ఆంధ్రులు పేరెన్నిక గన్నవారు. కవికి కావ్యమునకు ఆంధ్రదేశమున జరిగిన గౌరవము ప్రపంచమున మఱియెక్కడను జరుగలేదనిన అతిశయోక్తి కానేరదు. కవులకు కనకాభిషేకములు, గండపెండేరా లు బహుమానములు ఆంధ్రదేశమునవి జరిగినవి. కవిని బహుమానమున ప్రసాదించిన దాంద్రుడే. విద్యా నగర వీధులలో కవితకు పెండ్లిపందిళ్ళు కప్పించిన దినములు కలవు. రాయలనాటి రసికత సుప్రసిదము. అలంకార ప్రియత్వము, అతిథిమర్యాదలు అనాటి ప్రజల యుచ్ఛ్వాశ్వనిశ్వాసము లనవచ్చును. నేటికిని ఈ రసికతా

భావము ఆంధ్రులలో నశింపలేదు. "క్షామము లెన్నివచ్చిన రసజ్ఞత మాత్రము చావలేదు మా సీమను" అని ఆంధ్రులు ఘోషింతురు.

అనుకరణ అనైక్యములకు భారతీయులు ఆంధ్రులను వ్రేలెటిచూపుదురు. పూర్వము సంస్కృతము, నేడు ఆంగ్లమును అనుకరించుచున్నారు. ఆంధ్రులేమి ప్రపంచ మంతయు ఆంగ్లభాషను, వేషమును అనుకరించు చున్నది. క్రొత్తదనమును, అందునను 'మంచి' యన్న దానిని అనుకరించుటలో న్యూనత లేదు. మీదు మిక్కిలి విశాల దృక్పథమునే చాటును. ఆంధ్రులలో నొకభాగము అనైక్యమెక్కువ. ఈ అనైక్యము వారికి కొంతమేలునే గూర్చినది. ఇందువలన ప్రతి వ్యక్తి సంఘమున వ్యక్తిత్వము నిలుపుకొనుటకు కృషి చేయును. అందువలన ఆంధ్రదేశమునందు ఉత్తమ వ్యవస్థల కంటె ఉత్తమ వ్యక్తులెక్కువ యున్నారు. అటులని అనైక్యము వారాధింపుమని కాదు. భారతీయుల అనైక్య గుణమును పురస్కరించుకొనియే మహమ్మదీయులు, ఆంగ్లేయులు ఈ దేశమున రాజ్యము స్థాపింపగలిగిరి. కావున ఐక్యభావ మందఱికి అవసరము.

ఇది ఆంధ్రుల సంగ్రహమైన 'ఆంధ్రత్వము'. చారిత్రకంగా అవలోకించి పరిశీలించిన ఆంధ్రజాతికి ఆవాసంగా ఉన్న దేశం ఆంధ్రదేశం లేదా ఆంధ్రులచే పరిపాలించబడిన దేశం ఆంధ్రదేశం అనే రెండు కోణాలు అగుపిస్తున్నాయి. వీటిలో మొదటిదే సమంజసంగా ఉంటుందని చరిత్రకారుల అభిప్రాయం. ఆంధ్రులు తమ సామ్రాజ్యాన్ని స్థాపించిన తర్వాత వారి ప్రాబల్య ప్రాభావం వలన తెలుంగులు నివసించే దేశానికి, తెలుగు, ప్రాకృత్యాల మధ్య ఆదాన ప్రదానాలతో రూపొందిన వారి భాషకు 'ఆంధ్రము' అనే పేరు ఏర్పడివుండవచ్చు. ఈ విధంగా ఆంధ్రులనే ఒక ప్రాభవోపేతమయిన జాతి తెలుగు దేశాన్ని చిరకాలం పరిపాలించినందువల్ల తెలుగును ఆంధ్రమని, తెలుగులను ఆంధ్రులని తెలుగు దేశాన్ని ఆంధ్రదేశమని పిలవడం జరిగింది అని చెప్పడం సమంజసం.

ఉపయుక్త గ్రంథాలు :

1) ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి - లక్ష్మీరంజనం ఖండవల్లి, బాలేందు శేఖరం ఖండవల్లి
2) ఆంధ్రుల సాంఘీక చరిత్ర - సురవరం ప్రతాపరెడ్డి
3) తెలుగుభాషా చరిత్ర - భద్రిరాజు కృష్ణమూర్తి
4) ఆంధ్రుల చరిత్ర - ఏటుకూరి బలరామమూర్తి
5) ఆంధ్రుల చరిత్ర - బి.ఎస్.యల్. హనుమంతరావు
6) తెలుగు చరిత్ర, సంస్కృతి (ఆంధ్రప్రదేశ్ అవతరణ దశ వరకు) - సి.వి. రామచంద్రరావు, బి.భాస్కర చౌదరి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వెంగమాంబ వైధవ్య జీవితం – సామాజికాంశాలు

– డా॥. జి. పార్వతి, సహ ఆచార్యులు, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ తాను జన్మించిన కాలానికి అతీతమైన పూర్వజన్మ పుణ్యం వల్ల శ్రీ వేంకటేశ్వర స్వామి వర ప్రసాదంగా క్రీశ 1730 సం॥లో తరిగొండలో కానాల కృష్ణయ్య మంగమాంబ అనే పుణ్యదంపతులు జన్మించింది వెంగమాంబ.

బాల్యంలో వెంగమాంబకు దైవభక్తి ఎక్కువగా ఉండటం చూసి సంతోషించారు. కాలక్రమేనా భక్తి తీవ్ర స్థాయికి చేరడంతో తల్లిదండ్రులు కూతురు వెంగ మాంబకు వైభవంగా వివాహం చేయాలని నిర్ణయించు కున్నారు. చిత్తూరు జిల్లా సమీపంలోని నారగుంటపాళెం చెందిన శ్రీవత్సగోత్రుడైన ఇంజేటి తిమ్మమార్యుని కుమారుడు ఇంజేటి వేంకటాచలపతి వివాహం జరి పించారు. విధివశాత్తు వరుడు వేంకటాచలపతి అకాల మరణానికి గురికావడంతో వెంగమాంబ తల్లిదండ్రుల ఉద్దేశ్యం తలకిందలై పోయింది. తండ్రి కృష్ణమాత్యుడు కూతురుజీవితం భవిష్యత్తుకు అనువైన ఆత్మవిశ్వాసం ధైర్యం చేకూర్చే సంకల్పంతో రూపావతారం సుబ్రమణ్య యోగి అనే ఆధ్యాత్మికవేత్త చేత బ్రహ్మవిద్యోపదేశం చేయించారు.

వెంగమాంబ వైధవ్య జీవితం :

భర్త మరణానికి విచారించక పోవడంతో వెంగమాంబను తరిగొండ పౌరులు పరిపరివిధాలుగా నిందించారు ఆమె దూషించారు. భర్త మరణించినప్పటికీ సౌభాగ్య చిహ్నాలను విడిచి పెట్టేందుకు వెంగమాంబ అంగీకరించలేదు. తన భర్త అనిత్యుడైన వెంకటాచలపతి కాడని నిత్యుడైన వేంకటాచలపతేనని చెప్పింది.

ఈవిధంగా పూర్వపు మూఢాచారాల మీద ధ్వజమెత్తి బలవంతంగా రుద్ధబడే వైధవ్యాన్ని ప్రతిఘటించి, నేటి సంఘ సంస్కరణవాదులు కన్నా ఎంతో ముందుగా తిరుగుబాటుకు శ్రీకారం చుట్టింది. ఆమె ధోరణి ఆ ఊరి వారికి అందునా ఆచారానికి అంకితమై పోయిన అగ్రకులస్థులకు ఏమాత్రం నచ్చలేదు. ఆగ్రహావేశాలకు కలిగించింది. వారికి వెంగమాంబ తన మధర భక్తి సిద్ధాంతాన్ని వాదించి వారి ధోరణిని వాదించింది.

రూపావతారం సుబ్రమణ్య శాస్త్రి మంత్రోపదేశంతో తీవ్రసాధనతో పరిపూర్ణ పరబ్రహ్మ జ్ఞానం పొందిన వెంగమాంబ తరిగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఒక నిర్జన ప్రదేశాన్ని ఎంచుకొని యోగ సాధనలో ఎక్కువకాలం గడపసాగింది. సాధన చేయని వేళల్లో కవిత్వం రాస్తూ ఉండేది.

వెంగమాంబ వైదవ్యాన్ని అంగీకరించకపోవడం తరిగొండ వాసులకు ఇతరులకు కంటగింపు అయింది. ఎలగైనా వెంగమాంబను సనాతనాచార విధేయురాలుగా చేయాలనుకున్నారు. వెంగమాంబ కట్టుబాట్లకు లోబడకపోతే వారి కట్టుబాట్లకు లోబడకపోతే వారి కుటుంబాన్ని సంఘం నుండి బహిష్కరించాలనుకున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి కానాల కృష్ణయ్యకు తెలిపారు. సంఘాన్ని ధిక్కరించలేక పుత్రికా వాత్సల్యాన్ని మొగ్గ చూపింది. కృష్ణయ్య కులం పెద్దలతో ఏకీభవించక తప్పలేదు. శిరోమండనం చేయించడానికి వెంగమాంబను బలవంతంగా తీసుకువెళ్ళారు. ఆమెను సమీపించిన క్షురకారుడికి భయం కలిగింది దడ పుట్టింది ఏమి చేయ్యలేక ఆ పని తన వల్ల కాదన్నాడు. అక్కడ ఉన్న బ్రహ్మణులకు అందరికి భయం కలిగింది.

తరిగొండ ప్రజలకు సంతృప్తి కలగలేదు ఆ ప్రాంతానికి కంతటికి గురుస్థానం వహించిన పుప్పగిరి పీఠాధిపతులకు వెంగమాంబ విషయం తెలియపరిచారు. పీఠాధిపతి విద్యా నృసింహ భారతీస్వాముల వారు సనాతన ధర్మోద్ధరణ కోసం తరిగొండ వచ్చారు. లక్ష్మీ నరసింహ

స్వామి ఆలయంలో విడిది చేశారు. పరిచారకుల్ని పంపి వెంగమాంబను రప్పించారు. బ్రహ్మణ వితంతువుకు శిరోముండనము విహితాచారం కాబట్టి అందుకు అంగీకరించమని ఆదేశించారు.

పాతివ్రత్యధర్మ సంరక్షణకు పురుష స్పర్శ పనికిరాదు కదా క్షురకుడు పర పురుషుడు కాడా? అని వెంగమాంబ ప్రశ్నించింది. కేశఖండనానంతరం మళ్ళీ వెంట్రుకలు మొలవకుండా ఉంటాయా? అని నిలదీసింది వెంగమాంబ ప్రతి వచనాలు స్వామి వారికి ఆవేశాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఇంతలో వెంగమాంబ స్వామికి నమస్కరించకపోవడాన్ని అక్కడెవారు గుర్తించి ఆమెను విన్నరించారు. నమస్కరించమని వెంగమాంబను ఆదేశించారు స్వామి వైదొలగితే పీఠానికి నమస్కరిస్తానని వెంగమాంబ తెలియజేసింది. పీఠాధిపతి దిగి ప్రక్కకు జరగాడు వెంగమాంబ పీఠాన్ని ఉద్దేశించి నిండుగా నమస్కరించింది. శబ్దం చేస్తూ పీఠం దగ్గం ఐకాలి పోయింది. స్వాముల వారు ఆశ్చర్యపడి తానే వెంగమాంబకు నమస్కరించాడు. వెంగమాంబ ప్రహ్లాదుని అపర అవతారం అని వెంగమాంబ ప్రశసించారు. ఆమె వద్ద సెలవు తీసుకొని వెళ్లిపోయాడు.

వెంగమాంబ కాలం నాటి - సామాజికాంశాలు :

1. స్త్రీలు ఇల్లాలుగా కుటుంబ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం
2. స్త్రీ జీవితం వెంగమాంబ కాలంలో భర్త లేని స్త్రీల పరిస్థితి సమాజంలో చాలా చులకన భావనతో చూసేవారు.
3. స్త్రీలకు చదువు సంధ్యలు ఈ కాలంలో ఎక్కువగా ఉండేది కాదు.
4. స్త్రీలు రాజ నర్తకిలుగానో, కుటుంబ వ్యవస్థలో యంత్రంగానో జీవించే విధానం ఎక్కువగా ఉండేది.
5. స్త్రీలు కవిత్వం రాయడం కూడా సమాజంలో చులకన భావంతో నిర్లక్యంతో వ్యవరిస్తూ ఉండడం ఈ కాలంలో ఎక్కువగా ఉండేది.
6. ఈ కాలంలో బహు భార్యత్వ వ్యవస్థ కుటుంబ జీవన సంస్కృతిలో ఒక భాగంగా ఉండేది.
7. స్త్రీ వ్యక్తిత్వాన్ని ఎంపిక చేసుకొనే ఉండేది కాదు ఇలాంటి పరిస్థితులు వెంగమాంబ కాలం నాటి స్త్రీలు కవయిత్రులు అనుభవించేవారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అనంత జీవనం నవల : పేదరికం, పర్యావరణం, హక్కులు

– డా॥ వెంకట రాకుయ్య గంపా, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, భారతీయ భాషల అధ్యయన శాఖ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఢిల్లీ.

కాలుష్యానికి ప్రధాన కారణం పారిశ్రామిక విప్లవం. ఈ రోజు మానవుడు అనుభవిస్తున్న సకల సౌకర్యాలకు పారిశ్రామిక విప్లవం ప్రధాన కారణం. ఇది ఆనందించ దగిన విషయమే అయినప్పటికీ, 'అతి సర్వత్ర వర్జయేత్' అనే సూక్తిని అనుసరించి ఏ విషయంలోను అతిగా ఉండకూడదు. ప్రపంచీకరణ వల్ల పారిశ్రామికీకరణ పద్ధతులు శ్రుతి మించాయని పరిశోధకుల అభిప్రాయం. పారిశ్రామిక రంగం అత్యంత వేగంగా ముందుకు వెళుతూ ఉంది. బహుళజాతి సంస్థలు తమ ప్రయోజనాల కోసం వ్యవస్థలో ఉన్న అన్ని మార్గాలు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.

పర్యావరణ కాలుష్యం పట్టణాల నుంచి గ్రామాలకు విస్తరించింది. ఓజోన్ పొర క్షీణత, సముద్ర కాలుష్యం, అడవుల నరికివేత, కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు, ప్రమాదకరమైన వ్యర్థాలు, చెరువులు, కాలువలు పూడ్చివేత మొదల్కొనవి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో వ్యవసాయ యోగ్యమైన భూములను సంపాదించుకునేందుకు అడవులను నాశనం చేశారు. తరువాత భూములను అభివృద్ధి పేరుతో నిర్మాణాలు చేపట్టారు. నిర్మాణాల కోసం జల మార్గాలను మార్పు చేశారు. ఫలితంగా పర్యావరణ విపత్తులు సంభవిస్తున్నాయి. ప్రభుత్వాలు పర్యావరణ స్పృహ, పర్యావరణ పరిరక్షణ పేరుతో పలు కార్యక్రమాలు చేసినప్పటికీ వాస్తవంలో కనిపించడం లేదు.

వర్షం కురవడం అనేటువంటి సాధారణ విషయం, ప్రకృతి సహజం. కానీ నీ మానవుడు చేసిన పొరపాట్ల వలన వర్షం కురవడం అనేటువంటిది ఒక ప్రకృతి విపత్తు గా మారింది. ఆ విపత్తు వలన మన ఒక ప్రదేశంలో జరిగిన సంఘటనలను వివరించే నవల ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన అనంత జీవన నవల. ఆచార్య కొలకలూరి ఇనాక్ తెలుగు సాహిత్యానికి ఇప్పటికే సుపరిచుతులు కావడం వలన వీరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నవలలోని వస్తువు అనంతపురం జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులను వివరిస్తుంది.

సహజంగా ఒక రచన గురించి రచించే సమయంలో ఆ రచనకు సంబంధించిన వస్తు శిల్పాలను పరిశీలించడం అనేది సాహిత్య విమర్శలో కనిపిస్తుంది. ఇక్కడ నవలకు సంబంధించిన వస్తు శిల్పాలను వివరించ దలుచుకోలేదు. ఇప్పటికే కొందరు విమర్శకులు ఆ పని చేసి ఉన్నారు. ఉత్తమ రచనలో సందేశం సూచనా ప్రాయంగా వ్యంగ్యాత్మకంగా కవి/రచయిత ఎక్కడో సూచించడం అనేది సహజంగా జరిగే విషయం. అదే విషయం నవల ప్రారంభంలో ఉన్న కవితలో కనిపిస్తుంది. నవలలో రచయిత చెప్పాలనుకున్న భావాలన్నీ కూడా మొదట కవిత రూపంలో వెలువరించాడు. కవితలోని మొదటి పంక్తి అనంత జీవనం అంటే అనంతపురం జీవనం అని పేర్కొన్నారు. అదే వరుసలో మరో పంక్తిలో అనంతపురంలోని నీటిని గురించి రచిస్తున్నానని పేర్కొన్నారు. అయితే అక్కడ కూడా మొదట వ్యంగ్యంగా అనంతపురంలో ఉన్న నీరు ఎక్కువ అని చెబుతూనే అనలే లేని నీరని కూడా పేర్కొన్నారు. సహజంగా అనంతపురంతో పాటు రాయలసీమ జిల్లాల్లో నీటి కష్టాలు ఎక్కువ. అంటే నీటి వనరులు తక్కువ. కానీ అనంత పురంలో పెన్నా, చిత్రావతి, వేదవతి, పాపఘ్ని, స్వర్ణముఖి, తడకలేరు అనే ఆరు నదులు ప్రవహిస్తున్నాయి. ఇన్ని నదులు ప్రవహిస్తున్నప్పటికీ నీటి కష్టాలు ఇప్పటికీ ఉన్నాయి.

కానీ ఎంత నీటి కష్టాలున్నప్పటికీ మానవుడు సృష్టించిన చెరువులు, కాలువలు ద్వారా వర్షాకాలంలో వచ్చిన నీటిని నిల్వచేసుకోవచ్చు. వాటి ద్వారా నీటి కష్టాలను అధిగమించే ప్రయత్నం చేశాడు/చేస్తున్నాడు. ఒకప్పుడు మానవుడు ప్రకృతికి అనుగుణంగా తన జీవితాన్ని మలుచుకున్నాడు. కానీ మనిషి ఆలోచనా విధానం మారింది. తన మేధస్సుతో ప్రకృతినే తనకు అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. కొన్ని సందర్భాలలో ప్రకృతి తన ప్రతాపాన్ని చూపినప్పుడు మానవుడు నిస్సహాయుడుగా మిగిలిపోతున్నాడు. పలు కష్టాలను ఎదుర్కొంటున్నాడు. అలా నీటి కష్టాలను ఎదుర్కొన్న అనంతపురం తాను నిర్మించిన చెరువుల ద్వారా ప్రయోజనం పొందిన మానవుడే తన తప్పిదాల వలన ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నాడో కవితలోనే పేర్కొన్నాడు. కరువుతో కడుపుచేతపట్టుకొని పట్టణం చేరిన మానవుడే అనంతపురం ఎడారి కావడానికి కారణమవుతున్నాడని పేర్కొన్నారు.

ఇటువంటి ప్రకృతి విపత్తులో సంపన్న కుటుంబ జీవనంతో పాటు, సామాన్యుని జీవనం ఎలా ఉందో రచయిత ఇందులో వివరించినట్లు కవితలో పేర్కొన్నారు.

"గంగారెడ్డి, గోవిందరెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, రాం.పి. రెడ్డి
అనంత జీవన ప్రస్థానంలో గత వైభవ ప్రతీకలు
అంబేద్కర్ నగరులోని పట్టణ పారిశుద్ధ్యం పనివాళ్ళు
అక్కడ మరణించిన అవ్వ.
గొర్లమంద కాపాడే అంకాలప్ప,
ధర్మవరంపోయి రాని సుబ్బారాయుడు,
యెద్దీరప్ప అయిదో భార్య నడిమి వంక ఇల్లు,
నాగన్న కలప సా మిల్లు,
టవును బేంకు రాప్తాటి ఉద్యోగి,
ప్రభుత్వ బాలుర వసతి గ అహాల దళితులు,
.....,
వర్తమాన జీవిత ప్రతిబింబాలు
భవిష్యత్ జీవన ప్రతీకలు."

ఇంతమంది జీవితాల్లో ఆనందం, దుంఖం, పలువురు కలవడానికి, విడిపోవడానికి కారణమైనటువంటి సంఘటన అనంతపురంలో వచ్చిన భారీ వర్షం. ఈ వర్షం రాకతో అనంతపురం ఎడారి కాదు అనే ఆశతోపాటు, కాకుడదన్న బలమైన ఆశ అన్నీ కలిపి ఈ అనంత జీవనం నవల రూపొందిందని పేర్కొంటున్నారు.

అయితే ఈ కవితలోనే తన ఆవేదనను, భవిష్యత్ ఆశను కూడా వ్యక్తం చేస్తున్నారు. అందులో కూలిపోయిన ధనవంతుల కోట శిథిలాలు వేల మిద్దెల్ని మేడల్ని ప్రసవించాలను కోవడాంలోనూ, అట్టడుగు వర్గాల వారు భయాన్ని పోగొట్టుకొని ముందుకు వచ్చి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వాతంత్ర్యాలు పొందాలని పీడిత వర్గాలు తమ బానిస సంకెళ్ళు తెంచుకొని విముక్తి పొందాలని, ఆకలిమంటలతో అలమటించే అన్నార్తులు ఆర్థిక స్వావలంబన సాధించాలని కాంక్షించారు.

రచయిత ఇంత బలంగా క్షమించడానికి మూల కారణం వ్యవస్థలో ఉన్న పేదరికం. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ అణగారిన వర్గాల లో ఇప్పటికీ అధిక శాతం మంది పేదరికంలో మగ్గుతున్నారు. రాజ్యాంగంలో లో అధికరణం 21లో వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కు పేర్కొన్నారు. ఇది అత్యంత ముఖ్యమైన హక్కు.

'కేవలం రెండే వాక్యాలున్న ఈ అధికరణం అత్యంత ప్రాధాన్యత కలది. 13,14,15,16,17,18,19, 20 అధికరణాలలోని సారమంతా ఈ ఒక్క అధికరణంలోనే ఉన్నది. నిజానికి ప్రాథమిక హక్కులన్నింటికీ ఊపిరి ఈ అధికరణమే. ఎందుకంటే ఒక వ్యక్తి జీవించి ఉంటేనేకదా పైన ఉదహరించిన ప్రాథమిక హక్కులను అనుభవించేది... రైతుల ఆత్మ హత్యలు, బలవన్మరణాలు, అర్ధాకలితో అన్నార్తుల మరణాలు, సరైన పోషకాహారం లేక శిశువులు, పిల్లల మరణాలు, సరైన వైద్య సదుపాయంలేక గాలిలో కలిసిపోతున్న బడుగు జీవుల ప్రాణాలు, వివిధ రకాల కాలుష్యాల ప్రభావంతో

మరణాలు మొదల్కొనవన్నీ పరోక్ష హత్యలే" అని పెండ్యాల సత్యనారాయణ వ్యాఖ్యానించారు.

రాజ్యాంగంలో అందరూ సమానం అని పేర్కొన్నప్పటికీ వ్యవస్థలో ఉన్న అనేక లొసుగులను ఆధారంగా చేసుకొని ముందుకు వెళ్ళేవారు భూస్వాములు లేదా పెట్టుబడిదారులు. కానీ సామాజికంగా, ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారు జీవితాన్ని కోల్పోతున్నారు. అందుకు నవలలో చాలా ఉదాహరణలను రచయిత వివరించారు. నవల ప్రారంభంలోనే ఒక ప్రధాన పాత్ర పేరును పరిచయం చేస్తూ "'రంపి రెడ్డి, రంపురెడ్డి, రొంపి రెడ్డిగా పిలువబడే బారెట్లా క్రిమినల్ లాయరు. రాం.పి. రెడ్డి అసలు పేరు రామ పరంధామ రెడ్డి. ఇంగ్లాండులో బారెట్లా చేసేటప్పుడు అతడి పేరును అక్కడివాళ్ళు అట్లా కుదించారు" (పుట: 1) వారి వృత్తి విధానం గురించి వివరిస్తూ "రాం.పి. రెడ్డికి రెండు ప్రఖ్యాతులున్నాయి. తాను కేసు సాధారణంగా గెలుస్తాడు. ఒక వేళ ఓడిపోతే ఓటమికి కారణమైన వాడు చనిపోతాడు. రెడ్డి కోర్టుకు సామాన్యంగా పోడు. జూనియర్లను పంపేవాడు. అతడూ కేసుతీసుకొంటే వాది కేసయినా, ప్రతివాది కేసయినా గెలుస్తామని నమ్మకం ఆ నమ్మకం నిలబెట్టుకొనే వాడు రెడ్డి. రెడ్డి వకాల్తా పుచ్చుకొన్నాడంటే కేసుగెలిచినట్లేనని ప్రజల నమ్మకం. దాన్ని న్యాయమూర్తి నిజం చేసేవాడు." (పైదే.)

పై అంశాన్ని గమనించినట్లయితే వ్యవస్థలో ఉన్న పరిస్థితులు, ద్వంద్వ విధానాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

నవలలో ఇతివృత్తానికి ముఖ్యమయిన అంశం వర్షం. ఇంతకుముందు పేర్కొన్నట్లు ప్రకృతి నియమం ప్రకారం వర్షం రావడం అనేది ఒక సహజ ప్రక్రియ. ఈ వర్షం వచ్చినప్పుడు జరిగిన సంఘటనలన్నిటినీ కూడా పేర్కొంటూ వచ్చారు.

నవలలో ముఖ్యమైనటువంటి అంశము ప్రకృతి విపత్తు, పర్యావరణ అసమతౌల్యం. పర్యావరణ పరిరక్షణ కూడా ప్రాథమిక హక్కుల్లో భాగంగానే రాజ్యాంగ నిపుణులు పేర్కొంటున్నారు. అధికరణం 21, వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కులో "హక్కు అంటే కేవలం బ్రతకటం మాత్రమే కాదు. మనిషి ఒక మనిషిగా, పరిపూర్ణమైన వ్యక్తిగా, ఆయురారోగ్యాలతో, గౌరవప్రదంగా జీవించే హక్కు అని అర్థం. ఈ క్రమంలో మనేకాగాంధీ కేసులో సుప్రీంకోర్టు ఆవిష్కరించిన సహజ న్యాయ సూత్రాల సిద్ధాంతం, రాజ్యాంగంలో పొందుపరచబడిన అనేక ప్రాథమిక హక్కులపై మరింత స్పష్టత ఇవ్వటమే కాకుండా, వ్యక్తి స్వేచ్ఛకు జీవం పోసి, రాజ్యాంగంలో లేని అనేక హక్కులను వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన హక్కుల జాబితాలో చేర్చింది. వాటిలో ముఖ్యమైనవి:

1. కనీస అవసరాలను పొందే హక్కు.
2. పరిశుభ్రమైన గాలిని, నీటికి పొందే హక్కు..
3. పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ కాలుష్యం నుండి రక్షణ పొందే హక్కు..."

అని పెండ్యాల సత్యనారాయణ గారు వ్యాఖ్యానించారు.

వాస్తవంలో ప్రపంచీకరణ ఫలితంగా పర్యావరణంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. వ్యవస్థ చాలా వేగంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుతూవుంది. అనంతపురంలో ప్రసిద్ధమైనటువంటి బుక్కరాయసముద్ర చెరువు చాలా వరకు పూర్తిగా నిండదు.

"రకరకాల రామాయణాలతో బుక్కరాయ సముద్రం అనబడే చెరువు నలు వైపులా దురాక్రమణకు లోనయి పూర్తి విస్తీర్ణం కోల్పోయింది. పూర్తి జల సమృద్ధి లేకుండా అయిపోయింది. చాలా వేల ఎకరాలకు రెండు పంటలకు సమృద్ధిగా సరిపడేంతగా ఉండే నీటి చెరువు కొన్ని వేల ఎకరాలకు కూడా చాలని నీటి వనరుగా మారిపోయిందని అంటే, అయిదింట మూడు వంతుల చెరువు దుర్వినియోగమో, సద్వినియోగమో, అన్యధా వినియోగమో అయిందని అర్థం."

"కమలా నగర్ ఇంతకుముందు పంట పొలాల నేల. అప్పుడు పాతూరుకు, కొత్తూరుకు మధ్య ఏమీ ఉండేది కాదు."

"చెరువు నీరు పారి పంటలు పండవలసిన చోట కమలానగర్, ఫీడర్ రోడ్డు, సినిమా హాళ్లు, ఆర్.టి.సి. బస్సు డిపో, బస్సు స్టాండు పుట్టాయి. చెరువు నీరు యథేచ్ఛగా వచ్చే చోట్లు ఇవి" అని రచయిత చెరువు ఆక్రమణకు లోన్కెన విధానాన్ని వివరించారు. ప్రపంచీకరణ ఫలితంగా ప్రజలు గ్రామాల్లో సంప్రదాయ వృత్తులను కోల్పోయారు. జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లారు. పెరిగిన జనాభా వలన పట్టణాలలో క్రమంగా కనీస అవసరాలు తీరడం కష్టమైపోయింది. అధికారులు ఈ అంశాలపైనే పెద్దగా దృష్టి పెట్టడం లేదు.

ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో నివాసాలు ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్న అటువంటి సామాన్య జనం విపత్తులు సంభవించినప్పుడు వారి జీవితాన్ని కోల్పోతున్నారు.

"ఈలోగా సామాన్యుల ఇళ్ళు మునుగుతూ ఉన్నాయి. జనం వెలుపలికి వచ్చి రోడ్డెక్కి నిలబడి చూస్తున్నారు. ఎంతమంది వచ్చారో? ఎంతమంది ఇళ్లలోనే ఉన్నారో! ఎవరి పిల్లలు ఎక్కడో! ఎవరి తల్లితండ్రులు ఎక్కడో! అంత ఏడుపులో వాన తెచ్చిన ఆపదలో, చావుబ్రతుకుల్లో అంత నీటిని చూచిన ఆనందం!"

జీవించడం ప్రతి ఒక్కరి హక్కు. కానీ ఇక్కడ ఈ రకమైనటువంటి సహాయ సహకారాలు పొందలేని సామాన్యులు ఇందులో కనిపిస్తారు.

"ఇందుకు భిన్నంగా సంపన్నుల జీవితం ఉంది. ఎటువంటి విపత్తు వచ్చినా తమని తాము రక్షించుకోగలిగిన సౌకర్యాలను సంపన్నులు ఏర్పాటు చేసుకున్నారు. సంపన్నులుండే శాయి నగర్, అరవింద నగర్, రామ నగర్, మారుతీ నగర్, రామచంద్ర నగర్, మొదటి నాలుగు రోడ్లు క్షేమంగా ఉన్నాయి."

రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు అందరికీ సమానంగా పేర్కొన్నప్పటికీ వాస్తవంలో ఉన్నత వర్గాల వారికి ప్రత్యేక సదుపాయాలు, బలహీన వర్గాల వారికి సమస్యలు ఉన్నాయి. "సమాజంలో ఒక విధమైన అశాంతి, అభద్రతాభావం పెరిగిపోతున్నాయి. ప్రమాదకరమైన వ్యర్థాలు, రసాయనాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, మొదల్కెనవన్నీ మనిషి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి...

...ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచి, ఆరోగ్యవంతమైన కాలుష్య రహిత వాతావరణంలో పరిపూర్ణ వ్యక్తి స్వేచ్ఛను, జీవించే అవకాశాన్ని కల్పిస్తే, ఇన్ని మరణాలు ఉండవు కదా" అని నిపుణుల అభిప్రాయం.

ఉపయోగించుకున్న పుస్తకాలు :

ప్రాథమిక ఆధారం :

1. ఇనాక్ కొలకలూరి. అనంత జీవనం. హైదరాబాద్: జ్యోతి గ్రంథ మాల, 2007.

ద్వితీయ ఆధార గ్రంథం :

1. భారత రాజ్యాంగం. (అనువాద వ్యాఖ్యాత సత్యనారాయణ, పెండ్యాల.) విజయవాడ: సుప్రీం లా హౌస్, 2019.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జాతరలో నా అనుభవాలు

– గునుగుంట్ల శైలజ, తెలుగు అధ్యాపకురాలు, Degree కళాశాల, హనుమకొండ.

తెలుగునేలపై భిన్నమైన సంస్కృతి-సాంప్రదాయాలు గల ప్రాంతం తెలంగాణ. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలతో పోల్చితే తెలంగాణలో ప్రజల వాడుక భాష, వారి ఆహార్యం, కట్టు - బొట్టు, ఆహారపు అలవాట్లు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి - సాంప్రదాయాలు, పండుగలు-వేడుకలు, క్రీడలు -వినోదాలు కళలు ఇలా ప్రతి విషయంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు నేలపై ప్రత్యేకమైన యాసతో కూడిన ఉచ్చారణ తెలంగాణా ప్రజల సొంతం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కూడా "తెలంగాణా సంస్కృతి-సాంప్రదాయాలు" ప్రత్యేక పాత్ర పోషించాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నిజాం పాలకుల ఆచార వ్యవహారాలు ఉర్దూ భాష ప్రాబల్యం తెలంగాణ ప్రాంతంపై అధికంగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని జాతరలన్ని జానపదుల జీవన విధానానికి, విశ్వాసాలకు ధార్మిక జీవనానికి అద్దం పడతాయి. తెలంగాణలోని పల్లె పల్లెలో జాతరలు జరుగుతాయి. వాటిలో కొన్ని జాతరలు క్రింద వివరించటం జరిగింది.

పెద్దగట్టు జాతర :

పెద్దగట్టు జాతర, తెలంగాణ రాష్ట్రంలో జరిగే రెండవ పెద్ద జాతర. ఇక్కడికి భక్తులు రెండు తెలుగు రాష్ట్రాలలో నుండే కాక పొరుగున వున్న చత్తీస్ గడ్, ఒడిసా రాష్ట్రాల నుండి కూడా వస్తుంటారు. సుమారు 15 లక్షల మంది భక్తులు వచ్చే ఈ జాతర రెండేళ్ళ కొక సారి అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందు కుంటారు. ఈ జాతరలో కీలక ఘట్టమైన దేవరపెట్టె (అందనపు చౌడమ్మపెట్టె) తరలింపు కార్యక్రమం నిర్వహిస్తారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జాతర గురించి స్థానికంగా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. స్థల పురాణం ప్రకారం.. రాష్ట్రకూట వంశానికి చెందిన ధ్రువుడు తన పేరిట ఇక్కడ గ్రామాన్ని నిర్మించాడనీ, అదే కాలక్రమంలో దురాజ్‌పల్లిగా మారిందని అంటారు. కాకతీయుల కాలంలో ఉండ్రు కొండపై శివకేశవులు ఆలయాలు ఉండేవి. ఇక్కడ ఏటా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించేవారు. ఈ ఉత్సవాల్లో మొక్కులు చెల్లించేందుకు గుట్టకు వచ్చిన ఓ గర్భిణి పైకి ఎక్కుతుండగా జారిపడి మరణించిందని, ఈ ఘటనకు చలించిపోయిన స్వామివారు భక్తులకు వీలుగా ఉండేట్లు పాలసేర్లయ్య గుట్టపై లింగమంతుల స్వామిగా వెలిశారని స్థానికులు చెబుతారు.

జాతర ప్రస్థానం :

ఈ జాతరకు సుమారు 300 ఏళ్ల చరిత్ర ఉంది. ఆసియాలో రెండో అతిపెద్ద జాతర పెద్దగట్టు జాతర. రెండేళ్లకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజులు ముందు దిష్టిపూజ మహోత్సవం జరుగుతుంది. మాఘశుద్ధ పాడ్యమి తర్వాత వచ్చే రెండో ఆదివారం దిష్టి కుంభాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా చీకటాయపాలెం నుంచి దేవరపెట్టెను తీసుకురాగా.. సూర్యాపేట నుంచి మకరతోరణం ఇతర ఆభరణాలు పెద్దగట్టుకు తీసుకొచ్చి అలంకరిస్తారు. ప్రతీ ఆది, సోమవారాల్లో పూజలు జరుగుతుంటాయి. ఈ జాతర ఐదు రోజుల పాటు జరుగుతుంది. చౌడమ్మ తల్లి దేవరపెట్టెలో ఉంటుంది. ఉత్సవాల్లో ఊరేగిస్తుండగా దేవర కోసం ఎదురుచూస్తున్న భక్తులు ఓ లింగా%ఓ లింగా అని స్మరిస్తూ దేవరపెట్టెను తాకుతారు. ఇలా తాకడం వల్ల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. చౌడమ్మను సౌడమ్మతల్లిగా, చండీమాతగా కూడా పిలుస్తారు.

యాదవుల కులదేవత సొడమ్మ ఆలయాలు సూర్యాపేట, దురాజ్‌పల్లి, పెన్‌పహాడ్ గ్రామాల్లో తప్ప మరెక్కడా కనిపించకపోవడం విశేషం. జాతరలో భాగంగా పొట్టేలును తీసుకొచ్చి దానికి పూలదండ వేసి పసుపు, కుంకుమ పెట్టి దేవుడు ఉన్న దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్తి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు. లింగమంతు స్వామి శాఖాహారి కావడంతో ఆయనకు నైవేద్యం సమర్పిస్తారు. మిగితా దేవతలకు జంతుబలులు ఇస్తారు. జాతరకు ఒకరోజు ముందు భక్తులు చేరుకుంటారు. పురుషులు ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, కాళ్లకు గజ్జెలు కట్టుకొని డిల్లెం బల్లెం శబ్దాల నడుమ నడుస్తూ ఓలింగా.. ఓ లింగా అంటూ హోరెత్తిస్తారు. ఇక, మహిళలు తడి బట్టలతోనే పసుపు, కుంకుమ, పూల దండలు, అగరవత్తులతో అలకరించిన మంద గంప నెత్తిన పెట్టుకొని నడుస్తారు. సంతానంలేని మహిళలు బోనం కుండ ఎత్తుకుంటారు. పిల్లలు లేనివారు స్నానం చేసి తడిబట్టలతో గుడిచుట్టూ ప్రదక్షిణలు చేస్తే స్వామి అనుగ్రహంతో సంతానం కలుగుతుందని నమ్మకం.

జాతర జరిగే తీరు :

జాతర జరిగే తొలిరోజు భక్తులు రాత్రి తమ ఇళ్లలో గంపలు వెళ్లదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంప్రదాయ ఆయుధాలు తీసుకుని రాత్రికి లోపే ఇక్కడకు చేరుకున్నారు. రెండోరోజు యాదవ పూజారులు పోలు ముంతలు.. బోటు..... కంకణ అలంకరణలు చేయగా, మహిళలు తెల్లవారుజామునే బోనం వండుకుని లింగమంతులస్వామికి నైవేద్యం సమర్పిస్తారు. మిగతా దేవతలకు జంతుబలులు సమర్పిస్తారు. మూడో రోజున చంద్రపట్నం వేస్తారు. బియ్యం పిండి, పసుపు కలిపిన పదార్థంతో ఆలయాల ఎదుట ముగ్గు వేసి నాలుగువైపులా ముంత గురుగులు పెట్టి దీపాలు వెలిగిస్తారు. నాలుగో రోజు నెలవారం. దిష్టిపూజ రోజు పెట్టిన దేవరపెట్టెను తొలగించి గట్టు సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకెళ్లి అక్కడ నిలుపుతారు. దానిని తర్వాత వచ్చే జాతరకు తీసుకొస్తారు. ఐదో రోజు... మూల విరాట్ అలంకరణకు ఉపయోగించే మకరతోరణం తొలగిస్తారు. ఇలా ఐదు రోజుల పాటు ఈ జాతర మహా వైభోగంగా జరుగుతుంది.

మేళ్లచెరువు జాతర :

తలమీద గంగమ్మతో అర్ధనారీశ్వర రూపంతో స్వయంభూగా ఆ జంగమయ్య వెలసిన క్షేత్రం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు. పుష్కరకాలానికి అంగుళం చొప్పున శివలింగం వృద్ధి చెందడం, లింగం శిరస్సు భాగం నుండి జలం రావడం, శివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడం, ఇలా ఎన్నో ప్రత్యేకతలకు నెలవు ఈ ఆలయం దేవదేవుడు ఇక్కడ శంభులింగేశ్వరుడిగా భక్తసులభుడిగా పూజలందుకుంటున్నాడు. పంచభూతాలతో కలసి ఉండే శివ లింగాలు చాలా అరుదుగా ఉంటాయి. అందులో ఒకటి మేళ్లచెరువులోని ఇష్టకామేశ్వరి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయం. 12వ శతాబ్దంలోనే ఆలయ నిర్మాణానికి పునాది పడిందని స్థలపురాణం తెలియజేస్తోంది. పూర్వం ఈ ప్రాంతమంతా దట్టమైన అడవులతో ఉండేది. ఈ చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన పశువుల కాపరులు తమ ఆవులను ఇక్కడికే మేతకు తీసుకువచ్చేవారు. వాటిని ఒక చోట కట్టి ఉంచేందుకు ఒక కోట్టాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ మందలోని ఒక ఆవు రోజు కొట్టంలోని గుండ్రాయి మీద పాలు అభిషేకిస్తూ ఉండటాన్ని గమనించిన కాపలాదారుడు పల్లె పెద్దలకు తెలియజేయాలని బయలుదేరతాడు. ఆ రోజు రాత్రి పరమశివుడు పల్లె పెద్దలకు స్వప్నంలో సాక్షాత్కరిస్తాడు. తాను పరమశివుని రూపంలో కొలువై ఉన్నానని చెప్పి తనకు ఆలయాన్ని నిర్మించమని ఆజ్ఞాపిస్తాడు. శివుడి ఆనతి మీద వారు వారి తాహతులకు తగ్గట్టుగా ఒక చిన్న దేవాలయాన్ని నిర్మించారు. కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశాడని ఆలయ గోడల మీద ఉన్న శాసనాల ద్వారా తెలుస్తుంది. పూర్వ కాలంలో ఈ ప్రాంతంలో పెద్ద చెరువు దాని అంచు

వెంబడి మేడి చెట్లు ఎక్కువగా ఉండేవట. అందుకే ఈ ప్రాంతాన్ని మేడి చెరువుగా పిలిచేవారు. కాలక్రమంలో అది మేళ్లచెరువుగా స్థిర పడిపోయింది

విశిష్ట లింగం :

ఈ క్షేత్రంలో శివలింగం అనేక విశిష్టతలకు నెలవు. ప్రధానంగా శివ లింగం శ్వేత లింగంగా ఉండటం వెనకవైపు జడ ఆకారాన్ని పోలిన గుర్తులు ఉండటంతో భక్తులు శంభు లింగేశ్వర స్వామి రూపాన్ని అర్ధనారీశ్వ రుడుగా పూజిస్తారు. పానపట్టం మీద ఉన్న లింగమైతే ప్రతి పుష్కర కాలానికి ఒక అంగుళం చొప్పున పెరుగుతూ వస్తోందని లింగం ముందుభాగంలో ఏర్పడుతున్న బొట్టు లాంటి ఆకారాలే ఇందుకు నిదర్శనమని పండితులు చెబుతున్నారు. శివలింగం శిరస్సు భాగంలో మూడు వేళ్లుపట్టేంత రంధ్రం ఉంది. దీన్నే గంగమ్మ స్థానం అంటారు. ఇక్కడి నుండి గంగాజలం ఊరుతూ ఉం టుంది. ఈ జలం ప్రవహించదు కానీ తీస్తున్న కొద్దీ ఊరుతూనే ఉంటుందట. ఇక్కడికి వచ్చే భక్తులకు ఈ జలాన్ని తీర్థ ప్రసాదంగా అందజేస్తారు అర్చకులు. గుడి చుట్టూ ప్రక్కల ప్రాంతంలో 500 ఫీట్లు బోరు వేసిన నీరు పడదు కానీ గంగమ్మ స్థానంలో నీరు మాత్రం వస్తూనే ఉంటుంది. మనం తీస్తున్న కొద్దీ ఆ నీరు ఊరుతూనే ఉంటాది.ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకానంతరం పుష్పాలంకరణ చేస్తారు.

ఐదు రోజుల జాతర :

రాష్ట్రంలో దక్షిణ కాశిగా విరాజిల్లే ఉన్న ఆలయాల్లో మేళచెరువు శివాలయం ముఖ్యమైంది. ఇక్కడ ఏటా మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లోలతో ఈ ప్రాంత మంతా జనసంద్రంగా మారిపోతుంది. శివరాత్రి రోజున ప్రత్యేక పూజలు లింగోద్భవ కాల అభిషేకాలు, శివ కళ్యాణోత్సవాలను ఇక్కడ వైభవోపేతంగా జరుపుతారు. చివరి రోజున పవళింపుసేవను కనుల పండుగగా నిర్వహిస్తారు. జాతరలో రెండు రోజులపాటు ఎత్తయిన ప్రభాలను నిర్మిస్తారు. ఈ ప్రభలను విద్యుద్దీపాలతో, నక్షత్రాలు ప్రబల మీద పడ్డాయా అన్నట్లుగా అలంక రిస్తారు. వీటిని చూడడానికి రాష్ట్రంలోని నలుమూలల గ్రామాల నుండి లక్షల సంఖ్యలో భక్తులు ఇక్కడికి చేరుకుంటారు. ఈ ఐదు రోజులు పురాణ ప్రవచనాలతో భాగవతోపన్యా సాలతో ఆలయ ప్రాంగణం మారు మోగుతూ ఉంటుంది. రాష్ట్రస్థాయిలో ఎడ్ల పందేలను వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తారు . వీటిలో పాల్గొనడానికి రెండు మూడు నెలల ముందు నుంచి ఎద్దులకు శిక్షణనిస్తారు. ఇందులో గెలిస్తే ఆ పరమేశ్వరుని అనుగ్రహం తమ ఊరికి లభిస్తుందని భక్తుల విశ్వాసం.

తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారక్క జాతర:

సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే. వివిధ రాష్ట్రాల నుంచి పది కోట్ల మందికి పైగా హాజరు అవుతారని అంచనా. ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపధ్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వన దేవతలుగా పూజలందుకుంటున్నారే సమ్మక్క-సారక్క. "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాల నుండి కూడా

లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 1996 లో రాష్ట్ర పండుగగా అప్పటి ప్రభుత్వం గుర్తించింది.

నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతములోని పాలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు వేటకని వెళ్లినప్పుడు ఒక పుట్ట మీద కేరింతలు కొడుతూ కనిపించిన పాపకే సమ్మక్క అని పేరు పెట్టి పెంచుకున్నాడు. సమ్మక్క వారికి పుట్ట మీద కనిపించే సమయంలో చుట్టూ పులులూ, సింహాలూ ఆమెకు రక్షణగా నిలవడం చూసి ఆమెని దైవాంశ సంభూతు రాలిగా భావించారు. కన్నీరు సైతం ఎండిన కరువులో తమకు తోడుగా నిలిచేందుకు వచ్చిన దేవతగా ఆమెను కొలుచుకునేవారు. సమ్మక్క హస్తవాసి వారి నమ్మకాన్ని తరచూ రుజువు చేసేది. ఆమె చేత్తో ఆకుపసరు ఇస్తే ఎలాంటి రోగమైనా ఇట్టే నయమైపోయేదట. ఆమెను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి పెళ్ళి చేసాడు. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పాలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపు తుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్ద రాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటకాల పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాప రుద్రుడు, అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు.

సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగ వాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించ లేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కన్నడ కథల్లో యదార్థ జీవిత యదార్థ దృశ్యాలు

- డా॥. మల్లేశప్ప సిద్రింహూర్
సహాయ ఆచార్యులు, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

- డా॥. శ్రీనివాసరావు కాసర్ల
ఆంగ్ల శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

కె.పి. పూర్ణచంద్ర తేజస్విగారి 'అబచూరిన పోస్టాఫీసు' నవ్యానికి వీడ్కోలు పలికి బండాయ (తిరుగుబాటు) సాహిత్యానికి తలుపులు తెరిసింది. నవ్యుల ఓటమి మరియు కొత్తదనపు అన్వేషణల అవసరాన్ని ఈ సంపుటి సమర్థవంతంగా వ్యాఖ్యానిస్తుంది. తేజస్విని లాగానే భావవ్యక్తి నిరపేక్షమైన అభివ్యక్తికి ప్రాముఖ్యతనిచ్చి కథల్ని రాసినవారు దేవనూరు మహదేవ. ఈయనలో బలహీనవర్గాల బాధ, దళితుల బాధ ఎంత తీవ్రంగా కన్పిస్తుందంటే అది పై వర్గాల సాంస్కృతిక విలువ లన్నింటినీ ధిక్కరిస్తుంది. ఈ బాధే ఆయనలో విముక్తి కళలకి జీవం పోస్తుంది. దేవనూరు గారు తమ కథల్లో ధనికులు దోపిడీని అనేక రూపాల్లో పరిచయం చేయటం ద్వారా దళితసాహిత్య సృష్టికి నాంది పలికారు.

1970వ దశాబ్దంలో కథ సాహిత్యంలో మరో కొత్త స్వరూపం కన్పిస్తుంది. ప్రారంభంలో నవ్యధోరణితో కథలు రాసిన లంకేశ తేజస్విగారు., తర్వాత బండాయ ధోరణిలో కథలు రాయసాగారు. ఆధునిక కథాసాహిత్యంలో దళిత బండాయ అనే నూతన ధోరణి కథా సాహిత్యంలో కన్పిస్తుంది. దేవనూరు మహదేవగారి వల్ల ఈ ధోరణికి ఒక స్పష్టత ఏర్పడింది. ఈ సందర్భంలో గ్రామీణ పరిసరాలు వెనుకబడ్డ దళితుల, అల్పసంఖ్యాకుల, బడుగు వర్గాల స్త్రీలతో పాటు అనేక మంది రచయితలు చాలా శక్తివంతమైన ఈ కథలు రాశారు. కన్నడ కథా సాహిత్యంలో ఇప్పటి వరకు కానరాని చీకటి ప్రపంచాన్ని వీరు పరిచయం చేశారు. వీరి కథల్లో తమ చుట్టూ జరుగుతున్న అన్యాయం, అక్రమాలకు విరుద్ధంగా కథల్లో తీవ్రస్వరంతో గట్టి గొంతుతో చెప్పారు. ఇంతకు ముందు కువెంపు గారి 'సాలదమగు' కొరడ్కల్ శ్రీనివాసగారి 'ధనియర సత్యనారాయణ', భారతీప్రియగారి 'మొచ్చి అ.న.కృగారి 'అన్నదకూగు' నిరంజనగారి 'కొనెయగిరాకే' బసవరాజ కట్టిమనిగారి 'జీవనకలె' వంటి కొన్ని కథల్లో దళితుల పట్ల జరుగుతున్న అన్యాయం, దోపిడి, లైంగిక వేధింపులు, పేదరికం, ఆకలిపోరాటం మొదలైన సామాజిక సమస్యల్ని కథకు వస్తువుగా చేసుకున్నారు. అయితే ఇది ఒకరకమైన జాలిని నిజంగా అసహాయ కుల ఆక్రందనని, దోపిడికి గురికాబడ్డ బాధలని, పేదల ఆకలిని - వీరెవ్వరు అనుభవించలేదు. దళిత బండాయ మార్గంలోని కథకులు ధనికుల దర్పాలను కఠినంగా విమర్శిస్తూనే లేనివాడి అసహాయక గొంతుకు గొంతు కలిపారు. పీడితుల బాధకు స్పందిం చారు. అందుకే వీరు "కావ్యం ఖడ్గం కావాలి, ప్రజల వేదనకు స్పందించే ప్రాణమిత్రుడు కావాలి" అన్నదాన్ని ధ్యేయ వాక్యంగా పెట్టుకొని సాహిత్య సృష్టివెనుకనున్న ఉద్దేశాన్ని స్పష్టంచేశారు.

దళిత -బండాయ సాహిత్యం అన్నది శతాబ్దాలుగా సమాజంలో వున్నవాడు, లేనివాడిని దోపిడీకి గురిచేస్తుంటే అవమానానికి లోనైన దళిత బడుగువర్గం మొట్టమొదటి సారి తన ఆవేదనలకు, తన ప్రతిఘటనకు కోపంతో అక్షర రూపాన్నిచ్చింది. బండాయం లేద తిరుగుబాటు ఈ సాహిత్యానికి ఉన్న ముఖ్యలక్షణం. ఆలాగే తిరుగు బాటు సాహిత్యం ఇప్పుడు పుట్టిందికాదు. ఇంతకు ముందు కూడా సాహిత్యపుటల్లో అక్కడక్కడ కన్పిస్తుంది. అయితే అది ఒక విలువగా గుర్తించబడి క్రియాశీలక మైంది ఈ కాలంలోనే. ఈ దశలోని రచయితలకు ప్రేరణనిచ్చింది గాంధీగారి దళితోద్ధారక ఆశయం,

మరియు అంతకన్నా ఎక్కువగా స్వాభిమానాన్ని, పోరాట చైతన్యాన్ని ఇచ్చినది డా. అంబేద్కర్ గారి భావజాలం. దానితోపాటు లోహియా గారి సిద్ధాంతం. జె.పి. గారి ఉద్యమం మొదలైనవి సామాజిక ప్రేరణలై, పాశ్చాత్యుల ఆఫ్రికన్ సాహిత్యం, మహారాష్ట్ర దళితపాంథర్ ఉద్యమం, తెలుగు దిగంబర కవిత్వం హిందీ విప్లవ సాహిత్యం, కర్ణాటకలో 12 వ శతాబ్దంలో జరిగిన శివశరణుల ఉద్యమం (వచన సాహిత్యం) మొదలైనవి.

ఈ సందర్భంలో అత్యవసర పరిస్థితి సృష్టించిన అరాచకం, ప్రజాతంత్ర శక్తుల వైఫల్యాలు, సామాజిక, రాజకీయ పరిస్థితులకు కారణమైయిన దేవరాజ అరస్ గారి భూ సుధారణ, బసవలింగప్పగారి బూసా సంఘటన, హవనూరు నివేదిక, జాతివినాశ సమ్మేళనం, రచయితల కళాకారుల సంఘం, దళిత సంఘర్షణ సమితి మరియు రైతుసంఘాల ఆవిర్భావం అనాటి రచయితలకు తాత్విక చింతనికి కారణమయ్యాయి. కొన్నిరోజుల తర్వాత దళిత - బండాయ, సాహిత్యం ప్రత్యేక మార్గాల్ని ఎన్నుకున్నది. ఈ కాలంలోని రచయితలు మొత్తం సమాజంవైపు మొగ్గుచూపారు. ఈ దిశలో దేవనూరు మహదేవగారి 'ద్యావనూరు' సంపుటి ముఖ్యమైనది. దళిత జీవితపు విభిన్న కోణాల్ని చాలా శక్తివంతంగా చిత్రించిన కథకుడు దేవనూరు. దళితుల జీవితపు లయలను భాషా లయలుగా మార్చుకొని సాహిత్యాభిలాషుల్ని సమర్థ వంతంగా చూరగొనే శక్తి ఆయనలో ఉంది. పేదరికం, దారిద్ర్యం, దోపిడీని దేవనూరుగారు చాలా సంయమనంతో విశ్లేషిస్తారు. సమాజ పరివర్తనకు కావలసిన నూతన సాధ్యతలు (possibilities) ఈయన కథల్లో ఉన్నాయి. దేవనూరు గారి 'ద్యావనూరు' కథా సంపుటి గురించి పురుషోత్తమ బిళిమలె గారు ఇలా అంటారు ''ఈ సంపుటిలో ఎటువంటి స్లోగన్స్ లేవు. బలవంతంగా తెచ్చిపెట్టిన హేతువాదం లేదు. క్లిష్టమైన సంవాదాలు లేవు. వస్తువును అతిరంజకంగా వర్ణించేది లేదు. చల్లగా కోసే మంచుగడ్డలాగ ఈయన రచన లుంటాయి. ఆవేశం, ఆర్భాటాలనుంచి బయటపడి ఒక అనుభవాన్ని అనేక కోణాల్లో పరిశీలించటంలో దేవనూరు గారిని మించిన మరో కథకుడు ఈ ఉధ్యమంలో కనిపించడు''. దేవనూరుగారి కథల కేంద్రం సమకాలీన సమాజం. అందులోను ముఖ్యంగా యాజమాన్య సంస్కృతి మరియు జమిందారీ పద్ధతినుండి విముక్తి కోరే సమాజం. సామాజిక, ఆర్థిక, హేతుబద్ధ దృక్కోణంతో, సంస్థ ఆధిపత్యాన్ని మరియు సమాజాన్ని ప్రశ్నించిన సమాజమది. దేవనూరుగారి కలల సమాజం కూడా అదే.

లోహియవాద ప్రేరణతో తిరుగుబాటు భావనతో కథలు రాసిన ప్రముఖ రచయిత కు.వీరభద్రప్ప. అనేక సంక్లిష్టతలమధ్య వేటకు చిక్కుకున్న బలిపశువులవలే అసహాయకంగా జీవిస్తున్న దళితుల జీవితాన్ని కుం.వి. గారు ఆయన కథల్లో చిత్రించారు. 'ఇన్నాదరూ సాయబేకు' 'డోమ మత్తితర కథెగళు' 'భగవతి కాడు' 'నిజలింగ' 'సుశీల ఎంబ నాయియూ వాగిలి ఎంబ గ్రామవూ' మొదలైనవి వీరి కథాసంపుటాలు. పల్లెల్లో ఉన్న బడుగువర్గాల, దళితుల స్థితిగతుల్ని కళ్ళకుకట్టినట్టుగా చెప్పటం వీరికథాశైలి విశిష్టత. మాండలికభాష ఆ మాండలికంలో నాజక్తైన హాస్యం ఆయన కథలకి మరింత గట్టితనాన్ని స్తాయి. ఆయన కథలకున్న విశిష్టత అంటే శైలిలోవున్న తీవ్రత మరియు మాండలిక భాషలో తన సమస్త సృజనాత్మకతను నింపుతూ అపారమైన అనుభవంతో రాసే కథన శైలి. ఈయన కథనశిల్పంలో మరొక ముఖ్యమైన విషయం ఏమంటే వస్తువుకోసం వెతక కుండా తనచుట్టూవున్న పరిసరాలనే, తనజీవితపు అనుభవాలనే కథలుగా మలచడం.. స్వాతంత్ర్యా నంతరం కూడా భారతదేశంలో దళితుల జీవితం ఇంత దుర్భరంగా ఉంటుందా అని ఆశ్చర్యపోయేటటు వంటి సంఘటనలు ఈయన కథల్లో జీవం పోసుకుంటాయి. రోగగ్రస్థమైన సమాజంలో కులభేదాలు, దారిద్ర్యం, బానిసబతుకు, నరక సదృశ్యమైన కల్పనలు వీరికి కథానికలవుతాయి. కుం. వి. గారు చిత్రించిన పాత్రలు విలక్షణమైన వ్యక్తులు

అన్నదొక్కటే ముఖ్యంకాదు. బదులుగా ఒక వర్గానికి చెందిన సుఖ దు:ఖాల్ని, కష్టనష్టాల్ని, కళల్ని, కలవరింపుల్ని సంకేతించటంవల్ల ఆయన రచనలకి, ఆయన జీవితానికి ఒక సాంస్కృతికమైన విలువను తెచ్చిపెట్టాయి.

గిరిజనుల సమూహం నుండి వచ్చిన బి.టి. లలితా నాయక్ గారు అంబేద్కర్ వాద నేపధ్యంలో కథల్ని రాశారు. వారి 'హబ్బ మత్తు బలి' కథా సంపుటి గిరిజనుల యాదార్థజీవితాన్ని ప్రతిబింబిస్తుంది. 'బెట్టద సాలు' మరియు 'అలెగళు' కథా సంపుటి ద్వారా సమకాలీనులలో విశిష్ట కథకుడిగా గుర్తింపబడ్డవారు కాళెగౌడ నాగావార. వీరి కథలు జాతివర్గాల్ని అధిగమించి పరిశుద్ధమైన మానవప్రేమ వెతుకులాటలో పయనిస్తాయి. పై వర్గాలవారి కామతృష్ణను నెరవేర్చే దళిత మహిళల జీవితాల్ని గూర్చి అనేక కథల్ని రాసిన చెన్నణ్ణవాలికార్ బండాయ దళిత సాహిత్యసందర్భంలో కన్పించే అమాయకపు రచయిత. వీరు ఆశ్చర్యపోయేంత సరళశైలిలో కథల్ని రాస్తారు. చాలా చిన్న సంఘటనల్ని సామ్యవాద దృష్టితో చూసేవీరు నవ్యుల సాంకేతిక విధానాన్ని వదిలి మానవతావాద ఆశయాలతో కథల్ని రాస్తారు. హైదరాబాద్ కర్ణాటక ప్రాంతపు మాండలిక సొగసుల్ని ఈయన కథలు వెల్లడిస్తాయి. ఈ ప్రదేశంలో దోపిడీకి గురైన దళితుల జీవితపు అనేక కోణాల్ని ఈయన కథలు రికార్డుచేస్తాయి.'అమ్మక్కాయ్ణ 'కెసరల్లి కెసరాగి హాద కమల్ణ 'మగు మత్తు ప్రియకరన మధ్యదల్ణి ఈయన ప్రసిద్ధ కథలు. పల్లెల్లో ఉన్నతవర్గాల కులాల భోగ వస్తువుగా మారే అసహాయక స్త్రీల జీవితాల్ని కథలుగా ఎన్నుకున్న మరొక రచయిత శాంతరస. 'బడేసాబ పురాణ','నాయి మత్తు పించణి', 'స్వాతంత్ర్యవీర మత్తు ఇతర కథెగళు' - వీరి కథా సంపుటాలు. వీరి కథల్లో ఎక్కువశాతం భూస్వామ్య సంస్కృతిలో భాగంగా కన్పించే ఆడ- మగ విలక్షణ సంబంధాల గురించి చర్చిస్తూ పురుషుల క్రౌర్యం, ఆర్భాటాల నడుమ సన్నగిల్లే గ్రామీణ మహిళల అసహాయతను తెరచి చూపిస్తాయి. అందువల్ల ఈయన చిత్రించేటటువంటి దోపిడికి గురైన స్త్రీ పాత్రలు స్వతంత్ర వ్యక్తిత్వం మరియు శక్తివంతమయినవిగా కన్పించవు.

మార్క్సిస్టువాద ఆశయాలతో కథలు రాసిన వారు బరగూరు రామచంద్రప్పగారు. విప్లవ కథా సాహిత్యంలో విశిష్టకథకుడిగా గుర్తింపబడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో కన్పించేటటువంటి భూస్వామ్య సంస్కృతి యొక్క గాఢమైన చిత్రణ ఈయన కథల్లో కన్పిస్తుంది. వీరి కప్పునెలద కెంపు కలిగళు' సంపుటికలోని కథలు సామాజిక అన్యాయాన్ని ప్రతిఘటించే విప్లవ సైద్ధాంతిక స్వరూపాల్ని కలిగివున్నాయి. సాంప్రదాయకంగా, సునాయాసంగా తరతరాలుగా ప్రశ్నాతీతంగా వచ్చిన దోపిడికి ఎదురుదెబ్బ అన్నట్టుగా వీరి కథలున్నాయి. ప్రారంభదశలో నవ్యుల లాగా కథలు రాసిన రాజశేఖర నీరమాన్విగారు తరువాత రాసిన 'కర్పూరద కాయదల్లి' కథాసంపుటిలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, ధార్మిక దోపిడీలని చాలా గొప్పగా చిత్రీకరించారు.

ముస్లిం సముదాయాల జీవితంలోని అనేక కోణాల్ని చిత్రించిన కథకుడు బోళువార మహమ్మద్ కుయి. వీరి 'అత్త-ఇత్తగళ సుత్తముత్త,'దేవరుగళ రాజ్యదల్ణి,'అంక్ణ సంపుటాల్లో ముస్లిం సముదాయాల్లోని నిరక్ష్యరాస్యత, పేదరికం, ధార్మిక ముఢత్వాన్ని, నమ్మకాల్ని హేతుబద్ధ దృష్టితో అభివ్యక్తీకరిస్తాయి. ముస్లిం కుటుంబాలలో పేరుకుపోయిన మతాంతరం, మతమౌఢ్యం, ధార్మికశ్రద్ధ, మూలభూతవాదం మొదలైన వస్తువుల్లో కన్పించే సంక్లిష్టతల్ని వీరు తమ కథలలో వివరించారు. సాంప్ర దాయికంగా చలనశీలతని కోల్పోయిన ముస్లిం సమాజపు వ్యవస్థ వీరి కథలలు ఒక చట్రాన్ని ఏర్పరుస్తుంది. పీక్కుతినే పేదరికంలో కూడా ధర్మానికి లోబడి నలిగి పోయే పేద ముస్లింల జీవితాల్ని చిత్రించే మరొక కథకుడు ఫకీర మహమ్మద్ కట్పాడి. 'నోంబ్ణ వీరి కథాసంపుటి. ముస్లిం పారిభాషక పదాల వాడుక ఈయన కథల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఈ మార్గంలో కన్పించే మరో

రచయిత అబ్దుల్ రషీద్. వీరి కథలు ముస్లిం సముదాయాల సంఘర్షణని చిత్రిస్తూనే సమకాలీన సందర్భాల ఇతర విషయాల్ని కూడా చర్చించటం విశేషం. 'చెప్పలిగళ్ణ సంపుటి ద్వారా స్త్రీలళా కథాసాహిత్యంలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ముస్లి మహిళ సారా అబూబకర్. ధార్మిక మౌఢ్యాల నడుమ నలిగిపోయే స్త్రీల జీవితాల్ని వీరి కథలు చిత్రిస్తాయి. 'ముస్లిం హుడుగి శాలె కలితద్దు', 'ధర్మ బలెబిసిదాగ', 'చెప్పలిగళ్ణ, 'మసీది కట్టువవర్ణ-ప్రసిద్ధి గాంచిన కథలు. తరతరాలుగా సంప్రదాయక మౌఢ్యాలమధ్య జీవిస్తున్న మహిళా సముదాయం మారుతున్న పరిన్యయాలికి అనుగుణంగా లోనవటం అనివార్యమన్నది వీరి కథల ఆశయం. ముస్లిం మహిళల పట్ల జరిగే అమానవీయ చర్యల్ని సూక్ష్మమైన సమస్యల్ని ముందుకుతెచ్చి మాట్లాడిన వారు భాను ముస్తాక్. 'సరి మొడ్డ, 'బెంకి మళె' - వీరి ప్రధాన కథలు. ముస్లిం కుటుంబాల్లో కన్పించే ఇరుకులు, అల్పత్వర, లైంగిక ఆశ, స్త్రీల పై జరిగే దౌర్జన్యాలు-వీరి కథలకు వస్తువులు. స్త్రీవాద ద కృథంతో రాసిన మరోముస్లిం రచయిత ముంతాజ్ బేగం ముస్లిం వర్గం నుండి వచ్చిన ఈ రచయితలు ఆ వర్గానికి చెందిన విశిష్ట సంప్రదాయాలు, ఆచారాలు, ధర్మం, ప్రజల అమాయకత్వం, ద్వేషం, అసూయ, బురఖాలో కన్పించ కుండా దాగివున్న మహిళా లోకంలో వుండే యతనల్ని జీవితం చిత్రాల్ని ఈ కథకులు ఆయాకథల్లో సమర్థ వంతంగా చిత్రీకరించారు.

దళిత లోకానికి చెందిన యధార్థాన్ని ప్రతిబింబించే కథల్ని రాయటం ద్వారా దళిత కథాసాహిత్య పరిధిని విస్తరించినవారు మొగళ్ళి గణేశ. నవ్యుల సాంకేతికత మరియు బండాయుల తిరుగుబాటు తత్వాన్ని ఒక్కటిగా చేసి చూపించే కళ ఈయనకు సిద్ధించింది. 'బుగరి(బొంగరం) వీరి ప్రముఖ కథ. అయితే తర్వాత వచ్చిన వీరి అనేక కథలు ఈ బొంగరానికి చుట్టిన కొత్త తాడులవలె అనిపిస్తాయన్నది పలువురి విమర్శకుల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ ఈయన కథనశిల్పం సౌపజ్ఞతతో, ధ్వని శక్తితో నిండుకున్నదనటంలో అనుమానం లేదు.

మొగళ్ళిగారి సమకాలీకులుగా కథల్ని రాస్తున్న మరొక కథకుడు అమరేశ నుగడోణి. ఈయన నిప్పులుకురిసెసే మండుటెండ ప్రాంతంనుండి వచ్చినవారు. నవ్య మరియు బండాయ మార్గంలో ప్రారంభమైయిన ఈయన కథలు మున్ముందు ప్రపంచీకరణ నవారిని చీల్చి చూసే ప్రయత్నం చేస్తారు. ఆధునిక కథాపరంపర సాగుతున్న ఈ నూతనమార్గంలో పయనిస్తున్న రచయితల వరుసలో ముందున్న వీరు కన్నడ కథా సాహిత్యానికి ఇంకాస్త శక్తినివ్వగలరన్న నమ్మకాన్ని కలిగిస్తారు. 'మణ్ణు సేరితు బీజ' 'తమంధద కేడు' మరియు 'సవారి' వీరి కథ సంపుటికలు. యదార్థ సంఘటనల్ని విశిష్టానుభవంతో తనదైన మాండలికశైలిలో రచనలు చేసే నుగడోణిగారు ఇప్పటికీ మంచి కథల్ని రాస్తున్నారు. ఈయన కథ 'కనసెంబో కుదురెయనేర్ణి సినిమా రూపొంది జాతీయ చలనచిత్ర అవార్డును కూడా పొందింది. ఈ కోవకు చెందిన ఇతర రచయితలంటే ప్రహ్లద అగసనకట్టె, బసవరాజ కుక్కర హళ్ళి, లోకేశ అగసనకట్టెగారు.

ఈ కాలంలో సాహిత్యాన్ని స్త్రీవాద నేపధ్యంలో రచనలు చేసిన రచయిత్రి బి.టి. జాహ్నవి. వీరి కథలు దళిత జీవితపు స్వవిమర్శకు మంచి నిదర్శనాలు. దళితుల్లో కన్పించే పేద-పెన్నిది, పైవాడు-క్రిందివాడు, సబలులు-దుర్బలులు సంబంధాల్ని విమర్శనాత్మకంగా చూస్తాయి. స్త్రీవాద నేపథ్యంతో పాటు, తమలోవున్న మొరటుతనంతో వీణాకలబుర్గి, గీతానాగభూషణగారు ఇప్పటికీ పురుషాధిపత్యం నుండి బయటపడి పట్టుదలతో జీవించగల నాయకల్ని చిత్రిస్తున్నారు. గీతా నాగభూషణగారు కలబుర్గి ప్రాంతానికి చెందిన పల్లెల అమాయక స్త్రీలు అనుభవించే వేదనల్ని కళ్ళకు కట్టినట్టు చిత్రీకరిస్తారు. వీరువాడే మాండలిక భాష, కథలలో చిత్రించె గుడిసెల్లో ఉన్న మహిళల అంతరంగం నుండి

వచ్చిన మాటలుగా అనిపిస్తాయి. 'కాగె' 'హసిమాంస మత్తు హద్దు' వీరి ప్రముఖ కథలు. స్త్రీవాద నేపథ్యంలో తమకథల్ని సమర్థవంతంగా అభివ్యక్తించినవారు 70 వ దశాబ్దంనుంచి ఎక్కువగా కన్పిస్తారు. వీణాశాంతేశ్వర్, ఆర్. పూర్ణిమ, వైదేహి, రేఖారాణి, నేమిచంద్ర, జయశ్రీదివాకర, యస్. నాగవేణి, యం.యస్. వేదా, సుమంగలా బాదరదిన్నె, డా. వినయా మొదలైనవారిని ఈ కోవకు చేర్చవచ్చు.

అస్పృశ్యత సమస్యను విభిన్న కోణాల్లో చూపిన రచయిత అరవింద మాలగత్తి. అస్పృశ్యత సమస్యవల్ల దళితులు అనుభవించే అవమానాల్ని ధైనస్థితిని వీరు అనేక కథల్లో చిత్రించారు. ఈ మార్గంలో వచ్చిన మరోరచయిత మూడ్నాకూడు చిన్నస్వామి. దళితులపై జరిగిన ధారణల్ని అత్యంత మనోజ్ఞంగా చిత్రించిన కథకుడు. 'మూగనపాడు' 'మోహదదీప' వీరి ప్రసిద్ధ కథలు. దోపిడికి లోనైన దళితుల వేదనల్ని సమర్థ వంతంగా చిత్రించగలవారు మ.న. జవరయ్య మరియు చిన్నస్వామిగారు. అస్పృశ్యుల అసహాయతని వర్ణభేద సమాజంలో ఉంచి, దళిత సమాజపు మానవీయతని గొప్పతనాన్ని ఈయన కథలు గుర్తిస్తాయి.

పైన పేర్కొన్న రచయితులతో పాటు దళిత బండాయ కథా సంప్రదాయానికి మరింత చైతన్యాన్ని తెచ్చినవారు నటరాజ హుళియార, బాళాసాహే లోకాపుర, బసవరాజ కుక్కరహళ్ళి, కరీగౌడ బీచనహళ్ళి, జయంత కాయ్కణి, వివేకశానభాగ, జె.పి.బసవరాజ, మిత్రా వెంకటరాజ్ ఇలా చెప్పుకోదగ్గవారు చాలామంది ఉన్నారు.

దళిత-బండాయ ఈ రెండు సాహిత్యాల్లో సమాన అంశాలు ఎన్నోఉన్నాయి. ఈ రెండూ కూడా అభ్యుదయ ఆశయాలతో మార్క్స్ వాదం లోహియవాదం మరియు అంబేద్కర్ తత్వాల్ని వెన్నెముకగా చేసుకొని ముందుకు నడిచాయి. తిరుగుబాటుతనం ఈ రెండు సాహిత్య ధోరణులకు ఊపిరయింది. అందువల్ల ఈ రెండు ధోరణుల్ని వేర్వేరు పేరుతో గుర్తించవచ్చునేమో గానీ తాత్విక నేపథ్యం మాత్రం ఒక్కటే. ఈ రెండు పంథాలవారు అంటరానితనం గురించి, దోపిడీకి లోనైన వారి గురించి, వేదనతో కూడిన జీవితంగురించి, ఆకలి గురించి వ్యవస్థ కుయుక్తులకు లోనైన అసహాయకుల గురించి వీరు కథలు రాశారు. అశక్తికి శక్తిని, అంటరాని వాడికి స్పర్శను, మూగవాడికి గొంతును, మహిళలకు, దళితులకు హక్కుల్ని న్యాయాన్ని స్వాతంత్ర్యాన్ని కావాలని ఉద్యమించారు. అందువల్ల ఈ వ్యాసంలో దళిత-బండాయ సాహిత్యధోరణుల్ని ప్రత్యేకంగా చర్చించ కుండ ఒకటిగానే చూడటం జరిగింది.

దళిత-బండాయోత్తర కాలంలో విశిష్టభావజాలంతో అనేకులు కథల్ని రాశారు, రాస్తున్నారు. మల్లికార్జున హీరేమఠ, డి.యన్. బేగలె, మల్లికార్జున పాటిల, రవిబెళగెరె, నేమిచంద్ర, చిత్రశేఖర కంఠి, కలిగణనాథ గుడదూరు, అబ్బాస్ మేలినమని, చిదానంద సాలి, కె.షరిఫా, మహంతేశ, నవలకల్లు, యన్.కె. హనుమంతయ్య, డా. ఎల్లప్ప, హెచ్. టి. పాతె మొదలయిన రచయితలు ఇంకా సమర్థవంతంగా కథల్ని రాస్తూనే ఉన్నారు. స్థానిక జ్ఞాన పరంపర విస్తృతికై పాఠకుల్లో కుతూహలాన్ని రేకెత్తిస్తున్న ఈ రచయితలు కథాప్రక్రియకు కళాత్మకతకు సాక్ష్యమయ్యారు. ప్రపంచీకరణ, ప్రైవేటీ కరణ, సరళీకరణ, నయ ఉదారవాదం వంటి పోకడల్ని స్థానిక సంస్కృతీకరణ వివిధ రూపాల్ని వీరు పరిచయం చేస్తున్నారు.

మొత్తంలో కన్నడ కథాసాహిత్యం ఇప్పటికీ శతాయుషి. ఈ శతాబ్దంలో ఈ కథా ప్రక్రియ అనేక అద్భుత స్వరూపాల్ని దాల్చింది. కాలానికి తగినట్టుగా నూతన సాధ్యాలను చేర్చుకొని బలపడింది. మారుతున్న సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తనలో ఎన్నో మార్పుల్ని తెచ్చుకుంది. కాలానికి అనుగుణంగా నూతన మార్గాల్ని ఎన్నుకుంది. చారిత్రక సందర్భాల అభిలాష్యులకు అనుగుణంగా తనను తానే ఆధునీకరించుకుంది.

ఈరోజుల్లో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, నయ ఉదారవాద విధానాల సవాళ్ళను ఆధునిక కథా సాహిత్యం ఎదుర్కొంటుంది. ఈదిశలో అనేక రచయితలు కృషి చేస్తున్నారు. రానున్న రోజుల్లో అది ఏ స్వరూపాన్ని పొందుతుందన్నది కుతూహలమైన సంగతి. చివరిమాట, 21వ శతాబ్దంలో చాల ఉత్సుకతతో కథలు రాస్తున్న వారిలో సామాన్యంగా కన్పించే అంశం ప్రస్తుత సమాజం విర్షమత, హెచ్చుతగ్గులు, లింగ, వర్ణ, వర్గ, రాజకీయాల్ని పరిశోధించటం. ఈనాడు కథలను సంఖ్యా దృష్టితో చూస్తే రచనలు చేసేవారి సంఖ్య ఎక్కువవుతూనేవుంది. అయితే అందులో నిబద్ధతో రాసేటువంటి వారిసంఖ్య తక్కువనే చెప్పాలి. మనిషి యాంత్రిక ప్రపంచపు చిక్కుల్లో చిక్కుకొని అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నాడు. వందలకొద్ది సవాళ్ళు, సమస్యలు అతనికి వేదిస్తున్నాయి. ప్రపంచీకరణ మరియు అంతర్జాలంవల్ల మనిషి జీవితం సంకుచిత మైంది. సంకుచితమైన జీవితాల్ని చీల్చుకొని లోతుల్ని శోధించి, అక్కడ విశాలమైన స్థలాన్ని (ంజూఖుఎవ) కల్పించ వలసిన అనివార్యత ఈనాటి రచయితలకున్నది. అందువల్ల జీవితంలోని సమస్యల్ని అనేక కోణాలతో విశిష్టశైలితో, గంభీరంగా వ్యాఖ్యానించవలసిన జవాబు దారీతనం రచయితలకుంది. పాఠకులలో చలనత్వాన్ని సృష్టించవలసిన అవసరం ఉంది. దీనితోపాటు నయ ఉదారవాద ప్రభావ పరిణామాలను స్వశక్తితో ఎదురించ వలసిన అవసరం ఉంది.

ఇటువంటి అన్ని సమస్యల్ని సవాళ్ళుగా స్వీకరించి నప్పుడే సృజనశీల రచయిత తనకాలంనాటి నిరంతరతను కాపాడుకొని తన సమకాలీన విద్యామాన ఒత్తిడులను సమర్థవంతంగా ఎదురించ గలడు. ఈ దృష్టితో ఈ ప్రస్తుత రాబోవు రచయితలు/రచయిత్రిలు సన్నద్ధులవు తున్నారన్న అభిలాషతో ఈ వ్యాసానికి ముగింపు పలుగుతున్నాను.

ఆధార గ్రంథాలు :

1. అమూర జి.ఎస్., సమకాలీన కథె-కాదంబరి హాస ప్రయోగగళు, కన్నడ సాహిత్య పరిషత్తు, బెంగళూరు,1981.
2. అమూర జి.ఎస్.,-కన్నడ కథన సాహిత్య-సణ్ణకథె, ప్రియదర్శిని ప్రకాశన, బెంగళూరు, 2000.
3. అమూర జి.ఎస్.,- కథనశాస్త్ర, కన్నడ సాహిత్య పరిషత్తు, బెంగళూరు,2001.
4. కరీగౌడ బీచనహళ్ళి - శతమానద సణ్ణకథెగళ సమీక్షె, కర్ణాటక సాహిత్య అకాడెమి, బెంగళూరు, 2003.
5. కీర్తినాథ కుర్తుకోటి -యుగధర్మ మత్తు సాహిత్య దర్శన, మనోహర గ్రంథమాలె, ధారవాడ, 2002.
6. కేశవశర్మ కె.- సణ్ణకథె-కెలవు లేఖనగళు, కన్నడ విభాగ, మంగళ గంగోత్రి, మంగళూరు విశ్వవిద్యాలయ, మంగళూరు,1987.
7. గోవిందరాజ గిరడ్డి - సణ్ణకథెయ హాస ఒలవుగళు, సాహిత్య భండార, హుబ్బళ్ళి, 1978.
8. నాయక్ జి.ఎచ్., కన్నడ సణ్ణకథెగళు, నేషనల్ బుక్ ట్రస్ట్, ఢిల్లీ,1970.
9. బసవరాజ సాదర- 20 నె శతమాన కన్నడ సాహిత్య ఘట్టగళు, కర్ణాటక విద్యావర్ధక సంఘ, ధారవాడ.
10. పురుషోత్తమ బిళిమలె- దళిత-బండాయ సాహిత్య, కర్ణాటక సాహిత్య అకాడమి, బెంగళూరు,1990.
11. రా.య.ధారవాడకర్ణ్ -హొసగన్నడ సాహిత్యద ఉదయకాల, కర్ణాటక విశ్వవిద్యాలయ, ధారవాడ, 1975.
12. రాఘవేంద్రరావ్ ఎచ్.ఎస్- ప్రగతిశీలతె, కర్ణాటక సాహిత్య అకాడమి, బెంగళూరు, 1990.

13. శాంతినాథ దేసాయి - నవ్య సాహిత్య దర్శన, పరిసర సాహిత్య ప్రకాశన, శివమొగ్గ, 1990.

14. శివరుద్రప్ప జి.ఎస్- విమర్శెయ పూర్వ-పశ్చిమ, సాహిత్య భండార, బెంగళూరు, 1977.

15. శేషగిరిరావు ఎల్.ఎస్- హొసగన్నడ సాహిత్య చరిత్రె, అంకిత పుస్తక, బెంగళూరు. 1999.

16. సిద్రామ కారణిక, దలిత-బండాయ కథాసాహిత్యదల్లి సామాజిక ప్రజ్ఞే, జ్యోతి ప్రకాశన, మైసూరు, 2010.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కళింగాంధ్ర గేయకథ 'పందిరి పాట'

- కూన వెంకటరమణకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్), సాహిత్యపీఠం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, రాజమండ్రి.

ఉపోద్ఘాతం :

భారతీయ సాహిత్యంలో ముఖ్యంగా ఆంధ్ర సాహిత్యంలో జానపద సాహిత్యం అపారమైనది. లెక్క లేనంత మౌఖిక సాహిత్యం ఉన్న ఈ జానపద సాహిత్యంలో కథలు, గేయాలు, గేయకథలు, వీరగాథలు, పొడుపుకథలు, సామెతలు వంటివి అనేకం కనిపిస్తున్నాయి. జానపద సాహిత్యంలో ఎంతో పరిశోధన జరిగినప్పటికీ ఇంకా జరగాల్సిన ఆవశ్యకత ఉంది. దీనికి కారణం రోజు రోజుకీ పెరుగుతున్న సాహిత్య సేకరణ. జానపద సాహిత్యంలో ప్రధానంగా చెప్పుకునే ప్రక్రియ గేయ ప్రక్రియ అయినప్పటికీ గేయకథలు కూడా ఎంతో ప్రాచుర్యంపొందాయి. వీటిపై కూడా విశేష కృషి చేసిన జానపద పరిశోధకులు ఆంధ్ర దేశంలో ఉన్నారు.

గేయకథలు - పరిచయం :

రాగతాళ యుక్తంగా సాగే కథాకథనాన్ని కథాగానంగా వ్యవహరిస్తారు. జానపద గేయకథలను ఆంగ్లంలో Ballads అంటారు. జానపద గేయ కథల్లో వీరరసం ప్రధానంగా ఉంటుంది. జానపద గేయకథలకు ప్రత్యేకమైన లక్షణాలు ఉంటాయి. 1. కథాఖ్యానంతో ఉండటం 2. పాటరూపంలో ఉండటం 3. ఒక ముఖ్య సంఘటన మీద కేంద్రీకృతమై ఉండటం లాంటి ప్రధాన లక్షణాలు. జానపద గేయకథలు 1. శృంగార రస జానపద గేయకథలు 2. కరుణరస జానపద గేయకథలు 3. అద్భుత రస జానపద గేయకథలు 4. హాస్యరస జానపద గేయకథలు అనే విభాగాలుగా ఉన్నాయి. వీటిలో గేయంతో పాటుగా కథ కలిసి ఉండటం వల్ల ఎక్కువ ప్రజాదరణ పొందాయి. దానితోపాటు వీటివల్ల ఆయా కాలం నాటి సాంఘిక పరిస్థితులు తెలుసుకునే వీలుంది. ఈ కోణంలో వీటిపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఇలాంటి సందర్భంలో నేను సేకరించిన పందిరిపాట అనే గేయకథా కళారూపంను పరిశీలించదలచి ఈ వ్యాసం రాస్తున్నాను.

పందిరిపాట :

పందిరి వేసి పందిరిలో పాడే పాట కాబట్టి దీనికి పందిరిపాటగా పేరొచ్చింది. పందిరి పాటనే దశావతార పదం అంటారు. గంగా వివాహం ధర్మాంగద చరిత్ర కాటమరాజు కథ, శశిరేఖ పరిణయం, త్రైలోక్య సుందరీ మొదలగునవి ఒకే ఒక్కడు రాగయుక్తంగా ఆ... ఆ... అంటూ పాడుతూ వచనం, గానం కలగలిపి వివరంగా చెప్పే నైపుణ్యం కథకుడి సొంతం. కళాకారులు ప్రదర్శనకు ముగ్గురు, వాయిద్య సహకారం ఒకరు, మొత్తం నలుగురు ఉంటారు. ఒకరు ముందుపాట పాడగా ఇద్దరు వంతలుగా వంతపాట పాడుతారు. ఒకరు డొలక్ దరువు అందిస్తారు. మధ్యలో సందర్భాన్ని బట్టి హాస్యం ఉంటుంది.

కథను మూడు, నాలుగు గంటలు పాడతారు. కొన్ని పాటలు రోజులు తరబడి పాడేవారు. కళింగాంధ్ర ప్రాంతంలో పందిరిపాట శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ఉంది. సంక్రాంతి నుండి మే నెల వరకు ఆటకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. ప్రదర్శనలు పండుగలకు, దేవుని సంబరాలకు గౌరీ పౌర్ణమి, శ్రీరామనవమి, శివరాత్రి మొదలగు పండుగలకు ఇస్తారు. ఒక్కొక్క ప్రదర్శనకు నాలుగు- ఐదు వేలు రూపాయలు వరకు వసూలు చేస్తారు. పాట రాగయుక్తంగా డోలక్ దరువులతో నాట్యం, కథ ఇంపుగా ఉంటుంది.

ప్రదర్శన విధానం :

ముగ్గురు కళాకారులు వేషధారణ ప్రధాన గాయకురాలు చీర, రవిక ధరించి, జడ వేసుకొని నుదుట బొట్టు

మెడలో పూలదండ ధరించి పందిరి మధ్యలో నిలబడి ఉంటుంది. అటూ, ఇటూ ఇద్దరు వంతలు ఉంటారు. వీరిది కూడా సామాన్యమైన వేషధారణే వంతలు ఇద్దరు తాళాలు వాయిస్తూ వంత పాడతారు.

కళాకారులు ముందుగా గణపతి ప్రార్థనతో ప్రారంభించి తరువాత ప్రేక్షకులు కోరుకున్న కథ చెప్తారు.

శశిరేఖాపరిణయం పదము (పాట) :

చంద్రవంశము నందు జనియించె
చండ విక్రముడైన పాండు భూవిభుడు
అతనికి ధర్మ భీమార్జునులు నకులసహదేవులను
వారు సత్పుత్రులొప్ప- అందులో అర్జుండు
బలరాము ననుగు సోదరి సుభద్రను పెండ్లియాడె
ఆ వధూ వరులకు అభిమన్యుడుదయించె.
వాని చక్కదనంబు వర్ణింతు వినుడీ...
ఈ రేడు లోకముల యెంచి చూచినగాని
వానితో సరియైన వారెందు లేరు.
మరికొన్ని దినములకు మాయాజూదంబాడి
వన వాసములకు పోయిరి పాండుసుతులు
అర్జునుని యిల్లాలు యగు సుభద్రాదేవి
పుత్రుడు తానుతన పుట్టింటనుండె
అంతట బలరామకాంతయగు రేవతికి
సుదతు లానందింప చూలేరు పడెను
మంద యానకు నవ మాసంబులును నిండె.
శుభ దినంబున నొక్క సుందరిని కనియె
బంగారు బొమ్మాయో పగడంపు తీగాయో
వనజాస నుండైన వర్ణింపలేడు.
పుత్రికా రత్నంబు పుట్టెనని బలరాము
అతిమోదమున పురోహితులను పిలిపించి
శశిరేఖయని పేరు పెట్టినా యలివేణి కపుడు
బాలకను చూచి అవనిలో జనులెల్ల
అభిమన్యునకు భార్యయగుననీ జెప్పుకొనుచుండె
ముద్దులాడుచు నుండె హద్దు లేకుండ
ఉగ్గుపాలును బోసి ఉయ్యాలలో వేసి
భామలూపుచు జోల బాడిరీ గతిని
జోకాంచనపు బొమ్మ జోకల్ప పూరెమ్మ
జోతిల పునాప జోపుష్ప పూస...
పూబోణి అభివృద్ధి బొందుచు నుండె
చెయ్యాత జేసుకుని చెలియ లేవగ నేర్చె
జిలిబిలి పలుకలు పలుకంగ నేర్చె తనయూడు
బాలలతో తగనాటి లాడుచును
బొమ్మల పెండ్లిండ్లు సాగసుకావించె
బలరాము డొకనాడు బాలికామణిజూచి
చదువు జెప్పింతునని మదిలోనదలచి
తనకు మేనల్లుడై దనుదు అభిమన్యుని
కూతురుతో తగకూర్చి చదువ వేసే
అది మొదలుకొని వారు అన్యోన్యముగ నుండె...

కథ :

చంద్రవంశము అందు పాండురాజు జన్మించాడు. అతనికి ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు అనే పుత్రులు కలిగిరి. అందులో అర్జునుడు బలరామ సోదరి సుభద్రను పెండ్లాడెను. వీరికి అభిమన్యుడు పుట్టాడు. కొంతకాలం తర్వాత పాండవులు కౌరవులు జూదం ఆడి ఆ మాయాజూదంలో ఓడి పాండవులు వనవాసములకు వెళ్ళిరి. బలరాముని భార్య రేవతికి బంగారు బొమ్మవంటి సుందరి పుట్టెను. ఆ అలివేణికి శశిరేఖ అని పేరు పెట్టారు. బాలికను చూసిన వారు ఈమె అభిమన్యునకు భార్య అవుతుందని చెప్పుకొని నారు. తరువాత బలరామ కూతురు శశిరేఖ మేనల్లుడైన అభిమన్యులను చదువుకి పంపెను, అప్పటి నుండి వీరు అన్యోన్యంగా ఉన్నారు. బలరామ రేవతి కుమార్తె శశిరేఖను అర్జునుడు సుభద్రల కుమారుడు అభిమన్యునకు పెళ్ళి చేస్తామని చిన్నప్పుడు అనుకోవడం, తరువాత ధనముగల దుర్యోధన కుమారుడు లక్ష్మణ కుమారునకు శశిరేఖతో కౌరవ పెద్దలు పెళ్లి నిశ్చయించడం.

ద్వారకలో సుభద్ర ఈ వార్త విని చిన్నబోయి, బల రాముని వద్దకు వెళ్లి అడుగగా నిన్ను అర్జునికి ఇచ్చి ఏమి

అనుభవించాము. మరల నా పుత్రికను ఎలా ఇస్తాను, పెళ్లి నిశ్చయమైంది వెళ్లిపోమనెను. తరువాత సుభద్ర కృష్ణుని సన్నిధికి వెళ్లి మేనరికం తప్పించడం ధర్మమా అని అడుగగా నాకు తెలియదు తన కూతురు తన ఇష్టము, చెల్లెలా నా వల్ల ఏమవుతుంది. అనగా విచారముతో తన ఇంటికి చేరేను. తరువాత సుభద్ర ఈ విషయం అభిమన్యునికి చెప్పగా అభిమన్యుడు కోపముతో సుభద్రాభిమన్యులు అరణ్యమునకు వెళ్లడం. ఘటోత్కజుని పరిచయం, ఘటోత్కజుడు తన మయాచే శశిరేఖను అడవికిగొని పోవడం.

ఘటోత్కజుడు మాయా శశిరేఖగా బలరామ అంత:పురములో ఉండటం. దుర్యోధనాదులు పెండ్లికి తరలిరావడం మాయా శశిరేఖకు మంగళస్నానము చేయించి అలంకరించడం. మాయా శశిరేఖగా ఉన్న ఘటోత్కజుడు వికృత రూపం చూపి లక్ష్మణ కుమారుని భయపెట్టడం, కౌరవులను హస్తినాపురానికి తరుముట, దుర్మార్గులైన దుర్యోధనాదులకు బుద్ధి చెప్పితివి అని ఘటోత్కజుని శ్రీకృష్ణుడు మెచ్చుకోవడం. తరువాత బలరామకృష్ణులు వెళ్లి శశిరేఖాభిమన్యులను తోడ్కొని వచ్చి గొప్పగా పెళ్లి చేయడం. అనే కథను గేయ రూపంగా పందిరి పాటగా పాడతారు.

పందిరిపాట - ప్రపంచీకరణ ప్రభావం :

పందిరిపాటను వెనుకటి కాలంలో మగవారే పాడేవారు. నేడు స్త్రీ కళాకారులు కూడా పాడుతున్నారు. వీరు పాడే కథలు గంగావివాహం, లక్ష్మణ మూర్ఛ, శశిరేఖ పరిణయం, కాటమరాజు కథ, దశావతారపదం, త్రైలోక్య సుందరి, ధర్మాంగధ చరిత్ర మొదలగునవి పాడతారు.

వీరు పాడిన పాటల్లో ధర్మాంగధ చరిత్ర, శశిరేఖా పరిణయం, లక్ష్మణ మూర్ఛ ఈ మూడు కథలు ఎక్కువగా పాడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో పందిరిపాట కళా ప్రదర్శనలో ఒక్కరే ఉండి కథాగానం చేస్తారు. ఇది హరికథను తలపిస్తుంది. ఇదే పందిరిపాట విజయనగరం జిల్లాలో కళా ప్రదర్శన చూస్తే ఒక స్త్రీ కథాగానం చేయగా ఇద్దరు వంతలు ఉండి బుర్రకథ మాదిరి అడుగులు ముందుకు వెనుకకు వేస్తూ కథాగానం చేస్తారు. ఈ విధంగానైనా గేయకథల్లో మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు వెల్లువలై ప్రవహిస్తున్నాయి. ఇది శుభ దాయకం.

విషయదాతలు :

1. కంబకాయ ఎర్రయ్య (40) సానివాడ (గ్రామం), గార (మండలం) శ్రీకాకుళం (జిల్లా)
2. చిట్టి నాగేశ్వరరావు (35) రజిక, శ్రీకాకుళం (పట్టణం)
3. నారు చిన్నమ్మలు బృందం, విజయనగరం (జిల్లా)

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

డా॥. శాంతి నారాయణ నాలుగు అస్థిత్వాలు నవలికల్లో సామాజిక దృక్పథం

- ఎం. అనంతలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ & పీజి కాలేజ్, హైదరాబాద్.

రచయిత సమాజంలో జరిగే అనేక సంఘటనలనే తన రచనలలో ప్రతిబింబింప చేస్తాడు. అదే 'వెట్టికివెట్టి' నవలికలో దళితులపై అగ్రవర్ణాల వారి అరాచకత్వము, చులకన భావంతో చూడడం నేటికీ కొన్ని ప్రాంతాలలో ఏ విధంగా కొనసాగుతుందో తెలియజేయడం జరిగింది. వారిని అణచడానికి చేసే కుట్రలను తెలుపుతుంది. దళితులు ఊరు వదిలి వెళదామనుకున్న వెళ్లలేకపోవడం అనేది ఆ ఊరి మీద వారికున్న మమకారాన్ని తెలియ జేస్తుంది. మొలకల పున్నమి అనేది ఒక పండుగ వాతా వరణాన్ని చూపించినప్పటికి తదుపరి ఆచారం పేరుతో జరిగే దళితుల వేలంపాట అనేది అనంతపురం వంటి ప్రాంతాల్లో జరిగే అరాచకత్వాన్ని తెలియజేస్తుంది. గంగమ్మను ప్రసిడెంటును చేయడం,చదువురానిహో ఆమెతో కావలసిన చోట్ల వేలిముద్రలు వేయించుకోవడం, ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించడం ఈ విధంగా గ్రామ ప్రజల అమాయకత్వము, నిరక్షరాస్యత, అసహాయతలను రామిరెడ్డి లాంటి పెత్తందారులు నేటికి ఏ విధంగా వారికి లాభదాయకంగా మార్చుకుంటున్నారో ఈ కథ ద్వారా తెలుసుకుంటాము. ఇవన్నీ చూస్తూ టీచరైన ఓబిలేసు సహించలేకపోతాడు. కానీ రామిరెడ్డి బలాన్ని తెలుసుకుని అతడిని ఏమిచేయలేని తన అసహాయతకు సిగ్గుపడతాడు. సహనంతో సరైన సమయం కోసం ఎదురు చూస్తాడు. తనకు సహాయం చేయడానికి వచ్చిన అధికారి బదిలికావడంతో ఎంతో నిరుత్సాహ పడతాడు. నారప్ప, తిమ్మప్పలకు భైరాగి గతం గురించిన రహస్యాన్ని, జరిగిన అన్యాయాన్ని తెలిపి రామిరెడ్డి అరాచకత్వంను వారు తెలుసుకునేలా చేస్తాడు. భైరాగి కూడా రామిరెడ్డి వలన నష్టపోయిన వాడు కాబట్టే ఆయన పాడిన పాటలో ఆవేదన కనిపిస్తుంది. సరోజ రామిరెడ్డి కూతురు అయినప్పటికీ తండ్రికి పూర్తి వ్యతిరేక భావాలు కలిగినది. తండ్రిని మార్చాలి అనుకోవడం, తన మేనత్త వారి కుటుంబానికి దూరమవడం తెలుసుకొని బాధపడటం వంటివి ఆమెకు కుటుంబం పై గల ఆప్యాయతను తెలియజేస్తుంది.నాగేంద్ర తన అక్క నాగమ్మ పెళ్లి కోసం చదువు ఆపి రామిరెడ్డి దగ్గర కూలి పనికి ఒప్పుకోవడం అనేది ఆ పాట దళితుల్లో కొంత చలనం తీసుకొస్తుంది. తనకు కుటుంబం పై గల బాధ్యతని తెలియజేస్తుంది. ఓబిలేసు సహాయంతో పరీక్షలు రాయడం ద్వారా నాగేంద్ర ఎంత పట్టుదల కలవాడో తెలుస్తుంది. ఒక దళితుడు తన కూతురితో సమానంగా చదువుకోవడం ఎదగడం సహించలేక కుట్రపన్ని కూలికి కుదుర్చుకున్నాడు.నాగేంద్రను ఎన్నో బాధలు పెట్టాడు. దీన్నిబట్టి దళితుల ఎదుగుదల అగ్ర వర్ణాల వారిలో కొంత ఆవేదన కలిగిస్తోందని తెలుస్తుంది. సరోజకు ధనవంతురాలు అనే గర్వం ఏ మాత్రం లేకుండా నాగేంద్రకు సహాయంగా,అండగా నిలుస్తుంది. సరోజ తండ్రిలో మార్పుకోసం,ఊరు మేలు కోసం తనపై వేసిన నిందను భరిస్తుంది. తరువాత అది నిజం కాదని నిరూపిస్తుంది. చివరికిహో ఓబిలేసు,నాగేంద్ర,నారప్ప, తిమ్మప్ప, సరోజ, భవాని, ఇన్స్పెక్టర్, కలెక్టర్ కొంతమంది అధికారుల సహాయంతో ఆ గ్రామ దళితులను రామిరెడ్డి, రంగయ్య మొదలైనవారి నుండి విముక్తిని కలిగించారు. మొలకల పున్నమి నాటి వేలంపాట అనే ఆచారాన్ని అంతమొందించారు. గ్రామీణ వాతావరణాన్నితెలుపుతూ,

అనంతపురం మాండలిక పదాలను రచయిత మనకందించారు.చివరికి రామిరెడ్డి తనకు 10 ఎకరాల భూమి ఉంచుకొని మిగిలింది పుల్లన్న వంశస్తులకు ఇవ్వడం అనేది ఆశ్చర్యం కలిగించినా అది తనను రక్షించుకునే ప్రయత్నంగా తోస్తుంది.అక్కడ ఉండలేక ఊరు వదిలి వెళ్లిపోవడం, తన చెల్లెల్ని సరిగ్గా ఆదరించకపోవడం వంటివి గమనిస్తే అతడు పూర్తిగా మారలేదని అర్థమవుతుంది. తరతరాలుగా వారి రక్తంలో ఈ తత్వం జీర్ణించుకుపోయింది. ఒక్కసారిగా వారిలో మార్పు సాధ్యం కాదు కదా!

రెండవ నవలిక 'కంచం మీద కట్టడి'లో మోహన్ ఉపాధిని కోల్పోయి తన గ్రామ ప్రజలను గురించి బాగా ఆలోచించి వారికి మేలు చేయాలని "సిరివరం మీట్ మార్కెట్"ను ఏర్పాటు చేసి అది దినదినాభివృద్ధి చెందడం, మంచి పేరు రావడం వలన దానికి కమిటీని ఏర్పాటు చేసి అందులో ఆ గ్రామ ప్రజలను సభ్యులుగా, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహకులుగా నియమించుకొని మోహన్ చైర్మన్ గా వ్యవహరించడం గమనిస్తే మోహన్ అందరిని భాగస్వాములు చేయదలచాడని అర్థమవుతుంది. కులమత భేదాలు లేకుండా అందరిని సమానంగా చూడడానికి గొప్ప హృదయం కావాలి. కమిటీ ద్వారా పాఠశాల, కళాశాల, హాస్టల్ ను నడిపించాడు. ఖర్చులు పెరగడం వల్ల కళాశాలను ప్రభుత్వానికి అప్పగించినా దానిపై హక్కులు మాత్రము మార్కెట్ కు ఉండేలా జాగ్రత్త పడడం ద్వారా మోహన్ ముందుచూపు కలగిన తెలివైనవాడని తెలుస్తుంది. విద్యార్థులు, గ్రామ ప్రజలు సొసైటీ పై భక్తి గౌరవాన్ని పెంచుకున్నారు. సొసైటీ ద్వారా గ్రామ ప్రజలకు మేలు కలిగే అనేక పనులు చేస్తాడు. ఆ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న తపనే అతన్ని గ్రామ సర్పంచ్ ను చేసిందని చెప్పవచ్చు. అతని భార్య సుశీల సొసైటీ సభ్యురాలు, అనుకూలవతి. అతనికి చేదోడు వాదోడుగా ఉంటుంది. తన దగ్గర పనిచేసే శ్రీనాథ్, హిమబిందు, తన స్నేహితురాలు, బ్రాహ్మణ యువతి అయిన వనజాక్షి పిల్లలని, ఆమెకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకుని చాలా కుమిలిపోయింది. వనజాక్షి అందమే ఆమెకు శాపంగా మారిందని భావించింది. రాజకీయ పార్టీ అండతో మదమెక్కిన ఆలయం ధర్మకర్త పదవిని భ్రష్టు పట్టించిన రమేష్ చౌదరి వనజాక్షి పై అత్యాచారం జరిపాడు. అది తట్టుకోలేక వనజాక్షి, ఆమె తండ్రి, భర్త ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారని తెలుసుకుని సుశీల ఎంతో ఆవేదన చెందింది. మోహన్ కు తనకు వివాహం జరిపి ఇంత చక్కని జీవితాన్ని అందించిన సుబ్బా శాస్త్రి కుటుంబానికి మేలు చేయాలని ఆ పిల్లలని అనాథలు కాకుండా చేరదీసి పెంచింది. వారి కోసమే భర్తతో చెప్పి హాస్టల్ ను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తిత్వం కలిగినది సుశీల.శ్రీనాథ్, హిమబిందులు కూడా ఆదర్శ దంపతులైన సుశీల,మోహన్ లను తల్లిదండ్రులుగాభావించి వారిపై, ఆ సొసైటీపై మమకారాన్ని పెంచుకున్నారు. చదువుకుని వారి పేరు నిలబెట్టారు.శ్రీనాథ్ కు ఫస్ట్ ర్యాంక్ రావడం, క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందడం, అతనిని సన్మానించడం మోహన్ దంపతులకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. దీని ద్వారా మనస్ఫూర్తిగా అందించిన సహాయం ఎంత తృప్తినిస్తుందో తెలుస్తుంది. మోహన్ తన పిల్లలను పై చదువులకు దూరప్రాంతాలకు పంపాడు. శ్రీనాథ్‌ను కూడా పంపా లనుకుంటే వారిని ఒంటరిగా వదిలి వెళ్లనని తన భవిష్యత్తును కూడా కాదని వారికి తోడుగా అక్కడే ఉంటానని వారిని ఒప్పించాడు. దీనిని బట్టి వారిపై అతనికి ఎంత మమకారం, బాధ్యత ఉన్నాయో తెలుస్తుంది. మోహన్ లేని సమయంలో మార్కెట్ పై దాడి జరిగినప్పుడు శ్రీనాథ్ ఎక్కువ నష్టం జరగకుండా గ్రామ ప్రజల సహాయంతో కాషాయ వస్త్రాలు ధరించిన వారిని దాడి చేయకుండా తరిమికొట్టడం ద్వారా ముందు చూపు కలవాడని తెలుస్తుంది. బ్రాహ్మణుడైన శ్రీనాథ్ చేత గోవధ గురించి పురాణ సంబంధ విషయాలను ప్రత్యేకంగా చెప్పించడం విశేషంగా అనిపిస్తుంది.

మోహన్‌కు కమిటీకి ప్రతికూలంగా మారిన శర్మ, శ్రీ అనే లెక్చరర్ని అధికారుల సహాయంతో బదిలీ చేయించి మంచి వారిని నియమించుకున్నాడు. ఆ గ్రామ ప్రజలు కుల మత భేదాలు లేక ఐక్యమత్యంతో గ్రామ సమస్యలను తీర్చుకోవడానికి ముందుకు రావడం,ఒకే మాటపై నిలబడడం,మోహన్ పై భక్తి,గౌరవం కలిగి ఉండడం వంటివి చూస్తుంటే నిజంగా ఆ గ్రామ ప్రజలు ఎంతో ఆదర్శవంతులుగా అనిపిస్తారు. అంతేకాకుండా మోహన్ కూడా ఎంతో ఆదర్శవంతుడని ఇలాంటివారు నేటి కాలంలో ఉంటారా? ఉంటే ఈ విధంగా అందరూ కలిసి మెలిసి కృషి చేస్తే గ్రామ సమస్యలన్నీ తీరి 'సిరివరం మీట్ మార్కెట్' లా కళకళలాడుతుందనిపిస్తుంది.

మూడవ నవలిక 'నూర్జహాన్'రాయలసీమ ప్రాంతంలో కరువు కాటకాలు గురించి తెలుపుతూనే రాజకీయ పార్టీల ప్రభావం కుటుంబాలపై, జీవితాలపై పడి ఏ విధంగా నాశనం చేస్తాయో తెలిపాడు రచయిత. ముఖ్యంగా స్త్రీల అసహాయతను అదునుగా చేసుకొని ఏ విధంగా తమ కోరికలు తీర్చుకుంటారో ఈ కథ తెలుపుతుంది.నూర్జహాన్ అందం ఆమెకు శాపం కావడం దురదృష్టకరము. బ్యూటీ పార్లర్‌కు వెళ్లి తమ అందానికి మెరుగులు దిద్దుకుని మరింత అందంగా కనపడాలి అనుకునే స్త్రీలను ఈ కథ ఆలోచింపజేస్తుంది. నూర్జహాన్ తల్లిదండ్రులు ముస్లింహో మతానికి చెందినప్పటికీ ఆ ప్రాంతంలో హిందువులతో కలసి మెలసి వారు హిందువులే అనే విధంగా మసులుకునే వారు అనడంలో ఆ ప్రాంతంలో ముస్లింలు, హిందువులు ఏ విధంగా కలిసి మెలిసి జీవించేవారో తెలుస్తుంది.తండ్రి వాత్సల్యంతో ,భర్త ప్రేమతో, అత్తమామల ఆదరణతో ఎంతో సంతోషంగా కాలం గడుపుతున్న నూర్జహాన్ ను విధి ఒక్కసారిగా కారు ప్రమాదంలో కాటేసింది. తన జీవితం తారుమారైంది. సయ్యద్, అక్బర్ లు మంచి మిత్రులు. సయ్యద్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో మంచి గౌరవ మర్యాదలు కలిగిన వాడు. రాజకీయ పార్టీల విషయంలో అందరినీ ఒక్కత్రాటిపై నిలపగలిగే సత్తా గల వాడు అయిన సయ్యద్ నూర్జహాన్ తండ్రి. అందువలననే గౌరవం, పలుకుబడి కలిగి ఉండటం వల్లనే నూర్జహాన్‌ను వివాహం చేసుకోవడానికి చాలామంది గొప్ప వారు క్యూ కట్టి బతిమిలాడేవారు. పైగా ఆమె చాలా అందగత్తె. కానీ వారిని కాదని తన స్నేహితుడి కొడుకు అన్వర్‌ను తన మతం కాకపోయినా ఇచ్చి వివాహం చేశాడు. దీన్నిబట్టి వారి స్నేహం ఎంత గొప్పదో తెలుస్తుంది. వీరి వివాహం మతపెద్దలకు ఇష్టం లేదు.వారి నుండి, రాజకీయ పార్టీల ఒత్తిడి కారణంగా వారు ఆర్థికంగా చాలా నష్టపోయారు.అయిన వారు వారి స్నేహాన్ని వీడలేదు.కానీ చివరకు రోడ్డు ప్రమాదంలో నూర్జహాన్ కు అండగా ఉన్న తండ్రి, తల్లి, అత్తమామలు చని పోయారు. తన భర్తను బతికించుకోవడం కోసం ఉన్న ఆస్తిని అమ్మి కాపాడుకుంది. తన భర్తను కొడుకుని దక్కించుకుంది. తర్వాత ఎంత చెప్పినా వినకుండా అన్వర్ రాజకీయ పార్టీలలో తిరగడం తరువాత ఎలక్షన్స్ లోహో నిలబడడం, ఓడిపోవడం బ్రాందీ షాపు ద్వారా సంపాదించినదంతా పోగొట్టుకుని అప్పులపాలు కావడం జరిగింది.ఆఖరికి రాజకీయ గొడవల్లో అన్వర్ చనిపోవడం, కొడుకుహో కుంటివాడు కావడం, నూర్జహాన్ ను మరింత కుంగదీసింది. ఇలాంటిదేదో జరుగుతుందనే కాబోలు అన్వర్ ఉండగానే కొడుకు వివాహం జరిపించింది. దీన్ని బట్టి ఆమె ముందు చూపుగలదని తెలుస్తుంది. ఆ కోడలు కూడా ఆమె లాగా చాలా అందగత్తె.తనకు తగిన కోడలని మురిసి పోయింది కానీ ముందు వచ్చే ప్రమాదాన్ని పసిగట్టి లేకపోయింది. ఆ వివాహ వేడుకలోనే అన్వర్ స్నేహితులు నూర్జహాన్ అందాన్ని చూసి స్నేహితుడి భార్య అనే విషయాన్ని మరచి ఆమెపై కన్నేసారు. తన కష్టాలు మరింత పెరిగాయి. తన కొడుకు, కోడలిని బతికించడం కోసం ఇంట్లో సారాయి తయారు చేసి అమ్మడం మొదలు పెట్టింది. ఏ పరిస్థితి నుండి ఆమె ఈ పరిస్థితికి వచ్చిందో తలచుకుంటే బాధ కలుగుతుంది. కానీ అన్వర్ స్నేహితులకు ఇదే అవకాశంగా దొరికింది. ఆమెకు మేలు

చేస్తున్నట్లు నటించి ఆమెను కేసులో ఇరికించి చివరకు ఆమెను లొంగదీసుకుంటారు. వీరితో ఇన్స్పెక్టర్ కూడా జతకలుస్తాడు. వీరందరి కోరికలు తీర్చకపోతే ముందు ముందు తన వ్యాపారం సజావుగా సాగనివ్వరని తన కొడుకు, కోడలు బతుకు ఏమవుతుందోనని భయ పడింది. అంతటితో వారి దాహం తీరక తన కోడలిపై ఆశ పడడం అందుకుగాను ఆమెకు లేడీస్ కార్నర్ షాపును ఎరగా చూపడం నూర్జహాన్ భరించలేక పోయింది. ఎలాగైనా సరే తన కోడలిని కాపాడుకోవాలని ఆమె బలైపోయింది. ఏ స్త్రీ చేయని త్యాగం చేసింది. ఈ రోజుల్లో ఇలాంటి అత్తలుంటారా! అనే విధంగా ఒక తల్లిలా తన కోడలిని కాపాడుతుంది. ఆ మృగాల చేతిలో పడకుండా వారిని దూరంగా ఉంచి రక్షించుకుంది.

నాలుగవ నవలిక 'రక్షక తడులు'లో కూడా రాయల సీమ ప్రాంతంలో రాయలసీమ ప్రాంతంలో కరువు కాటకాలతో ప్రజలు ఏవిధంగా అల్లాడి పోతారో రచయిత కళ్ళకు కట్టినట్లు చూపించాడు. ప్రజలు తమ పంటల తడి కోసం ఏ విధంగా ఎదురుచూస్తారు మనం గమనించ వచ్చు. సుజాత చాలా తెలివిగల చదువుకున్న అందమైన యువతి అని తెలుస్తుంది. చాలా చురుకైనది. తల్లి తండ్రి రమ్మన్న పట్టణం పోక పోవడాన్ని బట్టి ఆమెకు ఆ పల్లె అన్నా, అత్తమామలన్నా, కార్తీకన్నా, చాలా ఇష్టమని తెలుస్తుంది. అందుకోసం పట్టణానికి తల్లిదండ్రులకు దూరమైంది. చిన్నప్పటినుండి తనను అత్త, మామలే పెంచడం, తనని కోడలిగా చేసుకోవడం అనేది విశేషంగా అనిపిస్తుంది. కార్తీక్ ని కొన్ని కష్టాలను ఎదురుకోవలసి వచ్చింది. అందులో వర్షాలు లేక కొద్దిరోజుల్లో పంట చేతికొస్తుందని తమ కష్టాలు తీరిపోతాయనుకున్న సమయంలో నీళ్ల లేక పంట ఎండి పోతుండడం చూసి భరించలేక పోతుంది. సుజాత ఊరి వారికి ఎంతో మేలు జరిగే పనులు అంటే తాగునీరు సౌకర్యం కల్పించడం, డ్రిప్పు సేద్యం గురించి ప్రచారంహో చేసి దాన్ని అమలు చేయించడం మొదలైనవి చేయడం వలన ఆ గ్రామ ప్రజలు ఆమెను అభిమానిస్తున్నారని తెలుస్తుంది. తన మామ గారి అనుమతితో 30 లక్షలు లు ఖర్చు చేసి ఇళ్ల రీమోడలింగ్ చేయించిందని దాన్ని చూసి గొప్పగా ఉందని అందరూ అంటుంటే నాగిరెడ్డి కూడా తన ఇంటిని కూడా అలాగే చేయించడంను బట్టి గొప్ప కు అధిక ఖర్చు చేసి కొంత కష్టాన్ని తానే కొనితెచ్చుకున్నట్ల యిందని ఆ డబ్బుతో ఇప్పటి కొన్ని అవసరాలు తీరేవి అని భావించింది. ఆ డబ్బుతో ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుగా ఉండేదని వాళ్లు సుమోను అమ్మడం, స్కూటర్ ను రిపేర్ కూడా చేయించ లేని పరిస్థితి ఉండకపోయేదని అనిపిస్తుంది. సుజాత తెలివైంది. అందుకే తాను తప్పు చేశానని పశ్చాత్తాప పడుతుంది. అయినా పంట చేతికి వస్తే ఇది పెద్ద లెక్క కాదని తనని తాను సమర్థించు కుంది. రాజకీయ ప్రభావం రైతులపై కూడా పడి వారి జీవితాలతో ఆడుకుంటుందని ఈ కథ ద్వారా తెలుస్తుంది. రాజకీయ పార్టీలు కారణంగా హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా నీళ్లు తమ పొలాలకు అందట్లేదని, అడ్డుపడుతున్నాయని రైతులు విచారిస్తున్నారని తెలుస్తోంది.సుజాత తను చదువుకున్నవి, తన తెలివితేటలను గ్రామ ప్రజల మేలుకోసం ఉ పయోగించడం ద్వారా సుజాత ఒక అభ్యుదయ భావాలు గల యువతిలా కనిపిస్తుంది. వారి సమస్యలను తీర్చడానికి నిత్యం ప్రయత్నిస్తుంది. ఈ వ్యవసాయం వలన ప్రయోజనం లేదు పొలం అమ్ముదా మని విసిగిపోయిన కార్తీక్ తండ్రికి సలహా ఇవ్వగా తండ్రి రామనాయుడు ఒప్పుకోలేదు. చలపతి, దస్తగిరి దంపతులు తమకు అన్యాయం చేయవద్దని బతిమి లాడడం సుజాతను బాగా బాధ పెట్టాయి.ఎవరికీ సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో పడ్డది సుజాత. దస్తగిరి తన కూతురు పెళ్లి ఈ పంట పై ఆధారపడిందని, ఎంతో అప్పు చేశామని ఈ పంట మీద ఎన్నో ఆశలు పెట్టు కున్నామని చెప్పిన మాటలు తన మనసును బాధించ సాగాయి. కొత్త బోరు వేసినా ప్రయోజనం లేకపోవడంతో

సుజాత అయోమయంలో పడింది. కోనప్ప సలహా మేరకు భర్త, మామగారి అంగీకారంతో నాగిరెడ్డి ఇంటికి తమ పొలానికి నీటి తడులు ఇమ్మని అడగడానికి వెళ్ళింది. కానీ అక్కడి నుండి ఇంటికి వచ్చిన సుజాత పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తన కుటుంబం గురించి, చలపతి, దస్తగిరి దంపతులు ప్రాధేయపడడం మొదలైన విషయాలు గుర్తుకు వచ్చాయి. వారి సంతోషం కోసం ఏ స్త్రీ చెయ్య కూడని త్యాగం చేసింది. తనను బలి చేసుకుంది. అంత తెలివైన అమ్మాయి, ధైర్యవంతురాలు, ఊరి సమస్యలు తీర్చి అందరి మెప్పు పొందిన సుజాత ఈ విధంగా ఒక పెద్ద మనిషి లా కనిపించే పశువు కోరిక తీర్చడానికి ఏ విధంగా ఒప్పుకుందో అని ఆశ్చర్యమేస్తుంది. కొన్ని క్లిష్ట పరిస్థితులు ఎంతటి వారినైనా ఈ విధంగా బలి తీసుకుంటాయని అర్థమైంది.సుజాత చాలా తెలివైన అమ్మాయి.కాబట్టి నాగిరెడ్డి అడిగినదానికి ఒప్పుకోకుండా అతనికి తగిన విధంగా బుద్ధి చెప్పి ఉంటే బాగుండేది. తన తెలివితేటలు తన మానాన్ని కాపాడుకోవడానికి ఉపయోగించి ఉంటే బాగుండనిపించింది. సుజాత అసహాయతను అవకాశంగా తీసుకొని తన కోరిక తీర్చుకున్నాడు. తాను నేర్చుకున్న బ్రహ్మ కపాల ఆసనంతో ప్రాణాలు తీసుకోవడం, దానికి కారణం చేతిలో రాయడం, దాన్ని తుడిచి భర్త తన గౌరవాన్ని నిలపడం విశేషంగా అనిపిస్తుంది.

ముగింపు :

ఈ విధంగా ఈ నాలుగు కథలలో స్త్రీలను అసహాయులను చేసి తమ కోరికలు తీర్చుకున్నారు. స్త్రీలలో నేటికీ ఉన్నటువంటి అస్తిత్వం ,అసహాయతల వలన కలిగిన నష్టాలను ఒక్కొక్క కోణంలో బాగా తెలియజేశాడు రచయిత. నేటికీ గంగమ్మ, వనజాక్షి, నూర్జహాన్, సుజాత లాంటివారు బలి అవుతూనే ఉన్నారు. ఈ పురుషాధిక్య సమాజంలో నేటికీ ఈ విధంగా అనేక మంది స్త్రీలు బలవుతూనే ఉన్నారు. ఈ సమాజం మారనంత వరకు స్త్రీలు బలవుతూనే ఉంటారు.

ఆధార గ్రంథాలు :

1. నాలుగు అస్థిత్వాలు నవలికలు - డా. శాంతినారాయణ.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మహాభారతం – విదురుని పాత్ర పరిశీలన

– డా॥ ఎం.లక్ష్మయ్య, తెలుగు ఉపన్యాసకులు, సిఎస్ఎస్ఆర్ & ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం, కడప జిల్లా.

సత్యవతి, శంతనుల పుత్రులు చిత్రంగదుడు, విచిత్ర వీర్యుడు. చిత్రంగదుడు చిత్రంగదుడనే గంధర్వునితో యుద్ధంలో పాల్గొని అతనిచేతిలో మరణిస్తాడు. హైహ్రత్ర వాహనుడను కాశిరాజు తన కూతుళ్ళకు స్వయం వరం ఏర్పాటు చేస్తాడు. భీష్ముడు కాశీరాజును ఓడించి అతని కూతుళ్ళైన అంబ, అంబిక, అంబాలికలను ఎత్తుకెళ్తాడు. కాని అంబ తన మనసులో సాల్వుడనే రాజున్నాడని చెబుతుంది. అప్పుడు భీష్ముడు ఆమెను సాల్వుని దగ్గరకు పంపుతాడు. అంబిక, అంబాలికలను విచిత్రవీర్యునికిచ్చి పెళ్లి చేస్తాడు. అనతి కాలంలోనే విచిత్రవీర్యుడు మరణిస్తాడు. కురువంశాభివృద్ధి కోసం సత్యవతి అంబిక, అంబాలికలను ఒప్పించి ''దేవర న్యాయం'' ప్రకారం వ్యాసుని దగ్గరకు పంపుతుంది. వ్యాసుడు గడ్డం పెంచి, తెల్లని వస్త్రాలను ధరించాడు. మొదట వ్యాసుని దగ్గరకు అంబిక వెళ్తుంది. వ్యాసున్ని చూసి భయంతో కళ్ళు మూసుకుంటుంది. వారికి పుట్టిన బిడ్డ అంధుడు. అతడే ధృతరాష్ట్రుడు. తర్వాత సత్యవతి అంబాలికను వ్యాసుని దగ్గరకు పంపుతుంది. వ్యాసున్ని చూసి ఆమె ఒనుకు తుంది. అప్పుడు పాండుదేహంతో కుమారుడు పుడతాడు. అతడే పాండురాజు. సత్యవతి మరొకసారి అంబికను వెళ్ళమంటుంది. కాని ఆమె వ్యాసుని దగ్గరకు తన దాసిని పంపుతుంది. దాసి అతనితో సుఖంగా కలిసి వస్తుంది. ఆమెకు ధర్మదేవత అవతారమైన విదురుడు జన్మిస్తాడు. విదురుని గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

విదురుడు కారణజన్ముడని చెప్పవచ్చు. దానికి ఒక కథను చెబుతారు పెద్దలు. పూర్వం మాండవ్యుడనే మహర్షి ఆశ్రమాన్ని నిర్మించుకుని తపస్సు చేస్తుండేవాడు. ఒక రోజు రాజాస్థానంలో ఇద్దరు దొంగలు కొంత ధనాన్ని దొంగలించి మాండవ్యుని ఆశ్రమంలోకి వస్తారు. వారు దొంగలించిన ధనం ఆశ్రమంలో ఒక చోట భూమిలో పాతిపెడతారు. దొంగలను వెంబడిస్తూ రాజు సైనికులు మాండవ్యుని ఆశ్రమం వరకు వస్తారు. దొంగలు కని పించరు. ఆశ్రమంలో ఉన్న మాండవ్యున్ని అడుగుతారు. కాని మహర్షి తనకు తెలియదని చెబుతాడు. భటులు ఆశ్రమం మొత్తం వెతికి దొంగలను పట్టుకుంటారు. దొంగలు దాచిన ధనాన్ని కూడా తీసుకుంటారు.దొంగలను పంపినది ఈ మహర్షే అని వారు మహర్షిని కూడా రాజు దగ్గరకు తీసుకెళ్తారు. మరుసటి రోజు రాజు దొంగలకు ఉరిశిక్ష వేస్తాడు. మాండవ్యునికి ఊరి చివర శూలాలపై నిలబెడుతారు. కాని మాండవ్యుడు అన్నపానాలను వదిలి యోగబలంతో తపస్సు చేస్తుంటాడు. కొందరు మహర్షులు పక్షుల రూపంలో మాండవ్యుని దగ్గరకు వెళ్ళి ఈ దుస్థితి రావడం ఏమిటని అడుగుతారు. అతడు కర్మ బంధాన్ని ఎవరు తప్పించలేరని చెబుతాడు. వారి మాటలను అటుగా వెలుతున్న రాజు సైనికులు గమనించి ఆ విషయాన్ని రాజుకు చెబుతారు. రాజు పరివారంతో అక్కడికి వచ్చి మహర్షికి సమస్కరించి, తన తప్పును మన్నించమని కోరుతాడు. తర్వాత బంద విముక్తున్ని చేస్తాడు. మాండవ్యుడు తప్పు చేయకుండానే శిక్షను అనుభవించాడు. ఆ శిక్షకు కారకుడు రాజ లేక యమ ధర్మరాజా అని ప్రశ్నించుకుని, యోగ బలంతో యమ ధర్మరాజు దగ్గరకు వెలతాడు. అక్కడ యమధర్మరాజు చేయని తప్పుకు ఎందుకు శిక్షించావని ప్రశ్నిస్తాడు. అప్పుడు యమధర్మరాజు 'నీవు చిన్న వయసులో తూనీగలను పట్టుకుని వాటి తోకలకు ముల్లులను గుచ్చినావు కాబట్టి ఆ పాపం వల్ల ఇప్పుడు నీకిలా జరిగిందని సమాధానం చెబుతాడు. పిల్లలకు ఏది ధర్మం, ఏది అధర్మమో తెలియదు. పన్నెండు సంవత్సరాల వయస్సు వారందరు కూడా చిన్న పిల్లలే. వారు చేసే పనులు తప్పులు కావని తెలియదా అని కోపంతో అలాంటి

శిక్షను విధించిన నీవు శూద్రునిగా పుట్టుదువు గాక అని శాపం పెడుతాడు. ఆ శాపం వల్ల యమధర్మరాజు అంబిక దాసియైన శూద్రకన్యకు జన్మించిన విదురుడే అతడు.

ధృతరాష్ట్రుడు, పాండురాజులు విదురునికి వరుసకు సోదరులు. విదురుడు శూద్రకన్యకు పుట్టడం వల్ల రాజయ్యే యోగ్యతను కోల్పోతాడు. అతడు ధర్మశాస్త్రవేత్త, నీతికోవిదుడు, విద్యాసంపన్నుడు, అంతకుమించిన భగవద్భక్తుడు. ఈ గుణాలుండడం వల్ల అతడు అందరిచే విశేషంగా గౌరవాదరణలు పొందుతాడు. అతడు ధృత రాష్ట్రునకు మంత్రిగా, నలహాలను ఇచ్చేవాడు. దుర్యోధనుడు పుట్టినప్పుడు కొన్ని అమంగళ సూచకము లైన ఉత్పాతాలు జరుగుతాయి. వాటిని గమనించిన విదురుడు బ్రాహ్మణులను ధృతరాష్ట్రుని దగ్గరకు తీసుకెళు తాడు. మహారాజుతో మీ బిడ్డ వంశ నాశన కర్త అవుతాడు. కాబట్టి వాన్ని వదిలెయ్యడం మంచిదని సలహాయిస్తాడు. అంతేకాదు నీ కుమారుడు బతికుంటే కన్నవారు దు:ఖాల పాలవుతారని తెలియజేస్తాడు. కులం కోసం ఒక మనుష్యున్ని, గ్రామం కోసం ఒక కులాన్ని, దేశం కోసం ఒక గ్రామాన్ని, ఆత్మ కోసం ఒక సమస్త భూమండలాన్ని పరిత్యజింపవచ్చునని శాస్త్రం చెబుతుంది. కాని ధృతరాష్ట్రుడు విదురుని మాటలను పట్టించుకోడు. దానికి ఫలితంగా దుర్యోధనుని మూలంగా అతడు జీవితమంతా దు:ఖాన్ని పొందుతుంటాడు. అతడు బతికుండగానే వారి వంశ నాశనాన్ని చూడవలసిన కారకుడయ్యాడని చెప్పవచ్చు. మహాత్ములైన గొప్పవారి మాటలను తిరస్క రిస్తే అనుభవంలోకి వచ్చేది దు:ఖమే అని తెలుసు కుంటాడు.

దుర్యోధనుడు పాండవుల పై పగ పెంచుకుని వారిని అవమానపరచాలని భావించేవాడు. పాండవులు ధర్మాత్ములు. విదురుడు ధృతరాష్ట్రుని మంత్రియైనా పాండవులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తన వంతు సహాయం చేస్తుంటాడు. ధర్మపరాయణులైన పాండవులపై ధర్మదేవతకు సానుభూతి కల్గడం సహజమే అని చెప్పవచ్చు. విదురుడు సాక్షాత్తు ధర్మదేవతా స్వరూపుడు కాబట్టి పాండవులపై దుర్యోధనుడు ఎన్ని పన్నాగాలు వేసినా చివరకు పాండవులే గెలుస్తారని అతనికి తెలుసు. పాండవులు దీర్ఘాయుశ్శులు కాబట్టి వారిని ఎవరూ సంహరించలేరని కూడా విదురుని తెలుసు. "యతోధర్మస్తతో జయ:" అనే శాస్త్రోక్తియె దీనికి నిదర్శనం. ధర్మం ఏ పక్షాన ఉంటే వారే గెలుస్తారని భావం. 'ధర్మో రక్షితి రక్షిత:' అనే సూక్తికూడా పాండవులకు వర్తిస్తుందని చెప్పవచ్చు. దుర్యోధనుడు చిన్నవయస్సులో ఆట లాడేటప్పుడు భీముని చేత విషం తినిపించి అతనిని గంగానదిలోకి తోసేస్తాడు. భీముడు ఇంటికి రాక పోవడంతో కుంతిదేవి చింతిస్తుంది. దుర్యోధనుడు అతనికి ఏమైనా అపాయం చేశాడేమో అనే అనుమానం ఆమెకు కలుగుతుంది. అప్పుడు విదురుడు ఆమె దగ్గరకు వెళ్లి అమ్మా? విచారించకు, నీవు ఎవరిమీదా అను మానాన్ని బహిర్గతం చేయవద్దు. దుర్యోధనునిపై సందేహాన్ని ప్రకటిస్తే అది మరింత ముప్పుగా మారే ప్రమాదముంది. అతనికి కోపం వస్తే నీకుమారులు మిగతా వారికి కూడా హాని చేస్తాడు. భీముడు మరణించు వాడు కాదు. అతడు కొద్ది సేపటికి ఇంటికి వస్తాడని కుంతిదేవికి చెబుతాడు. అతని మాట ప్రకారం భీముడు ఇంటికి వస్తాడు.

పాండవులు లక్క ఇంటినుండి తప్పించుకోవడానికి సహాయం చేసినది విదురుడే. అతడు నీతి సిద్ధాంత వేత్తయే కాక బహు బాషావేత్త కూడా. పాండవులు వారణావత నగరానికి వెళ్లెటప్పుడు ధర్మరాజుకు విదురుడు సైగల ద్వారా అర్థమయ్యేటట్లు చెబుతాడు. జరగబోయే విపత్తునుంచి బయటపడే మార్గాన్ని గురించి తెలియజేస్తాడు. సొరంగం తవ్వేవాన్ని పిలిపించి వాని చేత లక్కయింటిలో నుండి బయటకు వెళ్ళేందుకు సొరంగాన్ని తవ్వించింది కూడా విదురుడే. లక్క ఇల్లు అగ్నికి ఆహుతౌతుంది. అప్పుడు పాండవులు కుంతిని వెంటబెట్టుకుని సొరంగ మార్గం ద్వారా అడవులలో బయటకు వస్తారు. విదురుడు లేకపోతే పాండవులకు

లక్క ఇళ్లే స్మశాన వాటిక అయ్యెదని చెప్పవచ్చు. పాండవులు అడవుల నుండి గంగానది దాటడానికి అక్కడ ఒక నావను, నావికున్ని విదురుడు ఏర్పాటు చేస్తాడు. అప్పుడు వారు గంగానదిని దాటుతారు. దుర్యోధనునికి తెలియకుండా పాండవులను కాపాడుతాడు. పాండవులు తమ తల్లితో లక్కయింటిలో మంటల్లో కాలి బూడిదై పోయింటారని దుర్యోధనాదులు భావిస్తారు. వారికి అక్కడ అస్త్ర, శస్త్ర బలాలు పనిచేయవంటాడు.

విదురుడు పాండవులపై చూపించే ఆదరాభిమానాలు, ధృతరాష్ట్రుని సంతానంపై కూడా చూపిస్తాడు. " హితం మనోహరిచ దుర్లభం వచ:" హితము, మనోహరమైన మాట దుర్లభమైనదనే సూక్తిని అనుసరించి విదురుడు చెప్పే మాటలు, సలహాలు, హితములయినా దుర్యోదనునికి మాత్రం కటువుగా అనిపిస్తాయి. ఆ కారణం చేత దుర్యోధనుడు విదురుని సలహాలనెప్పుడూ అసంతృప్తిగానే భావించేవాడు. ధృతరాష్ట్రుడు దుర్మార్గుడైన తన కొడుకు దుర్యోధనుడు చెప్పినట్లు చేస్తుంటాడు. కాబట్టి కష్టాల పాలవుతుంటాడు. అతనికి విదురునిపై విశ్వాసం ఉంది. విదురుడు బుద్ధిమంతుడని, దూరదృష్టి కలవాడని, తమకు హితాన్ని చేకూర్చేవాడని నమ్ముతాడు. విదురుని సలహా లేకుండా ఏ పనికూడా చేయలేడు. ప్రధానంగా పాండవులతో వ్యవహరించేటప్పుడు విదురుని అభిప్రాయాన్ని కూడా అడిగి తెలుసుకుంటాడు. అన్ని వింటాడు కాని అచరణలో దుర్యోదనుడు చెప్పిందే చేసి బాధపడుతాడు.

శకుని సలహా ప్రకారం పాండవులను పాచికలాటకు రమ్మని ఓడించి వారిని అరణ్యవాసం చేయాలని భావిస్తారు. తన అభిప్రాయాన్ని కాదంటే ప్రాణాలు తీసుకుంటానని దుర్యోదనుడు తండ్రికి చెబుతాడు. ధృతరాష్ట్రుడు విదురునితో ఈ వార్తను తెలియజేస్తాడు. జూదం వల్ల కౌరవులకు, పాండవులకు మధ్య వైరం ఎక్కువౌతుందని విదురుడు చెబుతాడు. దాని వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదంటాడు. ధృతరాష్ట్రుడు జూదమాపడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తాడు కాని దుర్యోధనుడికి ఎంత నచ్చజెప్పినా అతడు వినడు. దుర్యోధనుడు పాండవుల అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతాడు. దుర్యోధనుడు ధర్మరాజుతో జూదమాడడానికి దూతగా విదురున్ని పంపుతాడు. ఆ పని చేయడం విదురునికి ఇష్టం లేదు కాని అన్న ఆజ్ఞను కాదనలేక పాండవుల దగ్గరకు వెళుతాడు. జూదం వల్ల అన్ని అనర్థాలే ఎదురవుతాయని పాండవులకు తెలియజేస్తాడు. ధర్మరాజుకు కూడా జూదమాడడం ఇష్టంలేదు కాని పెదనాన్న ఆజ్ఞను మన్నించి దుర్యోదనుని ఆహ్వానాన్ని స్వీకరిస్తాడు. ధర్మరాజు జూదంలో ఓడిపోయి తమ సర్వస్వాన్ని కోల్పోయి అడవులకు వెలుతారు. అప్పుడు ధృతరాష్ట్రునికి ఒకవైపు సంతోషం మరొకవైపు బాధ కలుగుతుంది. ధృతరాష్ట్రుడు విదురున్ని పిలిపించి పాండవులు మనకు ఎలాంటి హాని తలపెట్టకుండా ఉండాలంటే మనం ఏమి చేయాలంటాడు. అప్పుడు విదురుడు మహారాజా "ధర్మార్థకామ మోక్షాలు" అనే నాలుగు పురుషార్థాలలో మొదటి దాని వల్లనే మిగిలిన మూడు ప్రాప్తిస్తాయని చెబుతాడు. రాజ్యానికి మూలం ధర్మం. కాబట్టి మీరు ధర్మనిష్టులై పాండవులను, కౌరవులను రక్షించండని సలహాయిస్తాడు. మీ కుమారులు శకుని అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇచ్చి అతని మాటలను నమ్మి నిండు సభలో ధర్మాన్ని తప్పారు. ధర్మప్రతినిధియైన ధర్మరాజును మాయా జూదంలో ఓడించి వారి సర్వస్వాన్ని పోగొట్టాడు. దీని నుండి విముక్తి పొందాలంటే పాపరహితులు కావాలంటే ఒక ఉపాయం చెబుతాను వినమంటాడు. అది మీరు పాండవుల నుంచి పొందిన సొత్తును తిరిగి వారికిచ్చేయండి. ఎవరికి ఎంత మేరకు హక్కు ఉంటుందో వారు ఆ మేరకు తృప్తి పొందడం రాజ ధర్మం. పరుల హక్కును ఎప్పుడూ ఆపేక్షించరాదు. మీకు వచ్చిన కలహం పోవాలంటే తాను చెప్పిన ఉపాయాన్ని పాటించడం మంచిదంటాడు. లేదంటే కురువంశం నశింపక తప్పదు. ప్రజాక్షేమాన్ని కోరి నీ కుమారుడు దుర్యోధనున్ని బంధించి చెరసాలలో వేయండి. తర్వాత ధర్మరాజును సింహాసనం మీద కూర్చో

బెట్టండి. అతడు ధర్మానురక్తుడు కాబట్టి ఏనాడు ధర్మాన్ని విడవని వాడు. దృతరాష్ట్రునికి కోపం వచ్చి పాండవ పక్షపాతి ఇక్కడ నుండి వెళ్ళిపొమ్మని విదురునికి చెబుతాడు. రాజు ఆజ్ఞ ప్రకారం విదురుడు పాండవుల దగ్గరకు వెళుతాడు. విదురుడు పాండవుల దగ్గర ఉన్నాడని దృతరాష్ట్రుడు తెలుసుకుంటాడు. అతడు పాండవుల దగ్గర ఉంటే వారికి మరింత బలం చేకూరు తుందని తెలిసిసైనికులను పంపి విదురున్ని రమ్మని కబురు పంపుతాడు. విదురుడు తిరిగి దృతరాష్ట్రుని దగ్గరకు వస్తాడు.

ఒక రోజు రాత్రి దృతరాష్ట్రునికి నిద్ర పట్టలేదు. విదురున్ని పిలిపించి తనకు శాంతిని కలిగించే ఉపదేశం చెప్పమంటాడు. అప్పుడు విదురుడు అతనికి ధర్మాన్ని, నీతిని గురించి చక్కని ఉపదేశం చేస్తాడు. అదే 'విదుర నీతి'గా ప్రఖ్యాతిగాంచింది విదురనీతితో తృప్తి పొందని దృతరాష్ట్రుడు ఇంకా ఏదో వినాలనుందని చెబుతాడు. అప్పుడు విదురుడు తాను శూద్రుడనని తాత్విక ఉపదేశం చేయకూడదంటాడు. సనత్సుజాతుడు ఆ ఉపదేశం చేస్తాడని చెప్పి, సనత్సుజాతునితో తాత్విక ఉపదేశం చేయిస్తాడు. ఈ విషయంలో విదురుడు సనాతన ధర్మాన్ని పాటించాడని మనం గ్రహించవచ్చు.

యుద్ధం జరగకూడదని విదురుడు అన్ని విదాలుగా ప్రయత్నిసాడు. చివరకు శ్రీకృష్ణుడు రాయబారిగా వస్తాడు. ఆ రోజు రాత్రి శ్రీకృష్ణుడు విదురుని ఇంట్లోనే బోంచేసి, నిద్రిస్తాడు. శ్రీకృష్ణ రాయభారం విఫలమవుతుంది. యుద్ధం మొదలవుతుంది. కౌరవ, పాండవ సైన్యం కురుక్షేత్రంలో 18 రోజుల పాటు యుద్ధం చేస్తారు. యుద్ధంలో దృతరాష్ట్రుడు కౌరవులందరిని పోగొట్టు కుంటాడు. యుద్ధం ముగిసిన తర్వాత ధర్మరాజు పట్టాభిషిక్తుడౌతాడు దృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి తపస్సు కోసం అడవులకు వెళుతారు. వారితోపాటు విదురుడు కూడా అడవులకు వెళ్ళి తపస్సు చేస్తుంటాడు. కొంతకాలం తర్వాత ధర్మరాజు పెదనాన్న, పెద్దమ్మ, అమ్మను చూడటానికి అరణ్యానికి వెలుతాడు. అక్కడ అందరూ ఉంటారు కాని విదురుడు కనిపించడు. విదురుడెక్కడ అని దృతరాష్ట్రున్ని అడుగుతాడు. పక్కనే చెట్టుకింద తపస్సు చేస్తున్నాడని చెబుతాడు. విదురుడు శరీరం కనిపించని విధంగా తపస్సులో నిమగ్నమయ్యాడు . కాబట్టి ధర్మరాజుకు కనిపించలేదు. తర్వాత విదురుడు ధర్మరాజులో ఆత్మను లీనం చేస్తాడు. విదురుడు, ధర్మరాజులిద్దరు కూడా యమధర్మరాజు అంశతో (అనుగ్రహంతో) జన్మించారు. కావున తన వారిలోనే లీనమయ్యాడని చెప్పవచ్చు.

ముగింపు :

మహానుబావుడు విదురుడు ధర్మాధర్మాలను తెలిసిన వాడు, శాస్త్రపరిజ్ఞానం తెలిసిన వాడు మాత్రమే కాక నీతిలో కూడా నిధి అని చెప్పవచ్చు. సాక్షాత్తు యమధర్మరాజే విదురుని రూపంలో మానవమాత్రునిగా జన్మించాడు. కాబట్టి ధర్మాన్ని గురించి తెలియజేశాడని ఈ వ్యాసం వల్ల తెలుసుకోవచ్చు.

ఆధార గ్రంధాలు :

1. సంపూర్ణ మహాభారతం - మొదలి వెంకట సుబ్రమన్యం
2. కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతం - తిరుమల తిరుపతి దేవస్థానం
3. ఉషశ్రీ భారతం - పురాణపండ సూర్య ప్రకాశదీక్షితులు
4. భారతము - రాజనీతి విశేషాలు - డా॥సంధ్యావందనం గోదావరి బాబు
5. మహాభారతంలోని కొన్ని ఆదర్శ పాత్రలు - శ్రీ జయదయాల్‌జీ గోయన్దకా
6. విదురనీతి -పురాణపండ రామమూర్తి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారి భక్తి తత్త్వం

- నలసాని రాం ప్రసాద్, రీసెర్చ్ స్కాలర్, తెలుగుశాఖ, యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు విశ్వవిద్యాలయ అధ్యాపకుడిగా, పరిశోధకుడిగా, విమర్శకుడిగా, సాహిత్య చరిత్రకారుడిగా చాలా మందికి తెలుసు. కానీ, ఆయన గొప్ప భక్తితత్పరుడు. తన పుస్తకాలను శ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చిన భక్తుడు. ప్రత్యేకించి శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం కాలినడకన కొండమెట్లు ఎక్కి శ్రీవారిని దర్శించుకున్న పరమ భక్తుడు. ఆ సందర్భంగా ఆయన ఆ విశేషాలను ఛందోబద్ధ పద్య కవిత్వంలో కూడా వర్ణించాడు. కేవలం శ్రీ వేంకటేశ్వర స్వామి పైనే కాకుండా ఈశ్వరుణ్ణి కూడా వివిధ సందర్భాలలో ఆయన కీర్తించాడు. శైవ వైష్ణవ తాత్వాలను ఆయన హరిహరనాథ తత్వంగా భావించిన తీరు కూడా చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ పత్రంలో ఆయన భక్తి తత్వాన్ని వివరించే ప్రయత్నం చేస్తాను.

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు పింగళి సూరన వంశానికి చెందినవారు. పింగళి వంశీయులు అత్యధికంగా వైష్ణవులు. అంతేకాదు, సూర్యారాధన భక్తులు కూడా. పింగళి లక్ష్మీకాంతం శ్రీవేంకటేశ్వర స్వామిపై అపారమైన భక్తినే కాకుండా సమస్త దేవతను, దేవుళ్లను ప్రత్యేకంగా ప్రదర్శించేవారనడానికి ఆయన తన పద్య కావ్యాల్లో రాసిన పద్యాలే నిదర్శనం.

అసలు భక్తి అంటే ఏమిటి? భగవంతుడి పట్ల భక్తుడికి కలిగే ఆధ్యాత్మీకపరమైన, భక్తిపరమైన అనురక్తి ఎలా కలుగుతుంతో అనేకమంది పరిశోధకులు తెలిపారు. వాటిని పరిశీలిద్దాం. డా. పిల్లలమర్రి రాములుగారు తన పిహెచ్.డి సిద్ధాంత గ్రంథంలో భక్తిని, వివిధ కవుల రచనల్లో కనిపించే ఆధ్యాత్మీక దృష్టిని గురించి పరిశోధన చేశారు. ఆయన భక్తిని నిర్వచిస్తూ "భక్తునికి భగవంతుని పట్ల అనురక్తి, ఆత్మరతి ఉండడంతో నిరంతరం ధ్యానించి దేవుడి దయకు పాత్రమవ్వాలని ఆశిస్తాడు. భక్తుడైన వ్యక్తి తన ప్రత్యేకతను, అస్తిత్వాన్ని సంపూర్ణంగా త్యజించి తనను భగవంతునికి సమర్పించుకోవాలని కోరుకోవడమే భక్తి' అని ('తెలుగులో భక్తి కవిత్వం-సామాజిక విశ్లేషణ', 2015, పుట:31) లో అన్నారు

అంకితం పద్యాలు - భక్తి తత్వం :

పింగళి లక్ష్మీకాంతం గారు తన ఆంధ్ర సాహిత్య చరిత్ర, (1974) సంస్కృత కుమార వ్యాకరణం (1968) గ్రంథాలను రచించారు. ఈరెండింటినీ శ్రీ వేంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ, అంకిత పద్యాలను రచించారు. ఈ గ్రంథాల్ని శ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితమిచ్చారు. ఆ సందర్భంలో ఈ కింది పద్యాన్ని చెప్పారు.

శ్రీధరునకు నలమే ల్మం
గాధవునకు శేషశైల నాథునకు, సురా
రాధిత పదాబ్జునకు, తే
జోధవళిత ద్మికునకు, సూర్యాత్మునకున్
"బాలిశుఁడైన నాకు, నొకపాటి వివేక మొసంగి, గాలికిన్
తూలెడు నాకు కాలు నిలద్రొక్కు కొనందగు దార్యమిచ్చి, వా
చాలుఁడనై పొనర్చునపచార సహస్ర శతాపరాధ సం
క్షాళనచేసి యేలుకొను స్వామికి నియ్యది యంకితమ్ము గున్"
సారతరాంధ్రవ్యాయ విశాల జగత్పరిణామ కారణో
దార కవీంద్ర కావ్య పురుషార్థ నిరూపిత తత్తదాత్మ సం
స్కార విలోక దర్పణ ముఖమ్మిది, యీ చరితమ్ము సాహితీ
మేరువులౌ బుధోత్తముల మెప్పగడించెను మున్నె నీ కృపన్

ఇది జనించిన నలువదియేండ్లనుండి
సరస సాహిత్య విజ్ఞాన సమత్రమనుచు
ఆశ్రయించిన తెలుగు విద్యార్థిలేడు
చొచ్చి చూడని తెల్గు వ్యాసుండు లేడు
(ఆంధ్ర సాహిత్య చరిత్ర, పుట: 6)

ఈ అంకిత పద్యాల్లో త్రిమూర్తులతో పాటు శ్రీవేంక టేశ్వరస్వామినీ, సూర్యుడినీ ప్రార్థించిన విధానం పింగళి లక్ష్మీకాంతంగారి భక్తితత్పరతకు నిదర్శనంగా కనిపిస్తుంది. తనను తాను తగ్గించుకొని, తన తప్పులను తెలుసుకొని వాటిని సరిచేయగలిగిన వాడు భగవంతుడే నని చెప్పడం పింగళివారి వినయానికీ, విధేయతకూ, భక్తి తత్పరతకు ప్రతిబింబంగా ఈ అంకితపద్యాల్లో కనిపిస్తున్నాయి. భగవంతుని కృపవల్లనే చిన్నవాడినైనా తాను మహోన్నత మైన సాహిత్య చరిత్రను రాయడానికి సాహసించానని చెప్పుకున్నారు.

సంస్కృత కుమార వ్యాకరణం (1968) :

పింగళి వారు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా ఉన్నప్పుడు ఎం.ఏ తెలుగు విద్యార్థులకు సంస్కృత వ్యాకరణాన్ని బోధించారు. అలా బోధించిన సంస్కృత వ్యాకరణాన్ని సంస్కృత కుమార వ్యాకరణంగా ప్రచురించారు. ఆయన ఈ గ్రంథం గురించి రెండో ముద్రణ పీఠికలో ఇలా చెప్పుకున్నారు ''విశ్వవిద్యా లయాలలో తెలుగు బి.ఏ, ఎం.ఏ పరీక్షకులకు 'బి' విద్వాన్ పరీక్షకులకు కొద్దిపాటి సంస్కృత వ్యాకరణ పఠనము విధించారు. నా అధ్యాపకత్వం కాలములో ఈ విషయము ప్రత్యక్షంగా గుర్తించి, స్వయముగా ఒక ప్రణాళికను ఊహించి, దాని ప్రకారము ఎం.ఏ విద్యార్థు లకు ఒక సంవత్సరములో సంస్కృత వ్యాకరణ ప్రధా నాంశములను, తెలుగులో బోధింపగలిగినాను. ఇది శ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితమైన గ్రంథముగా వెలువడు చున్నది'' అని (సంస్కృత కుమార వ్యాకరణము, 1968, పుట:ఱఱ) లో చెప్పుకున్నారు. ఈ గ్రంథ యొక్క అంకిత పద్యాలు ఇలా ఉన్నాయి.

శ్రీ కరునకు గళ్యాణ గు
ణాకరునకు బాపనాశనాభిఖ్యునకున్
లోక త్రయాభి పూజిత
సాకార ప్రకృతిపురుష సాయుజ్యునకున్
''కొందఱు శివుడన, వేఱొక
కొందఱు బాలాజి యనగ గొందఱు హరి, గో
విందుండన, మఱికొందఱు
స్కందుండన నవ్వుకొనెడి సర్వేశునకున్ ''
''అంకిత మీ వ్యాకరణము
వేంకట శైలాధివాస విశ్వాత్మునకున్
శంకావిదూర భక్త శు
భంకరునకు శ్రీనివాస పరదేవతకున్ ''
స్వామి : పరాకు, శేషగిరివాస పరాకు, ప్రసన్న మానసా
రామవసంత కోకిల పరాకు, సహస్రఘటాభిషేచనా
ర్చా మహయదర్శన రసప్లుత భక్తజనాంతరంగ వి
శ్రామ పరాకు, భూత పరిరక్షణ దీక్ష పరాకు, కేశవా
ఇది నీ కర్పించితి నే
కొదవయుఱ దలపెట్టకందు కొందువుగాతన్
సదయాంతఃకరుణులు కో
విదులీయత్నమ్ము గారవింతురు గాతన్
(సంస్కృత కుమార వ్యాకరణము. 1968,పుట: v,v)

వ్యాకరణమనేది భాషానిర్మాణానికి సంబంధించినది. దీన్ని ఎంతో శాస్త్రీయంగా చెప్పాలి. అటువంటి వ్యాకరణాన్ని తాను రచిస్తున్నాననీ, దానిలో అనేక సందేహాలు వస్తుంటాయి. అసలు సందేహాల్నే దూరం చేసి శుభాన్ని కలిగించేవాడవు నీవే శ్రీనివాసా... అంటూ తాను ఈ వ్యాకరణాన్ని రాస్తున్నప్పటికీ తనకొచ్చే సందేహా లన్నీ ఆ భగవంతుడే తీర్చి తన చేత ఈ వ్యాకరణాన్ని రాయిస్తున్నాడనే ధ్వని ఈ పద్యాల్లో కనిపిస్తుంది. నిరం తరం తాను శ్రీవేంకటేశ్వరుణ్ణే మనసులో పెట్టుకొని ఈ గ్రంథాన్ని రాస్తున్నాననీ, తనని నడిపించమనీ, మర్చి పోవద్దనీ తనను జాగృతితో నడిపించమని వేడుకుంటూ

'స్వామి: పరాకు, శేషగిరివాస పరాకు....' అంటూ అద్భుత మైన పద్యాన్ని రాశారు పింగళివారు. అందువల్లనే సహృదయులంతా తన వ్యాకరణాన్ని ఆదరిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తారు. ఒక శాస్త్రాన్ని రాసేటప్పుడు కూడా భగవంతుడినే స్మరించుకునే అద్భుతమైన విశేషాలీ అంకిత పద్యాల్లో ఉన్నాయి. పింగళివారికున్న గొప్ప భక్తితత్పరతను గుర్తించడానికి ఇంతకంటే నిదర్శనమేమీ ఉండనవసరం లేదేమో.

పాఠాలు చెప్పేటప్పుడు వ్యక్తమైన పవిత్ర భావన:

భారతీయ విద్యావిధానంలో గురువు స్థానానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అలాంటి గురువులు బోధించే ఆశ్రమాలు లేదా, విద్యను అభ్యసించే శిక్షణా ఆలయాలకు ప్రముఖ స్థానముంది. ఆ విధంగా ప్రాచీన కాలం నుంచి నాటి నేటి వరకు భారతీయ సమాజంలో కొనసాగుతున్న విద్య విధానమని స్పష్టంగా కనిపిస్తోంది. ఆ పరంపరనే ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు తరగతి గదిని ఒక పవిత్ర భావంతో చూసేవారని అనడానికి ఆయన ప్రత్యక్ష శిష్యులు చెప్పిన ఉదాహరణలే సాక్షాలుగా కనిపిస్తున్నాయి. వాటిని చూద్దాం. పింగళి లక్ష్మీకాంతంగారు దైవం పట్ల, గురువు పట్ల, తరగతి పట్ల ఎంతో భక్తిని ప్రదర్శించారు. "గురువుగారికి అధిక అభ్యాసం ఉండేది. అవసరమైనప్పుడు తరగతి బయటికి వెళ్ళి ఆ పని ముగించుకొని వచ్చేవారు. లేదా తరగతిలోని ప్రవేశించే ముందే ఆ పని ముగించుకొని కాలి జోడు (చెప్పులు) బయట వదలి తరగతిలోకి ప్రవేశించేవారు. అంటే వారి దృష్టిలో తరగతి ఒక దేవాలయం వంటిది మహాకవుల అక్షరార్చన దేవతార్చన వంటిదేకదా! మమతాదూరులై సోపపత్తికంగా విప్రతిషేధంగా వారు సాహితీ పీఠంలో కవిపుంగవులకు వారివారి స్థానాన్ని నిర్ణయించారు. కవిత్రయం వారిపట్ల వారికున్న భక్తి ప్రపత్తులు ఆయా పాఠాలు విన్న వారికి మాత్రమే తెలుసు" అని (ఆచార్య పింగళి లక్ష్మీకాంతం స్మారక సంచిక, 'రూపు రేఖలు' అనే వ్యానం శ్రీ గొడవర్తి సూర్య నారాయణ,1974, పుట:7,8)లో శ్రీ గొడవర్తి సూర్య నారాయణగారు తమ గురువు పింగళి వారు బోధించిన పద్ధతిలో ప్రత్యేకతను ఉటంకించారు. ఇక్కడ పింగళి వారికి సరస్వతి దేవి పట్ల ఉన్న భక్తి మన కళ్ళకు కనిపిస్తుంది. పింగళి వారు విజయవాడ ఆకాశవాణి రేడియో కేంద్రంలో సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. ఆ ఉద్యోగం చేసే సమయంలో పింగళి వారు గూడూరి నమశ్శివాయగారి ఇంట్లో ఉండేవారు. పింగళి వారి వ్యక్తిత్వాన్ని నమశ్శి వాయగారు ఒక వ్యాసంలో కీర్తించారు. ఇక్కడ శారదా పీఠం అనడం ద్వారా గూడూరు నమశ్శివాయగారి ఇల్లును సరస్వతీ దేవితో పోల్చారు. 'శారదా' అనే పదానికి నిఘంటువుల్లో పార్వతీ, దుర్గా, సరస్వతీ అనే పేర్లున్నాయి. "వారు మా ఇంట నాకు అతిథిగా వుండిన కాలంలో మా ఇల్లు అనేక సాహిత్య గోష్టులతో నిజంగా ఒక శారదా పీఠం వలె విరాజిల్లింది. చివరకు వారే ఆ మాట కాస్తా అనేశారు" అని (ఆచార్య పింగళి లక్ష్మీకాంతం స్మారక సంచిక 'శారదా పీఠం' అనే వ్యాసం శ్రీ గూడూరి నమశ్శి వాయ, 1974, పుట: 97) లో పింగళి వారు నమశ్శివాయ గారితో అనడం ద్వారా పింగళి లక్ష్మీకాంతంగారికి విద్య పట్ల, దైవం పట్ల ఉన్న ఆధ్యాత్మిక దృక్పథం స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే ఆయనకు వివిధ సమస్యలు ఎదురైనప్పుడు శ్రీ వేంకటేశ్వర స్వామిని, ఇతర దేవుళ్లను ప్రార్థించేవారని పైన తెలిపిన అభిప్రాయాలే నిదర్శనం.

శ్రీ వేంకటేశ్వర స్వామి పై ప్రత్యేక భక్తి :

ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు స్వతంత్రంగా 'ఆత్మ లహరి'(1964) అనే ఖండకావ్యాన్ని, రచించారు. ఆయన అందులో 'పర్వతారోహణము' 'సవిత', 'దైవస్తుతి' అనే శీర్షికలతో శ్రీ వేంకటేశ్వర స్వామిని, సూర్య భగవానుని స్తుతిస్తూ కొన్ని పద్యాలను రచించారు.

'పర్వతారోహణము' :

ఆయన తిరుపతి యాత్రలు చేస్తూ వివిధ సందర్భా లలో తనకు కలిగిన స్వీయ అనుభవాలు, ఊహల ద్వారా శ్రీ వేంకటేశ్వర స్వామిపై తనకు గల భక్తిని ప్రకటించారు.

ఆ పద్యాల ఆధారంగా శ్రీ వేంకటేశ్వర స్వామిపై తనకు ఉన్న భక్తి ప్రవృత్తులను ఈ కింది పద్యాల్లో తెలియజేశారు.

"వసుమతి నెల్లచో సపరివారముగా విహరించు నిందిరా
రసికున కాంధ్ర కానన ధరాధరసానువిహార లీల
పాసగగ బోలు, నాంధ్రకవితోక్తుల జేరికమై వినన్ ముదం
బెసగగ బోలు, కోరి వసియించెను శేషగిరిన్ బ్రసన్నుడై"

సవిత :

పింగళి వారి 'ఆత్మలహరి' అనే ఖండకావ్యంలో 'సవిత' అనేది ఒక ఖండిక పేరు. సవిత అంటే 'సూర్యుడు' అనే అర్థం నిఘంటువుల్లో ఉంది. పింగళి లక్ష్మీకాంతం గారు 'సవిత' అనే శీర్షికలో మూడు పద్యాల్లో సూర్య దేవుణ్ణి వర్ణించారు. అందులో ఒక పద్యాన్ని పరిశీలిద్దాం.

" ముకుళితమైన యీ భువనమున్ వికసింపగ జేయు జీవశ
క్తికి నిలయమ్ము లౌ నవితృ దివ్య సహస్ర మయూఖముల్ తమో
వికృతములైన మా హృదయ వీధుల సాగి పవిత్రతా నిరో
ధకము లడంచి పావన సుధాపరిపూర్ణములన్ పొనర్చుతన్ "

ఈ పద్యంలో ఈ ప్రపంచాన్ని వికసింపచేయడానికి, జీవశక్తిని సూర్య భగవానుడు చీకటిని పోగొడుతూ సహస్ర కిరణాలతో ప్రపంచాన్ని దీప్తిమంతం చేస్తుంది. అటువంటి సూర్యుడు తమ వీధుల్లో పయనిస్తూ అపవిత్రతను పోగొట్టి అమృతం వంటి పవిత్రతను, పుణ్యాన్ని కలగ జేస్తున్నాడని సూర్యుణ్ణి వర్ణిస్తాడు కవి. సూర్యుణ్ణి వర్ణించడంలో మొదటి పద్యంలో ఆయువు, తేజాన్ని, వరాన్ని, ఇచ్చే గొప్ప దాతగా వర్ణిస్తాడు. సూర్యోదయం మన శరీరంపై తాకితే విటమిన్ డి శరీరానికి అందుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందుకనే చిన్న పిల్లలు జన్మించిన తరువాత కొన్నాళ్ళ పాటు ఉదయం పూట, సాయంత్రం పూట సూర్య కిరణాలలో పెడతారు. అది ఆ పిల్లలకు ఆయువును ఇచ్చి అంటే ప్రాణాన్ని ఇచ్చే గొప్ప చర్య. ఈ విధంగా సూర్యుణ్ణి ఒక దైవంగా భావించడంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలున్నాయని ఈ పద్యాలు ద్వారా కవి ధ్వనింపజేస్తున్నారు. ఈ పద్యాలు పైకి సూర్యుణ్ణి వర్ణించే భక్తి ప్రభావంలా అనిపించినా మానవ శక్తిని కలిగించే శాస్త్రీయమైన అనేక విషయాల్ని సూర్యుడు మానవులకే కాకుండా సమస్త జీవకోటికి అందిస్తున్నాడని ఈ పద్యాల ద్వారా స్ఫురింపజేస్తున్నాడు కవి పింగళి లక్ష్మీకాంతం.

దైవ స్తుతి :

పింగళి లక్ష్మీకాంతంగారు ' ఆత్మలహరి' అనే ఖండ కావ్యాన్ని రచించారని ఇంతకు ముందే చెప్పుకున్నాం. అందులో ఒక ఖండిక పేరే 'దైవస్తుతి'. ఈ దైవ స్తుతి ఖండికలో శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. దీనితో పాటు ఆయన హరిహరనా తత్త్వాన్ని తెలియజేసే విధంగా ఒక పద్యాన్ని కూడా రచించారు. ఆ పద్యాన్ని చూద్దాం.

ఈవే రాముడ వీవే కృష్ణుడవు నీవే వాసుదేవుండవున్
ఈవే శంభుడ వీవే పార్వతివి నీవే కార్తికేయుండవున్
నీవెవ్వండవొ నిర్ణయింపగల జ్ఞానిన్ జూడగాబోమయా
దేవా! తీర్పతి వేంకటేశ్వర! నమస్తే! సర్వదేవాత్మకా !
(ఆత్మలహరి, దైవ స్తుతి, పుట:48)

శ్రీవేంకటేశ్వరస్వామివార్ని సందర్భం వచ్చినప్పుడల్లా లోకంలోని అనేక పేర్లతో ఉన్న దేవుళ్లందరి రూపమూ ఆయనేనని పింగళివారు అభివర్ణిస్తుంటారు. ఈ పద్యంలో కూడా త్రేతాయుగంలో శ్రీరాముడిగా ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడుగా పిలిచినా కలియుగంలోని శ్రీవేంకటేశ్వరుడే అన్ని రూపాల్లోనూ ఉన్నాడని, ఆయనే ఈశ్వరుడుగా, కుమారస్వామిగా కూడా ఉన్నాడనీ, ఆయన్ని ఈ రూపంలోనే ఉన్నవాడు మాత్రమే దైవమనే భావాన్ని చెప్పడానికి తాను అంత గొప్పజ్ఞానిని కాదనీ చెప్తాడు పింగళివారు.

కోరితినేని యిచ్చెదవు కోటికి నే పడగెత్త జాలు బం
గారము, కాదు కూడదని కట్టడ చేసిన నిత్తు వేదియేన్,
కోరిక తీరి యాశను రగుల్చునెకాని మనఃప్రశాంతికిన్
కారణ మౌట కల్లయని కల్గొని రెప్పడొ పూర్వు
లచ్యుతా!

(ఆత్మలహరి, దైవ స్తుతి, పుట:48)

మానవుడి నిజమైన పశ్చాత్తాపం, వాస్తవ స్థితి తన తప్పుని ఒప్పుకునే పరిస్థితి తన జీవిత చరమాంకంలో కలుగుతుంది. అది కొంత మందిలో లేకపోతే తన జీవిత చరమాంకంలోనైనా కనిపిస్తుంది అది ఆ జీవుడికి భగవంతుడుకి మాత్రమే తెలుస్తుంది. అందువల్ల ఈ పద్యాలు నిజంగా ఆణిముత్యాలని స్పష్టంగా చెప్పవచ్చు.

నేను ఖండిక :

పింగళి లక్ష్మీకాంతంగారు 'ఆత్మలహరి' అనే ఖండ కావ్యంలో ఒక ఖండిక పేరే 'నేను'(స్వీయ కథనం). దీనిలో ఆయన వ్యక్తిత్వంలో భాగంగా భగవంతుని పట్ల ఆయనకున్న అచంచలమైన భక్తి తెలుస్తుంది. మరోవైపు ఆయన నిత్యం ఆధ్యాత్మిక భావాలను ప్రదర్శించేవారని ఆయన రాసుకున్న పద్యాలను బట్టి తెలుస్తుంది. దీని వలన ఆయనలో సాత్విక గుణాలు అలవడి ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించారనీ, అది వారికి మనోబలాన్ని, ఆత్మవిశ్వాన్ని కలిగించాయని చెప్పవచ్చు. కనుక అలాంటి పద్యాన్ని ఒకదాన్ని చూస్తే ఆయనకు శ్రీ వేంకటేశ్వర స్వామిపై ఉన్న భక్తి తెలుస్తుంది.

"పిలిచిన పలుకని దేవున
కలిగెద ప్రియురాలు ప్రియుని కలిగిన రీతిన్
ఎలుగెత్తి దేవు చెవిబడ
పిలువగలేనైతి నన్ను విజ్ఞత లేమిన్ "

(ఆత్మలహరి, నేనే ఖండిక, పుట: 78)

ఈ పద్యంలో పింగళి వారి ఉదాత్త భక్తి కనిపిస్తుంది. ఇందులో తనను నాయికగా భావించి, భగవంతుని నాయకుడిగా అనుభూతి చెంది తన మధుర భక్తిని ప్రకటించుకున్నారు.

ప్రణయ లేఖల్లో మధుర భక్తి :

'ఆత్మలహరి' ఖండ కావ్యంలో 'ప్రణయ లేఖలు' అనేది ఒక ఖండిక పేరు. దీనిలోని పద్యాలు మధుర భక్తి కనిపిస్తుంది.

శ్రీరాముని దర్శించితి
వా? రాముని నామకోటి యర్పించితివా?
ఆ రాము చెంత సీతమ
గారామున నిన్ను జేరగాదీసినదా?

(ఆత్మలహరి, ప్రణయ లేఖలు, పుట : 70)

ఈ పద్యంలో తనను శ్రీరామునిగా, తన భార్యను సీతమ్మగా పోల్చుకున్నారు. మరో విధంగా తనను ప్రియగాలిగాను, దేవుణ్ణి ప్రియునిగాను భావించి సంబోధించారు. ఈ మధుర భక్తి సంప్రదాయ రీతులు మిగిలిన మతాలలో కన్నా వైష్ణవమతంలోనే కనిపిస్తుందని కొందరు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని పింగళి వేంకటకృష్ణారావుగారు ఇలా తెలిపారు. "మధుర భక్తి సంప్రదాయం ఎక్కువగా వైష్ణవంలో కనపడుతుంది. భక్తుడు భగవంతుని రూపాన్ని పొందటాన్ని వైష్ణవంలో సారూప్యముక్తి ఈ రమణి ఒక్క క్షణం పాటు ఆ అనుభూతిని కలిగింది. మరలమరల అదే అనుభూతి కోసం ఆరాటమే మిగిలిన పద్యాల్లో ఉంది" (పింగళి లక్ష్మీకాంతంగారి కావ్య సమాలోచనము, 2013, పుట: 288). ఈ దృక్పథంతో చూస్తే కనుక పింగళి వారి ఆధ్యాత్మికతలో మధుర భక్తి అంతర్లీనంగా కొనసాగిందని స్పష్టంగా కనిపిస్తుంది.

మధుర పండిత రాజము(1962) :

పింగళి వారు రాసిన 'మధుర పండిత రాజము' అనే కావ్యాన్ని కూడా సూర్య భగవానుని స్తుతిస్తూ, గంగా నదిని స్మరిస్తూ అనేక పద్యాలను రచించారు. ఆయన రచనలను కాల క్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామికి, గురువుకు, భార్యకు మాత్రమే అంకితమిచ్చాడు. ఆయన రాసిన 'మధుర పండిత రాజము' అనే కావ్యాన్ని సూర్య స్తుతితోనే ప్రారంభించారు. దీన్ని బట్టి ఆయన భక్తి

తత్వాన్ని అవగాహన చేసుకోవచ్చు. అందులో 'తేజోలహరి' అనే ఖండికలో సూర్యుణ్ణి వర్ణిస్తూ ప్రార్థించారు.

ఉదయాద్రిశిఖరసానూద్భూత ధాతుధా
రామజ్జనక్రీడ రక్తి నొంది
జంభారి భద్రేభకుంభస్థలీసాంద్ర
సిందూర రజముతోఉజెలిమి చేసి
త్రిదశకన్యాకరార్పిత హేమజలజాత
బలిపుష్పపరిచితిన్ బ్రౌఢి మెఱసి
దరహసితాంభోజ దళ దళాంతరరాగ
సంగ్రహోత్కంఠచే జాజువాఱి
యబ్జజాండఘటీబహిరంతరముల
దళుకు జలపోత గావించి వెలుగు నవి గొ
నవన వారుణభాను భానువులు ప్రార్థ
నాంజలి ఘటింపుఉ డభ్యుదయమ్ము లొసగు
(మధుర పండిత రాజము, ఖండకావ్యం, పుట:1)

అని సూర్య ప్రార్థనతో తేజోలహరి ఖండకావ్యాన్ని ప్రారంభిస్తారు పింగళివారు. సూర్యుడు ఉదయించే టప్పుడు కొండపై కనిపించినప్పుడు కిరణాలు భూమిపై పడవు. అప్పుడు సూర్యడంతా ఒక ముద్దలాగా ఉంటాడు. సాధారణంగా తూర్పు దిక్కుకు ఐరావతం అధిపతి. కనుక సూర్య బింబాలు సింధూర వర్ణంలో దాని తల మీద ఎర్రగా పడ్డాయని అంటున్నారు కవి. తరువాత సూర్య కిరణాలు బారెడు పైకొచ్చి సరోవరాలలో ఉన్న బంగారు పుష్పాలు వికసించి శ్వేత వర్ణంలో ఆ పద్మాలు కనిపిస్తాయి. ఇక్కడ సూర్యుడు అరుణ వర్ణం, తెలుపు వర్ణం, కషాయ వర్ణాల్లో కనిపించడం వలన ఒక విశేషమనీ తెలుస్తుంది. ఈ మధుర పండిత రాజము కావ్యంలో సూర్యుణ్ణి, గంగానదిని దీని మూలాల్ని స్పురిస్తూ భగవంతునికి చెందిన భక్తి భావాల్ని తెలపడం మరొక విశేషం. ఈ కావ్య వైశిష్ట్యాన్ని పింగళి వేంకటకృష్ణారావుగారు ఈ విధంగా అన్నారు " మధుర పండిత రాజము పింగళి వారి కుల దైవమైన సూర్య స్తుతులతో ప్రారంభమై గంగాలహరులపై తేలి భక్తి కనపడుతుంది. వస్తు పరంగా చూస్తే కర్మ సాక్షి అయిన సూర్యుని మహిమా విలాసాలతో రమణీయమైన వృత్తాంతం మధురపండితరాజము" అని(పింగళి వేంకట కృష్ణారావు, పింగళి లక్ష్మీకాంతంగారి కావ్య సమాలోచనము 2013, పుట:232)లో మధురపండితరాజములో పింగళి వారు అనుసరించిన భక్తితత్పరత కనిపింస్తుందనీ పింగళి కృష్ణారావుగారు అన్నారు.

అవధానాలలో భక్తితత్వం :

తిరుపతి కవులలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి పేరు తెలియనివారుండరు. పింగళి లక్ష్మీకాంతం చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి గారికి ప్రియమైన శిష్యుడు. ఆ కాలంలో తిరుపతి కవులు చేయని అవధానాలు లేవు. ఆ అవధానాలలో పింగళి-కాటూరి కవులు పాల్గొని తిరుపతి కవులకు అండదండలందించారు. ఈ నేపథ్యంలోనే పింగళి వారు తమ గురువు చెళ్లపిళ్ల వారితో కలిసి అవధానాలు చేశారు. ఆ సమయంలో అవధానాలను నిర్వహించేటప్పుడు సాధారణంగా తమ ఇష్టదైవాన్ని స్తుతించడం సంప్ర దాయంగా కనిపిస్తుంది. ఆ కోవలోను పింగళి వారు తన ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరుణ్ణి తన అవధానం విజయ వంతంగా పూర్తిచేయమని ప్రార్థిస్తూ ఇలా చెప్పారు.

శ్రీ వేంకటేశ పదయుగ
సేవా తత్పరత మమ్ము శ్రీఘ్రుంబ జయ
శ్రీవరియింపం జేయున్
గావుత యని కోరువాడ కాగలదనుటలన్
(పింగళి లక్ష్మీకాంతం గారి కావ్య సమాలోచనము, 2013, పుట: 346)

శ్రీపద్మావతీ ప్రార్థనా మందిరం నిర్మాణం :

పింగళివారు తిరుపతిలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యా లయంలో ఆచార్యునిగా నాలుగు సంవత్సరాలు కొన సాగారు. వీరు తిరుపతిలోనే నివాసాన్ని ఏర్పరుచు కున్నారు. ఆ సమయంలో ఆ సంపతులిద్దరు శ్రీవేంకటేశ్వర స్వామిని భక్తితో కొలిచేవారు. ఆ పింగళి వారి భార్య పింగళి లక్ష్మీనరసమ్మగారు తిరుపతిలో శ్రీ పద్మావతి ప్రార్థన మందిరాన్ని నిర్మించారు. ఈ

నిర్మాణాన్ని తెలిపే పద్యాన్ని ఆయన 'ఆత్మలహరి' అనే ఖండకావ్యంలో 'లక్ష్మీ నిర్గమనము' అనే ఖండికలో ఒక పద్యంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.

తిరుపతి మహి ళాభవనము
శరీర సౌఖ్యంబు పోసి స్థాపించితివౌ
తిరుపతినాథుని సన్నిధి
స్థిరకీర్తిధ్వజము నీ కదే లోకమునన్
(ఆత్మలహరి, లక్ష్మీనిర్గమనము,పుట:72)

సాహిత్య చరిత్రలో వ్యక్తమైన భావనలు :

పింగళి వారు తన ఆంధ్ర సాహిత్య చరిత్రలో వివిధ కవులు రాసిన కావ్యాలలో లేదా కవుల భక్తికి సంబంధించిన శైవ, వైష్ణవ మతాల విశేషాలను ప్రస్తావించారు. నన్నయ, శివ కవులు, తిక్కన, ఎఱ్ఱన, నాచన సోమన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య, మొల్ల, ధూర్జటి, వేమన, రామదాసు, క్షేత్రయ్య, తాళ్ళపాక కవులు, శతకాలు మొదలైన కవుల రచనల్లో ప్రతిఫలించే ఆధ్యాత్మిక కోణాలను ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టి కూడా ఆయన భక్తి తత్పరతను కలిగి ఉన్నారని స్పష్టమౌతుంది.

పింగళి వారి శతకాల్లో భక్తితత్వం :

ఆయన శతక ప్రక్రియలో రెండు శతకాలను రాసినట్లు పింగళి వారి జీవిత చరిత్రను రాసిన గూడూరి నమశ్శివాయ, పింగళి సూర్యసుందరం, అలాగే పింగళి వారిపై పరిశోధనలు చేసిన వారు చెప్పారు. దీన్ని బట్టి శతక కవిగా పింగళి వారు ప్రసిద్ధులనీ స్పష్టమౌతోంది. పింగళి-కాటూరి కవులు జంటగా ఆంజనేయ స్వామి శతకాన్ని మౌఖికంగా చెప్పారే కానీ, గ్రంథస్థం చేయలేకపోయారు. పింగళి వారు ఒక్కరే శ్రీ వేంకటేశ్వర స్వామి శతకాన్ని రచించారనీ ఆ రచన కూడా కాల క్రమంలో గ్రంథస్థం కాలేదని పరిశోధకుడు గొల్లపూడి ప్రకాశరావు చెప్పారు. ఆయన నాటకాల్లో శ్రీకృష్ణుని పాత్రను పోషించారు. పింగళి లక్ష్మీకాంతంగారు, పింగళి లక్ష్మమ్మ దంపతులు తిరుపతిలో శ్రీ పద్మావతీ ప్రార్థనా మందిరాన్ని నిర్మించారు. ఈ విధంగా పింగళి లక్ష్మీకాంతంగారు పలు సందర్భాల్లో, తన రచనల్లో, సంభాషణల్లో భక్తి పారవశ్యాన్ని కనబరుస్తూ జీవితమంతా ఆధ్యాత్మిక దృక్పథాన్ని ప్రదర్శించేవారనీ తెలుస్తోంది. ఈ విషయాల్ని డా. కాకర్ల వెంకట రామ నరసింహంగారు ఈ విధంగా చెప్పారు. "పింగళి లక్ష్మీకాంతం గారు గొప్ప ఆస్తికులు: శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రతిదినం భక్తిశ్రద్ధలతో ఆరాధించేవారు. ' శ్రీ వేంకటేశ చరణౌ ప్రపద్యే' అనే మకుటం గల వేంకటేశ్వర స్తవాన్ని నిత్యం పఠించేవారు. వారి పూజా విధానం ముఖ్యంగా భగవంతుణ్ణి అలంకరించడానికి పరిమితమై ఉండేది. ' అలంకార ప్రియో హరిః విష్ణువు అలంకార ప్రియుడు కాబట్టి ఆయన్ని పుష్పాదులచేత అలంకరించడం ప్రధానం అని చేప్పేవార"ని (పింగళి లక్ష్మీకాంతం స్మారక సంచిక, 'మరపురాని గడియలు' అనే వ్యాసం డా. కాకర్ల వెంకట రామనరసింహం,1974,పుట:40)లో పింగళి వారికి ఆధ్యాత్మిక దృష్టి ఉండనే విషయాన్ని కాకర్ల వారు తెలియజేశారు. ఆయన జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని, ఆయన రాసిన రచనలను కనుక పరిశీలిస్తే ఆయన తరచు తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని, సూర్యుణ్ణి, ఇతర దేవుళ్లను స్మరించుకునేవారనీ మనకు అవగతమౌతోంది. కనుక పైన తెలిపిన పింగళి వారి సాహిత్యాంశాలను పరిశీలించడం వలన పింగళి వారి ఆధ్యాత్మిక దృక్పథం మనకు స్పష్టంగా కనపడుతుంది. భక్తితత్పరతను భగవంతునితో పింగళి వారు కింది పద్యంలో చెప్పుకున్న జీవుని వేదనను, జీవాత్మను, పరమాత్మను ఇక్కడ ప్రస్తావించడం సముచితమని భావిస్తున్నాను.

"భావంబున కోరుదు భ
వ్యావేశుడనైన సమయమందున నా యీ
జీవుడు నిర్జరతటినీ
ప్లావితుడయి భానుమండలము చొరబారన్"
(గూడూరి నమశ్శివాయ, పింగళి లక్ష్మీకాంతం, పుట:88)

ఆధార గ్రంథాలు :

1. పింగళి లక్ష్మీకాంతం, 'ఆంధ్ర సాహిత్య చరిత్ర', నవచేతన పబ్లికేషన్స్,(పరిష్కరణ ప్రతి),హైదరాబాద్, 2018,
2. పింగళి లక్ష్మీకాంతం, 'ఆత్మ లహరి',(ఖండకావ్యం) త్రివేణి పబ్లికేషన్స్, బందరు, 1974.
3. పింగళి లక్ష్మీకాంతం, 'మధుర పండిత రాజము', (ఖండకావ్యం) పింగళి సూర్య సుందరం వ్ర చు ర ణ లు, హైదరాబాద్,
4. పింగళి లక్ష్మీకాంతం, 'సంస్కృత కుమార వ్యాకరణము', శ్రీతిరువేంకటేశా ప్రెస్, తిరుపతి, 1971.
5. ఆచార్య పింగళి లక్ష్మీకాంతం స్మారక సంచిక 'శారదా పీఠం' అనే వ్యాసం శ్రీ గూడూరి నమశ్శివాయ, తెలుగు అకాడమీ, హైదరాబాద్, 1974,
6. పింగళి లక్ష్మీకాంతం స్మారక సంచిక, 'మరపురాని గడియలు' అనే వ్యాసం డా. కాకర్ల వెంకట రామనరసింహం, తెలుగు అకాడమీ, హైదరాబాద్, 1974
7. గూడూరి నమశ్శివాయ, 'పింగళి లక్ష్మీకాంతం', చార్మినార్ ఆర్ట్ ప్రింటర్, సికింద్రాబాద్, 1991.
8. పింగళి వేంకట కృష్ణారావు, 'పింగళి లక్ష్మీకాంతంగారి కావ్య సమాలోచనము', నిర్మలా ఆఫ్ సెట్ ప్రింటర్స్, విజయవాడ, 2013.
9. పిల్లలమర్రి రాములు, 'తెలుగులో భక్తి కవిత్వం సామాజిక విశ్లేషణ', పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం(ముద్రితం), ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్, 2015.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

'కన్నీరు ఉప్పుగా ఉంటుంది' కథా పరిశీలన

- నరకభోయిన రాము, పరిశోధకుడు, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళా పరిషత్.

గురజాడ దిద్దుబాటు కథతో ప్రారంభమైన కథ ప్రక్రియ నేటికి తన ప్రత్యేకతను కనుపరుస్తూనే వుంది. అటువంటి కథానికను సామాన్య ప్రజలకి అంటే విద్యార్హత లేనటువంటకి పామరులకు కూడా అర్థ మయ్యే రీతిలో సమాజంలో ఉన్నటువంటి సమస్యలను రుగ్మతలను తమ మాటల ద్వారానో, కవిత్వం ద్వారానో తెలియజెప్పె రచయితలు ఎంతో మంది ఉన్నారు. అటువంటి వారిలో డాక్టరు ఎమ్. సుగుణ రావు గారు ఒకరు అని చెప్పుటలో ఎటువంటి సందేహం లేదు. మన చుట్టు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ఇతివృత్తంగా తీసుకొని తనదైనా శైలీలో రచన చేయుటలో పేరెన్నిక నొందున వారు డాక్టరు ఎమ్. సుగుణ రావు గారు. చిన్న చిన్న పదాలను వాక్యాలుగా మలచి ఆ వాక్యాలతో ఒకటి లేక రెండు పేజిలలో కథాసారాంశమంతా ఇమిడింప చేయటంలో డాక్టరు ఎమ్. సుగుణ రావు గారు దిట్ట. అలా ఆయన కలం నుండి జాలువారిన ముత్యాలలో ఒకటైన అణిముత్యం 'కన్నీరు ఉప్పుగా ఉంటుంది'. ఈ కథలో శ్రమదోపిడిని, శ్రామికుల కష్టాలను, వారి అనుభవిస్తున్న బాధలను కళ్ళకు కట్టినట్టిగా చూపించారు రచయిత.

రచయిత పరిచయం :

డా॥. ఎం. సుగుణరావుగారు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో జన్మించారు. అక్కడే పెరిగారు. వెటర్నరీ సైన్సులో మాష్టర్ డిగ్రీ పూర్తి చేశారు. కొంతకాలం శ్రీకాకుళం జిల్లాలో వెటర్నరీ డాక్టరుగా పనిచేశారు. తరువాత ఎస్సూ్యరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగిగా జాయినై అంచలంచెలుగా ఎదిగి జనరల మేనేజర్‌గా ఉద్యోగవిరమణ పొంది విశ్రాంతి తీసుకొంటున్నారు. సాహిత్యంపై మక్కువతో రెండువందలకు పైగా కథలు రాయగా వాటిని వివిధ పత్రికల వారు ప్రచురించారు. జాబిలమీద సంతకం, నేలకు దిగిన నక్షత్రం వంటి కథా సంకలనాల్ని ప్రచురించారు. అనేక కథలకు బహుమతులు కూడా అందుకున్నారు.

కథా పరిచయం :

2015వ సంవత్సరములో 'రంజనీ - రాయప్రోలు రామకృష్ణయ్య' స్మారక కథానికల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ. 'శ్రమను దోచుకుంటున్నారు' అని శ్రీశ్రీ అన్నట్టుగా ఈ కథలో శ్రామికుల యొక్క కష్టాన్ని, వాళ్ళు పడుతున్న ఇబ్బందుల్ని (ఉప్పు తయారు చేసే కార్మికులయొక్క జీవనవిధానం) గురించి వివరించి, శ్రమైక జీవితాన్ని తన యొక్క శైలిలో చక్కగా వివరించారు రచయిత.

కథా సంగ్రహం :

కథలో ముఖ్యపాత్రలు లక్ష్మీపతిరావు, అతని కూతురు హేమంతి మరియు డాక్టరు పైడితల్లిలు. లక్ష్మీపతిరావు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని ఓ తీర ప్రాంతం. వాళ్ళ తాతల నుంచి తండ్రి వరకు సముద్ర నీటి నుంచి ఉప్పు తయారు చేసి అమ్ముకుంటుంటారు. లక్ష్మీపతిరావు తండ్రి తీర ప్రాంతంలో కొన్ని భూములు లీజుకు తీసుకొని ఉప్పు పండిస్తుంటాడు. అయితే దళారుల చేతిలో పడి కష్టానికి తగిన ఫలితాన్ని పొందలేకపోతుంటాడు. అయినప్పటికీ ఎలాగోలా కష్టపడుతూ కొడుకు లక్ష్మీపతిరావుని బాగా చదివిస్తాడు. లక్ష్మీపతిరావు కూడా ఉన్నదాంట్లోనే సర్దుకుంటూ ఐఐటి ముంబైలో ఇంజినీరిగ్ పూర్తి చేసి విదేశాల్లో స్టూనర్స్ యూనివర్సిటీ నుంచి బిజినెస్ మేనేజ్‌మెంట్లో డిగ్రీ సంపాదిస్తాడు. అనంతరం అక్కడే ఉన్నత ఉద్యోగంలో స్థిరపడతాడు. అతనిలోని తెలివి తేటలను చూసిన ఓ పారిశ్రామిక వేత్త లక్ష్మీపతిరావుని

అల్లుడిగా చేసుకుంటాడు. ఈ వ్యాపారవేత్త ఆంధ్ర ప్రదేశ్‌లోని ఓ గ్రామంలో పుట్టి పెరిగినప్పటికీ అమెరికాలో బాగా డబ్బు సంపాదించి ఎన్నో పరిశ్రమలు స్థాపించాడు. అతను లక్ష్మీపతిరావుకి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేసే సమయంలో ఇండియాకి వస్తాడు. ఉప్పు పండిస్తున్న లక్ష్మీపతిరావు తండ్రిని, వాళ్ళ ఆర్థిక స్థితిగతులను చూసి లక్ష్మీపతిరావును అమెరికాలోనే స్థిరపడే కండీషన్ మీద కూతుర్నిచ్చి వివాహం చేస్తాడు. ఆ వ్యాపారికి సంతానం ఒక్కగాని ఒక్క కూతురు అవ్వడం వలన అతని ఆస్థిఅంతస్థులతో పాటు పరిశ్రమల అన్నింటిని కూడా లక్ష్మీపతిరావుకు అప్పజెప్పబడతాయి. లక్ష్మీపతిరావు తల్లిదండ్రులను, స్వగ్రామాన్ని, అక్కడ పరిస్థితులను మరిచి అమెరికాలో సెట్లయిపోతాడు. కొన్ని సంవత్సరాల తరువాత హైదరాబాద్‌కు వస్తాడు.

లక్ష్మీపతిరావుకు ఇద్దరు కొడుకులు, ఒక్క కూతురు సంతానం. కొడుకులు అమెరికాలో వ్యాపారంలో స్థిర పడితే కూతురు లండన్ ఫిలిమ్ స్కూల్ శిక్షణ తీసుకొని రూరల్ ఇండియా పేరుతో ఓ మంచి డాక్యుమెంటరి తయారు చేస్తుంది. అందులో భాగంగా తండ్రి స్వగ్రామానికి వచ్చి అక్కడ పరిస్థితులను చూస్తుంది. అక్కడ పేదలకు వైద్యం చేస్తున్న డాక్టరు పైడితల్లి ప్రేమిస్తుంది. అయితే పైడితల్లి మాత్రం ఆమెను ప్రేమించడు. లక్ష్మీపతిరావు కూతురికి అమెరికాలోనే తనలానే వ్యాపారాల్లో స్థిరపడ్డ ఓ వ్యాపారి కొడుకిచ్చి పెళ్లి చేయాలని నిర్ణయించుకుంటాడు. అయితే కూతురు హేమంతి స్వగ్రామంలోని డాక్టరు పైడితల్లిని ప్రేమించానని అతన్నే పెళ్లి చేసుకుంటానని అంటుంది. దానితో లక్ష్మీపతిరావు గుండెల్లో గుబేలుమంటుంది. వెంటనే హైదరాబాద్ నుండి స్వగ్రామినికి వెళ్లి ప్రజాసేవ చేస్తున్న డాక్టర్ పైడితల్లిని కలుస్తాడు. తన కూతురు పెళ్లి చేసుకోవడానికి డాక్టరు పైడితల్లి ముందుకు రావడం లేదన్న విషయాన్ని పైడితల్లి నోటినుంచే విని కుమార్తెకు అమెరికాలోని వ్యాపారస్తుల కుటుంభానికి సంబంధించిన యువకునితో వివాహం చేయడానికి వచ్చిన దారినే వెళ్లిపోతాడు.

కథా సమీక్షా :

కన్నీరు ఉప్పగా ఉంటుంది అనే వాక్యం వాచ్యార్థమే అయినా! శీర్షిక పరంగా రచయిత ప్రయోగించిన తీరులో వ్యంగ్యార్థం చోటుచేసుకోవడం కనిపిస్తుంది. కథకు సంబంధించిన ఇతివృత్తం సముద్రపు నీటిలో ఉప్పు తయారు చేసే శ్రామికుల కష్టము, శ్రమదోపిడికి సంబంధించినది. సమాజంలో మనుషులు తాము వండుకునే ప్రతీ ఒక్క వంటలో ఉప్పును వేసుకుంటారు. ఆహార పదార్థలు ఎన్నో విలువ కలిగిన దినుసులు వేసి ఎంత గొప్పగా తయారు చేసుకున్న వాటిలో తగిన మోతాదులో ఉప్పు పడకపోతే అంత విలువైనా పదార్థలు వేసి వండిన వంటలకు కావలసిన రుచి రాదు.ఈ విషయాన్ని బట్టి సమాజంలోనే కాదు ప్రపంచలో అందరికి ఉప్పు అవసరం ఎలాంటిదో అర్థమవుంతుది. అలాంటి ముఖ్యమైన ఉప్పును తయారు చేసే శ్రామికుల జీవితంలో ఎలాంటి దుర్భర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయో పరిశీలించి రచయిత ఈ కథను రాసారని చెప్పవచ్చు. ఉప్పు తయారు చేసేది సముద్ర తీర ప్రాంతంలోనే. అందులో పనిచేసే శ్రామికుల ఎన్నో కష్టాలు పడితేగాని ఆ ఉప్పు తయారు అవ్వదు.

తరువాత బడా బాబులు కంపెనీలో ప్రాసెస్ చేయబడి అందమైన పొట్లాలతో ప్రజల్లోకి వస్తుంది. ప్రజలంతా అంతమైన పొట్లాలనే చూస్తుంటారు కాని దాని వెనుక ఉన్న శ్రామికుల త్యాగం గురించి మాత్రము ఆలోచించరు. శ్రీశ్రీ గారు కూడా శ్రామికులకు జరుగుతున్న అన్యాయాని గురించి తన మహాప్రస్థానంలో దేశ చరిత్రలు అనే ఖండికలో ఇలా వాపోయారు.

నైలునదీ నాగరికతలో
సామాన్యుని జీవనమెట్టిది?
తాజ్‌మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?

సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుల సహసమెట్టిది?
ప్రభువెక్కిన పల్లకి కాదోయ్
అది మోసిన బోయిలెవ్వరు?

అంటూ శ్రమ దోపిడీని, శ్రామికులకు దక్కకున్న గౌరవాన్ని గూర్చి మహాప్రస్థానంలో ప్రస్తావించారు. పై వాఖ్యాల్ని చూస్తే సందర్శకులంతా కూడా తాజ్‌మహల్ అందాన్ని చూస్తారు. గాని అది అందమైన కళాఖండంగా రూపుదిద్దుకోవడానికి ఎంతమంది శ్రామికులు కష్టపడ్డారో ఆలోచించరు. అలాగే రాజులకు రాజులకు మధ్య జరిగిన యుద్ధాలలో రాజుల గూర్చి గొప్పగా చెప్పుకుంటారు గాని ఆ రాజుల విజయం సాదించడానికి కష్టపడ్డ సామాన్య బంటులు, వారి ప్రాణ త్యాగాలు గుర్తుకురావు, రాణులు ఊరెగుతున్న పల్లకి అందాలను, రాణులను వర్ణించే లోకం అది మోస్తున్న బోయీల కష్టాన్ని స్మరణకు తెచ్చుకోరు అనట్లుగా అర్ధం చెప్పవచ్చు. అలాగే ఈ కథలో కూడా అందరం వాడే ఉప్పు తయారి కావడానికి శ్రామికుల పడే కష్టాన్ని తెలుసుకోవాలన్న ఉద్దేశ్యముతో కథా రచయిత డాక్టరు ఎమ్. సుగుణ రావు గారు దానికి సంబంధించిన అంశాలను ఈ కథకు ఇతివృత్తంగా తీసుకున్నారు. దానికి చిన్న వన్‌సైడ్ లవ్ స్టోరిని జతచేసి చక్కని సామాజిక స్పృహ గల కథగా తీర్చిదిద్దారు. అదే సమయంలో తల్లిదండ్రులను, తల్లిలాంటి మాతృగ్రామాని (స్వగ్రామం) మర్చిపోయిన లక్ష్మీపతిరావులాంటి కృతఘ్నులను కూడా ఈ కథలో పాత్రలగా ప్రవేశపెట్టారు.

మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లుగా గనిలో, వనిలో, కార్ఖానాలో పనిచేసే శ్రామికుల శ్రమకు తగిన ప్రయోజనాన్ని ఎలా పొందలేకపోతుంటారో అలాంటి పరిస్థితే ఉప్పు తయారు చేసే పనిలో పాల్గొనే శ్రామికుల పరిస్థితి కూడా. అలాంటి శ్రమదోపిడికీ గురి అవుతున్నారని ఈ కథలో రచయిత తెలియజేస్తున్నారు. ఈ కథ ద్వారా ఉప్పు తయారు చేసే శ్రామికుల దోపిడికి సంబంధించిన భయంకర సత్యాలు ఇలా తెలుస్తున్నాయి. ఉప్పు పండించే కార్మికులు నిరంతరం ఆ ఉప్పుతో మమేక మవ్వడం వల్ల వాళ్ల జీవిత కాలం తగ్గిపోతుందని, ఆ కార్మికుల సగటు ఆయుర్ధాయం 60సం॥లోపే అన్న విషయం రచయిత తెలియజేస్తున్నాడు. బహుశా రచయిత ఈ అంశాలను ఆరోగ్య సంబంధమైన సమాచార పత్రిక నుంచి స్వీకరించి ఉండవచ్చు. ఉప్పు పండించే శ్రామికుల పరంగా వాళ్ల జీవితాలకు జరిగే భయకర సత్యంగా పెర్కొనవచ్చు అలాగే సదరు కార్మికుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో ఈ కథలోని ఓ ఉదహరణని చూస్తే అర్ధమవుతుంది. డాక్టరు పైడితల్లి లక్ష్మీపతిరావుకి ఉప్పు పండించే ఓ శ్రామికుడి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో తెలియచేసారు. "చూడండి ఆ బెడ్ మీద పేషంట్ ఉప్పు మడిలో పనిచేసే కార్మికుడు. ఉప్పు నీటిలో బాగా నానిన కాళ్లు, అవి సెప్టెక్ అయిపోయాయి. కారణం ఇతని డయాబెటిస్.అతనికి కాళ్లు తొలగించాల్సిన పరిస్థితి. ఎంతమందో? మనం ఆహారంలో ఉప్పుకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తాము మరి ఆ ఉప్పు పండించే కార్మికుల గురించి ఎప్పుడైనా ప్రశ్నించుకున్నామా?" అని ప్రశ్నించడం గమనించవచ్చు. అంటే ఉప్పు పండించే పనిలో శ్రామికుల ఆయుర్ధాయం తగ్గిపోవడం ఒక నష్టమైతే, రెండవ నష్టం ఉప్పు నీటిలో నిరంతరం కాళ్లు నానడం వల్ల మరి కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదురై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుటారు. అదే షుగర్ పేషెంట్ అయితే ఆ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుదో ఊహించుకోవచ్చు.

కథ ప్రకారం చూస్తే కథలో ముఖ్యపాత్ర డాక్టరు పైడితల్లి, మరో ముఖ్యపాత్ర లక్ష్మీపతిరావు. లక్ష్మీపతిరావు తండ్రి ఉప్పు పండించే శ్రామికుడు. ఉప్పు పండించే కయిలని కొన్నింటిని లీజుకు తీసుకొని ఉప్పు పండిస్తుంటారు. పంటలు వేసి పండించే రైతులకు దళారులవల్ల ఎలా గిట్టుబాటు ధర లభించదో అలాగే ఉప్పు తయారిలో పాల్గొన్న శ్రామికులకు కూడా సరైన కూలీ గిట్టదు. కారణం మధ్య దళారి వ్యవస్థ ఈ కథలో రచయిత సూచించిన మరో విషయం లక్ష్మీపతిరావు లాంటి స్వార్ధపరులు భాగా

సంపాదించిన తరువాత కూడా తన గ్రామానికి ఆ గ్రామంలోని ప్రజలకు అవసరమైన రీతిలో సహాయ సహకారాలు అందించకపోవడం. లక్ష్మీపతిరావు ఓ ఉప్పు పండించే శ్రామికుని కుమారుడు. తండ్రి ఎంతో కష్టపడి అతన్ని చదివిస్తాడు. లక్ష్మీపతిరావు కూడా కష్టపడి పైకొచ్చి అమెరికాలో ఉద్యోగం చేస్తుంటాడు. అదృష్టం కలిసి వచ్చి ఓ పెద్ద వ్యాపారి కుమార్తెను వివాహం చేసుకుంటాడు. ఎన్నో సంపదలు, ఎన్నో వ్యాపారాలు అతని ఆధీనంలోనికి వస్తాయి. బాగా డబ్బు సంపాదిస్తాడు కానీ తన తండ్రి కాని, తన తండ్రిలా కష్టపడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్వగ్రామస్తులకు గాని ఎలాంటి సహాయం చేయడు. తన బిడ్డలనయితే ఆ గ్రామం వైపుకు కూడా వెళ్లనీయుడు. కారణం ఆ గ్రామంలో సౌకర్యాలేమి మద్య తన బిడ్డలు ఇబ్బందులు ఎదుర్కోంటారేమో అన్న ఉద్దేశ్యం అతన్నిలో ఉంటుంది. అతని కూతురు తనలా కాకుండా కష్టం, సుఖాన్ని గమనిస్తుంటుంది. ఈ కథలోనే రచయిత ఓ ఆదర్శవాది డాక్టరు పైడితల్లిని పరిచయం చేస్తాడు. పైడితల్లి తండ్రి కూడా గ్రామంలో ఉప్పు పండించే రైతే. ఎంతో కష్టపడుతూ తండ్రి పైడితల్లిని చదివిస్తాడు. ఆ గ్రామంలో చాలా మంది ఉప్పు పండించే రైతులు తలా ఒక్క రూపాయి వేసుకొని పైడితల్లి చదువుకు ఖర్చుపెడతారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయెట్ చదువుతాడు. ఎన్నో కార్పోరేట్ ఆసుపత్రులు పిలుస్తున్న వెళ్లకుండా స్వగ్రామంలోనే వైద్య సేవలు అందిస్తుంటాడు. అతనికి వేరే సంస్థలో కాని, అమెరికాలాంటి దేశాల్లో కాని ఎన్నో మంచి అవకాశాలు ఉన్న సరే స్వగ్రామంలోనే ఉండి తన చదువుకు సహాయ పడిన గ్రామానికి, గ్రామస్థులకు అవసరమైన రీతిలో వైద్య సేవలు అందించాలని నిర్ణయించుకుంటాడు. నిజానికి పైడితల్లిని చదవించిన గ్రామస్థులందరూ పైడితల్లి కోర్సు ముగించుకొని వచ్చే సమాయానికి చనిపోయివుంటారు. వాళ్ల కోవలోనే అతని తండ్రి కూడా. అయినప్పటికి గ్రామస్థులకు గ్రామస్తులు కష్టపడుతూనే తనకు చేసిన సహాయానికి ప్రతిగా ఈ గ్రామస్తులకే తన వైద్య సేవలు అందించాలని నిర్ణయించుకుంటాడు. ప్రత్యేకించి ఉప్పు పండించే శ్రామికుల విషయంలో అవసరమైన వైద్య సేవలు అందించడానికి గ్రామములోనే ఉండిపోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ విషయాన్నే పైడితల్లి లక్ష్మీపతి రావుకు చెప్పిన మాటలు ఇలా వుంటాయి. "సార్ మానాన్న ఈ ఊరిలోనే ఉప్పు పండించేవాడు. ఎంతో కష్టపడుతూ నన్ను చదివించాడు. ఈ ఊరిలో చాలా మంది నా చదువు కోసం తలో రూపాయి ఇచ్చారు. అలా ఇచ్చిన వాళ్లు ఎవరూ లేరు. మా నాన్నతో సమా అంతా యీ లోకాన్ని విడిచిపెట్టారు. కారణం నిరంతరం ఉప్పుతో మమేకమైన వారి జీవిత కాలం తగ్గపోయింది. ఉప్పు పండించే కార్మికుల సగుట ఆయుర్ధాయం 60సంవత్సరాల లోపే! అందుకే వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే కార్యాక్రమాలు నేను చేస్తున్నాను. అలా నేను ఈ ఊరి రుణం తీర్చుకోవాలి" అన్నాడు. ఈ మాటలను బట్టి డాక్టరు పైడితల్లి పాత్రలోని కృతజ్ఞతా భావం ఎలాంటిదో అర్ధమవుతుంది. ఇది ఒక అంశమైతే అతని ఆదర్శభావాల్లో చెప్పుకోదగ్గ కోణం మరోకటి ఉంటుంది. లక్ష్మీపతిరావుకు ఇద్దరు అబ్బాయిలు, ఒక్క అమ్మాయి సంతానం. కొడుకులిద్దరు అమెరికాలో తండ్రికి సంబంధించిన వ్యాపారాలు చూసుకుంటుంటారు. కూతరు హేమంతి మాత్రం లక్ష్మీపతిరావు కంటే కుంచెం మానవత్వం కలిగిన యువతిగా కన్పిస్తుంది. హేమంతి లండన్ ఫిలిమ్ స్కూల్లో శిక్షణ తీసుకొని డాక్యుమెంటరి సినిమాలు తీయ్యడం హాబీగా పెట్టుకుందే కాని, అన్నల్లాగా సంపాదనకు, వ్యాపారాల జోలుకు వెళ్లలేదు. తండ్రి సలహాననుసరించి రూరల్ ఇండియా పేరుతో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పల్లెటూరులన్ని తిరిగి ఓ డాక్యుమెంటరి ఫిలిమ్ తయారు చేస్తుంది. అందులో భాగంగా స్వగ్రామంలో అడుగుపెట్టిన తరువాత అక్కడ డాక్టరు పైడితల్లి పరిచయం అవుతాడు. డాక్టరు పైడితల్లి మండలంలోని 24 గ్రామాలలో కేవలం

ఉప్పు పండించే రైతుల కుటుంబాలకే సేవలందిస్తుంటాడు. తన వైద్య సేవల వల్ల ఆ ప్రాంతంలో శిశు మరణాలు తగ్గాయి. ఈ అంశాలన్ని కూడా హేమంతి డాక్యుమెంటరి ఫిలిమ్‌లో చోటుచేసుకుంటాయి. అలా ఒక నదుద్దేశ్యంతో వైద్యసేవలందిస్తున్న డాక్టరు పైడితల్లిలోని ఆదర్శభావాలను గమనించిన హేమంతి పైడితల్లిని ప్రేమించడం మొదలుపెడుతుంది. కానీ పైడితల్లి మాత్రం హేమంతిని ప్రేమించడు. కారణం డాక్టరు పైడితల్లి ఎన్నో అభ్యుదయ భావాలు కలిగి స్వగ్రామంలోని వైద్య సేవలు అందించాలన్న ఆశయం కలిగి ఉండటం ఒకటయితే, రెండవది సామాజిక న్యాయం పరంగా హేమంతి సంబంధం తనకు ఏ మాత్రం ఉపయోగ పడదన్నది. ఎందుకంటే లక్ష్మీపతిరావు ఆమెరికాలో డాక్టరు పైడితల్లికి ఎంతోమంచి ఆసుపత్రి నిర్మించి ఇవ్వగలడు, అవసరమైన రీతిలో ఎంతైనా పైడితల్లి వైద్య ఆసుపత్రి కోసం వేచ్చించగలడు కానీ పైడితల్లి స్వగ్రామం, సొంత మనుషులను విడిచి ఎక్కడికి వెళ్లకూడదని నిర్ణయించుకున్న వ్యక్తి. ఈ కారణం దృష్ట్యా హేమంతి అతన్ని ప్రేమిస్తున్న అతను మాత్రం ప్రేమించడం ఇలా ఈ కథలో లక్ష్మీపతిరావు ఆస్తులు అంతస్థులకు కట్టుబడి ఉంటే డాక్టరు పైడితల్లి మాత్రం ఎన్నో కష్టాలు పడి తనను పెంచి పెద్ద చేసిన గ్రామస్తులకే తన సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకోవడం. ఇలా ఈ కథలో రచయిత ఉప్పు పండించే రైతులు, వాళ్ల నిక్రుష్ట జీవిన విధానం, వాళ్లను దళారులు దోచుకునే అంశాన్ని ఇతివృత్తంగా తీసుకొని దానికి అనువైన రీతిలో పాత్రలను ప్రవర్తింప చేసి కథను మంచి సామాజిక విలువలున్న కథగా తీర్చిదిద్దారు.

ఆధార గ్రంథాలు :

1. తెలుగు కథానికి స్వరూస్వభావాలు- డాక్టరు పోరంకి దక్షిణామూర్తి.
2. మహాప్రస్థానం - శ్రీశ్రీ
3. రంజనీ రాయప్రోలు కథా సంకలనం - రంజని రాయప్రోలు, రామకృష్ణయ్య సాహితి సంస్థ.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ సాహితీ స్మరణీయులు - తొలి తెలుగు కథా రచయిత్రి అచ్చమాంబ

- రమావత్ రజిత, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.

తెలంగాణ ప్రాంతంకు వచ్చిన విదుషీమణి బండారు అచ్చమాంబ (1874-1905), వీరి తల్లిదండ్రులు కొమర్రాజు గంగమాంబ, వెంకటప్పయ్య పంతులు.

కుటుంబ నేపథ్యం :

అచ్చమాంబ ఆరేళ్ళ వయసులో ఉన్నప్పుడే తండ్రీ చనిపోయారు. తల్లి గంగమాంబ తన భర్త మరణం తో తన ఇద్దరు పిల్లలతో సవతి తల్లి కొడుకు కొమర్రాజు శంకరరావు ఇంటికి వెళ్లారు.

వివాహం :

అచ్చమాంబ గారి భర్త పేరు బండారు మాధవరావు. అతడిది నందిగామ తాలుకా కంచెల గ్రామం. కాగా నల్లగొండ జిల్లా దేవరకొండలో ఉండేవాడు. వీరు నిజాం సర్కారులో ఇంజనీర్‌గా పనిచేసారు. మాధవరావు కు అప్పటి ఒక వివాహం అయ్యింది. ఒక కూతురు కూడా ఉంది. ఆమె పేరు మీనాక్షి. ఈమె, అచ్చమాంబ దాదాపు ఒకే వయసు కలవారు. దురదృష్టవశాత్తుగా మాధవరావు భార్య చనిపోగా మాధవరావు అతని మేడకోడలు వరుస అయిన అచ్చమాంబను వివాహం చేసుకున్నారు. అప్పుడు అచ్చమాంబ వయసు పదెండ్లు మాత్రమే. సవతి కూతురు మీనాక్షి కీ కూడా 10 ఏండ్లకే వివాహం అయ్యింది. కానీ విధికృతం ఆమె భర్త తొందరగానే చనిపోయారు. ఆ స్థితిలో మీనాక్షీ కీ అచ్చమాంబ అండగా నిలిచారు.

సంతానం :

అచ్చమాంబ కు ఒక కుమారుడు మరియు కుమార్తె కలిగారు. కానీ విధి క్రూరమైనది. చిన్న వయస్సు లోనే హఠాత్తుగా కుమారుడు, కుమార్తె మరణించడంతో అచ్చమాంబ తీవ్రమైన ఆవేదనకు లోనైయ్యారు. ఆ భాధ నుండీ కోలుకోవడం కోసం అనాథ పిల్లలను చేరదీసి సొంత పిల్లలాగే పెంచి చదువు చెప్పించారు.

చదువు :

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం కూర్చిన కొమర్రాజు లక్ష్మణ రావు వీరి తమ్ముడు. అచ్చమాంబ పెద్దగా చదువుకోలేదు. కానీ తన తమ్ముడికీ చదువు చెప్పించారు. తమ్ముడు ఇంట్లో చదువుకునేటప్పుడు అతని పక్కన కూర్చోని హిందీ, తెలుగు భాషలు నేర్చుకుంది. కోమర్రాజు లక్ష్మణ రావు తన అక్క పై వున్న ఆప్యాయతతో తన కూతురికీ వాళ్ల అక్క పేరే (అచ్చమాంబ) పెట్టుకున్నారు.

అచ్చమాంబకు వివాహం తర్వాత మకాం విదర్భకు మారింది. అచ్చమాంబ భర్త వృత్తి రీత్యా అనేక ప్రాంతాలు తిరిగేవాడు. అ క్రమంలోనే నాగపూర్ కు కూడా వెళ్ళారు. ఇలా ఇంగ్లీషు, గుజరాతీ వంటి అనేక భాషలో ప్రవేశం సంపాదించారు అచ్చమాంబ.

రచనలు :

కథలు :

ప్రేమ పరీక్షణము (1898)
ఎరువు సొమ్ము పరువు చేటు (1898-అలభ్యం)
ధన త్రయోదశి
గుణవతియగు స్త్రీ (1901,మే)
లలితాశారదులు
జానకమ్మ (1902,మే)
దంపతుల ప్రథమ కలహం (1902,జూన్)
సత్పాత్ర దానము (1902)
స్త్రీ విద్య (1902)
భార్య భర్తల సంవాదము (1903, జూలై)

అద్దమును, సత్యవతియును (1903)
బీద కుటుంబం (1904)

ఇతరుములు :

అబలా సచ్చరిత్ర రత్నమాల
క్రోషా అల్లిక మీద పుస్తకం (అలభ్యం)
ఊలు అల్లిక మీద పుస్తకం (అలభ్యం)
శతకం (అలభ్యం)

తెలుగులో తొలి కథా వివాదం :

తెలుగులో తొలికథ ఏదీ అనీ చర్చ జరిగినప్పుడు విస్మరణ కు గురిఅయిన వారు అచ్చమాంబ. గురజాడ దిద్దుబాటు కథను తొలి కథగా చెప్పిన పరిశోధకులు అచ్చమాంబ రచనలను పరిగణనలోకి తీసుకొకపోవడం శోచనీయం. అంతే కాదు బండారు అచ్చమాంబ కథల్లో కూడా అన్నీ లభ్యం కాకపోవడం కు కూడా దీనికి కారణం కావచ్చు.

అచ్చమాంబ కథల్లో కూడా ఏదీ మొదటిది అనే వివాదం కూడా కలదు. నూరేళ్ల పంట కథా సంకలనం లో సంపాదకురాలు భార్గవీ రావు గారు ముందుమాటను రాస్తూ స్త్రీ విద్య మొదటి కథగా నిర్ధారించారు. ధనత్రయో దశి కథ నే తొలి కథ అనీ స్త్రీవాద పత్రిక అయిన భూమిక పత్రిక లో పి.సత్యవతి గారు అభిప్రాయ పడ్డారు. అయితే బండారు అచ్చమాంబ గారు రాసిన మొట్టమొదటి కథ రాయసం వెంకట శివుడు సంపాదకత్వంలో వెలువడిన తెలుగు జనాన పత్రికలో 1898 జూలైలో ప్రేమ పరీక్షణం, అలాగే 1898 లో సెప్టెంబర్ లో ఎఱువు సొమ్ము పరువు చేటు పేరిట అచ్చయ్యాయి. పై విషయాన్నీ స్వయంగా వెంకట శివుడు 1945 లో హైదరాబాద్ నుంచి వెలువడిన తెలుగు తల్లి పత్రిక కొమర్రాజు లక్ష్మణ రావు స్మారక సంచిక లో రాసారనీ అయితే అది అందుబాటులో లేకపోవడం వలన తెలుగు తల్లి పత్రికలోనే మే నేలలో అచ్చయిన గుణవతియగు స్త్రీ ని మొట్టమొదటి కథ గా స్వీకరించాలిసి వస్తుందనీ సంగిశెట్టి శ్రీనివాస్ ఒక పరిశోధక వ్యాసంలో అభిప్రాయపడ్డారు.

అచ్చమాంబ కథల సేకరణ :

కథా నిలయం ట్రస్టు వారు 2008 లో తొలి తెలుగు కథలు- ఏడు అభిప్రాయాలు పుస్తకంలో అచ్చమాంబ గారి ధనత్రయోదశి , స్త్రీ విద్యలను ప్రచురించారు. ఈ రెండు కథలే మొదటగా ప్రచురితం అయ్యాయి.

ఆ తర్వాత బండారు అచ్చమాంబ రాసిన 12 కథలలో 10 కథలను అన్వేషి లైబ్రరీ లోని గృహలక్ష్మీ పత్రిక నుంచి మరియు వివిధ పత్రికల నుంచి సంగిశెట్టి శ్రీనివాస్ గారు సేకరించారు. వీటినే బండారు అచ్చమాంబ తొలి తెలుగు కథలు పేరిట వెల్లడించారు. ఆ తర్వాత ప్రేమ పరీక్షణము, ఎఱువు సొమ్ము పరువు చేటు అనే రెండు కథలను కూడా సంగిశెట్టి సేకరించారు.

అచ్చమాంబ కథలు :

అచ్చమాంబ 1902 నవంబర్ నెలలో గురజాడ కంటే ముందుగానే ధనత్రయోదశి కథను హిందు సుందరి పత్రికలో ప్రచురించారు. అయితే ఈ కథ గ్రాంథిక భాషలో కలదు. ధన త్రయోదశి కథలో బొంబాయి వలస వెళ్లిన స్త్రీల మానసిక సంఘర్షణని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా గుణం ప్రధానం అనీ చెప్పే కథ ఇది. గుణవతి యగు స్త్రీ కథలో పురాణ కథను తీసుకొని ఆధునిక కాలం కు ఆపాదించారు. లలితా శారదలు అనే కథ బాలలకు చెందిన కథ. ఇందులో ఈర్ష్య గల మిత్రురాలిని మార్చిన స్నేహితురాలి కథ కలదు. జానకమ్మ కథలో అమ్మాయిలకు చదువు చేప్పిస్తే ఎలాంటి చైతన్యం ఉంటుందో తెలిపారు. చదువుంటే స్త్రీలు సొంత కాళ్లపై నిలబడగలరనీ స్త్రీ విద్య కథలో చెప్పారు. చిన్న చిన్న విషయాలు దాంపత్య జీవితంను ఎలా చికాకు పరుస్తాయో దంపతుల ప్రథమ కలహాల కథలో కలదు. పాత్ర దానం వద్దనీ సత్పాత్ర దానం కథను రాసారు.వాస్తవ చిత్రణ నేపథ్యంలో సాగిన కథ బీద కుటుంబం.ఈ కథ ద్వారా స్త్రీల వల్లనే కుటుంబ అస్తిత్వం పరువు, మర్యాదలు నిలబడతాయనీ కథ సాగుతుంది.

అబల సచ్చరిత్రా మాల :

అబలా సచ్చరిత్రా మాల గ్రంథంలో సుమారు 1000 సంవత్సరాల కాలంలో ప్రసిద్ధికెక్కిన చారిత్రక భారత స్త్రీల కథలున్నాయి. ఈ గ్రంథంను కందుకూరి వీరేశలింగం తన చింతామణి ముద్రణాలయం తరుపున ప్రచురిం చారు. ఈ గ్రంథం రెండు భాగాలుగా కలదు.బండారు అచ్చమాంబ గారి సచ్చరిత్ర పుస్తకం కోండవీటి సత్యవతి గారి సంపాదకత్వంలో ప్రచురితం అయ్యింది.

సంఘ సేవ :

1902లో అచ్చమాంబ గారు ఓరుగంటి సుందరి రత్నమాంబతో కల్సి మచిలీపట్నంలో మొదటి మహిళ సమాజం బృందావన స్త్రీల సమాజంను స్థాపించింది. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఎన్నో స్త్రీల సంఘాలు ఏర్పరిచారు. 1902లో కాంగ్రెసు మహా సభలు మధ్యప్రదేశ్‌లో జరిగాయి. ఆ సభలకు అచ్చమాంబ హాజరయ్యారు. అప్పుడు మధ్యప్రదేశ్ లోని బిలాస్పూర్‌లో ఉన్నారు. అక్కడ ప్లేగు వ్యాధి తీవ్రంగా ప్రబలింది. అచ్చమాంబ సేవా ధర్మంతో ఎవ్వరూ చెప్పినా వినకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవ చేసారు. దాంతో ఆమెకు ప్లేగు వ్యాధి సోకి అది ముదిరి 1905 జనవరి 18న బిలాస్పూర్ లోనే మరణించారు. వైదిక, పౌరణిక, బౌద్ధ స్త్రీల చరిత్రలను గ్రంథస్థం చేయాలనీ బండారు అచ్చమాంబ ప్రయత్నించారు. కానీ ఆ సంకల్పం ప్రతి ఫలించకుండానే 30 యేళ్ల కే అర్ధాంతరంగామరణించారు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

'విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు' హాస్యం / వ్యంగ్యం

- దేవులపల్లి సాయికృష్ణ, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయము.

ఇంగ్లీషు భాషా వ్యామోహంపై విశ్వనాథ సత్య నారాయణ గారు సంధించిన వ్యంగ్యాస్త్రం "విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు". విశ్వనాథ వారు ఆధునిక తెలుగు సాహిత్య ప్రపంచాన్ని ఒక ఊపు ఊపిన కవి, రచయిత. విమర్శలో కూడా విశ్వనాథవారు తన విశ్వరూపాన్ని చూపించారు.

బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమం ముమ్మరంగా కొనసాగుతున్న తరుణంలో పుట్టి, పెరిగిన విశ్వనాథ ఆ జాతీయోద్యమంలో మమేకమై, బ్రిటీషు పాలన వలన మనదేశంలో, ప్రత్యేకించి ఆంధ్రదేశంలో వస్తున్న మార్పుల్ని గమనించాడు. బ్రిటీషు పాలన వలన మన భారతీయ సంస్కృతి ఎంత నలిగిపోయిందో గుర్తించిన విశ్వనాథ వారు ప్రాచీన సంప్రదాయాన్ని ఆచార వ్యవహారాల్ని యథాతదంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు. కవిత్వం, నాటకం మొదలైన సంప్రదాయ ప్రక్రియలలో అప్పటి వరకు రచనలు చేసిన విశ్వనాథ వారు వచన రచన అయిన నవలను తన భావజాలాన్ని వ్యక్తం చేయటానికి అనువైన ప్రక్రియగా భావించారు.

"విశ్వనాథ వారు సుమారు 58 నవలలు రాశారు. చారిత్రక నవలలు, సాంఘీక నవలలతో పాటు "పురాణ వైర గ్రంథమాల" పేరుతో భారతీయ చరిత్రకి కొత్తరూపు కల్పించటానికి, కొన్ని చారిత్రక సత్యాలను వెలికితీసే ప్రయత్నంగా నవలలు రాసి సంచలనం కలిగించారు. విశ్వనాథ కూర్చొని స్థిమితంగా రాసిన నవలలు చాలా తక్కువ. ఆయన చెప్పగా ఇతరులు రాసినవే ఎక్కువ. వీరు రాసిన 'వేయిపడగలు' వీరికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. ఇవేకాక వీరు హాస్య నవలలు కూడా రాశారు. ఇందులో చెప్పుకోదగ్గది 'విష్ణుశర్మ ఇంగ్లీషు శర్మ'. ఈ నవలలో ముఖ్యపాత్రగా రచయిత విశ్వనాథ సత్యనారాయణగారే ఉంటారు.

నవల ప్రారంభంలో విశ్వనాథ ఇంటికి అతని స్నేహితుడు వస్తాడు. అతను అభ్యుదయవాది. విశ్వనాథ వారికి అతని స్నేహితుడికి మొదట కొంత వాగ్వాదం జరుగుతుంది. అతను అభ్యుదయవాది, విశ్వనాథ సాంప్రదాయవాది కనుక విశ్వనాథ రచనలు అతనికి కోపం తెప్పిస్తాయి. ఈ కోపం అతని స్నేహితుడిది కాక అభ్యుదయ వాదులందరిదని విశ్వనాథ వారి భావన. అందుకే విశ్వనాథవారు 'నా రచనలు మీలాంటి వారికి కోపం తెప్పిస్తాయి కావున చదవకపోవడమే మంచిద'ని అతని స్నేహితుడికి చెప్పినట్లు తన రచనలను వ్యతిరేకించే వారికి చెప్తాడు. అతని స్నేహితుడు వారు రాసే కొత్త నవల గురించి చెప్పమనగా, అతనికి ప్రస్తుత నవల గురించి చెప్పడం ప్రారంభిస్తారు. ఒకరోజు మధ్యాహ్నం పడుకున్న విశ్వనాథవారికి కలలో పంచతంత్రం రాసిన విష్ణుశర్మ, భారతం రాసిన తిక్కన వస్తారు. సాధారణంగా మనకి ఒకరోజు వచ్చిన కల మర్నాడు కొనసాగడం అనేది జరగదు. ఆ విషయాన్ని విశ్వనాథ వారు ఇదే నవలలో 'నిద్రాదరిద్రుడు' అనే చిన్న హాస్య కథ ద్వారా తెలియ జేస్తారు. అలా విశ్వనాథవారికి ప్రతిరోజూ కల రావడం విశేషం. ఆయనకి వచ్చిన కలలే ఈ "విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు".

స్వర్గానికి వచ్చిన కొందరు ఆధునికులు విష్ణుశర్మ 'పంచతంత్రం' రాయలేదు, దాని కర్త తెలియదు అనే వాదనకు తెరలేపుతారు. అంతేగాక వారు వ్రాతపూర్వకమైన పత్రం ఇచ్చి, విచారించి తీరాలని ఇంద్రుడిని డిమాండ్ చేస్తారు. ఇంద్రుడు చేసేదేంలేక విష్ణుశర్మను విచారణ కోసం పిలిపిస్తాడు. అందులో డానియల్ (ధనియాలు అనే పదానికి వికృతిగా వర్ణించారు) అనే వ్యక్తి విష్ణుశర్మను చూసి "నీవా విష్ణుశర్మవు? నీవు కానేకావు. విష్ణుశర్మ ఇట్లా

ఉండనే ఉండడు. ఆయన నీతులన్నీ కథలలో చెప్పిన వాడు. ఇట్లా బొద్దల్లే ఉంటాడటయ్యా! బక్కపలుచగా చలాకీగా ఉంటాడు. అతని ముఖం చూస్తే తెలివి కొట్టవస్తుంది. నీ మొహంలో తెలివేలేదు. మేం ఒప్పుకోం'' అని అంటాడు. ఇలాంటి మాటలు అంటున్నా అక్కడే ఏమనకుండా ఉన్న ఇంద్రుడి మీద విష్ణుశర్మకు కోపం వచ్చింది. అపుడు ఇంద్రుడు ''వారిది కుతర్కం వారితో వాదించలేం. వారు కొన్ని రోజుల ఇక్కడ ఉండిపోతారు. వారితో నీకేంటి'' అని సర్ది చెబుతాడు. పంచతంత్రం విష్ణుశర్మే రాసాడని చెప్పడానికి దానిని అనువాదం చేసిన చిన్నయసూరి, కందుకూరి వీరేశలింగం పంతులు గారిని ఆ సభకు సాక్ష్యాల కోసం పిలిపించగా లాభం లేకపోతుంది. ఇందులో వీరేశలింగం పంతులు గారు హేతువాదులకి ప్రతీక. నీతిచంద్రిక విష్ణుశర్మ రాసాడని చిన్నయసూరి ఒప్పుకున్నా, విష్ణుశర్మే రాసాడని చెప్పడానికి సాక్ష్యం లేకపోవడం వలన వీరేశలింగం గారు ఒప్పుకోరు. అతను ఒప్పుకోకపోతే స్వర్గానికి వచ్చిన డానియెల్ మొ॥ ఆధునికులు కూడా ఒప్పుకోరు. పైగా వాళ్ళు మాట్లాడే ఇంగ్లీషు ఇంద్రుడికి కూడా అర్థం కాదు. అలా వారికి స్వర్గంలో ఉన్నప్పుడు కలిగిన ఇబ్బంది ఇంగ్లీష్ వచ్చి ఉంటే కానీ సరి చేసుకోలేనిది పరిస్థితి కలిగింది. ప్రస్తుత కాలంలో భూమిపైనే కాకుండా ఆఖరికి స్వర్గంలో కూడా ఇంగ్లీష్ కావాల్సి పరిస్థితి ఏర్పడిందన్నమాట. ఈ కారణంగా దేవేంద్రుడు విష్ణుశర్మను భూలోకానికి వెళ్ళి నీవే పంచతంత్రం రాసావనడానికి సాక్ష్యాధారాలు సంపాదించి, ఇంగ్లీషు భాషను నేర్చుకొని రమ్మని విశ్వనాథ సత్యనారాయణ వద్దకు పంపిస్తాడు. అలాగే ఇంద్రుడు విష్ణుశర్మతో 'ఇంగ్లీషు భాషలో దేవుడూ (GOD), కుక్క (DOG) ఒక్కటేనట. కుక్కని తిరగరాస్తే దేవుడు వస్తాడు. అది భలే గమ్మత్తైన భాష' అని నువ్వు ఆ భాషను నేర్చుకొని వచ్చి నాకు కూడా నేర్పు అని అంటాడు. అలా విష్ణుశర్మ ఇంగ్లీషు నేర్చుకుందామని విశ్వనాథ వారి ఇంటికి వస్తాడు.

కవిత్రంలో ప్రథముడైన నన్నయ కంటే తిక్కనకు స్వర్గంలో ఎక్కువ పేరు ప్రతిష్టలు ఉండేవి మొదట. కాని భూలోకంలో ఎవరో నన్నయపై వ్యాసం రాయడం వలన స్వర్గంలో ఉన్న నన్నయకు తిక్కనకంటే ఎక్కువ పేరు ప్రతిష్టలు వస్తాయి. ఇక్కడ నన్నయకు స్వర్గంలో పేరు తెచ్చిన వ్యాసం పేరు రచయిత చెప్పడు కాని అది వారు రాసిన 'నన్నయ ప్రసన్న కథా కలితార్థయుక్తి' అయిఉంటుంది. దీంతో తిక్కన కూడా తన భారతంపై వ్యాసం రాయించుకొని పేరుప్రతిష్టలు పెంచుకుందామని భూలోకంలో రచయిత ఇంటికి వస్తాడు. అలా వచ్చిన విష్ణుశర్మ, తిక్కనలు రచయితతో ఇంగ్లీషు నేర్చుకోవడంలో పడే పాట్లే ఈ నవల.

మొదట వీరిద్దరూ రచయిత కలలో దేవతా స్వరూపాలుగా వస్తారు. అనంతరం కొన్ని రోజుల తర్వాత మామూలు మనుషులుగా మారిపోతారు. విశ్వనాథ తిక్కనలకు ఇంగ్లీషు నేర్పే సందర్భంలో జరిగే ప్రతి వాగ్వాదంలో ఆధునికభావాలు కల వ్యక్తిగా కనిపిస్తాడు. మొదట స్నేహితుడితో జరిగిన వాగ్వాదంలో సంప్రదాయ వాదిగా కనిపించినా రచయిత వీరితో జరిగిన వాగ్వాదంలో అభ్యుదయవాదిగా అనిపించినా అది అభ్యుదయ వాదులను విమర్శించడానికే.

రచయిత ఇంగ్లీషు భాషను విష్ణుశర్మకి, తిక్కనలకు కూడా నేర్పించడం మొదలు పెడతాడు. ఇంగ్లీషులో ఉచ్చారణను బట్టి స్పెల్లింగ్ ఉండదు. స్పెలింగ్‌ను బట్టి ఉచ్చారణ ఉండదు. ఒక అక్షరం ఒక పదంలో ఒక రకంగా, మరో పదంలో అదే అక్షరం ఇంకో ఉచ్చరించడం ఉంటుంది. అందువలన రచయిత బోధించే ఇంగ్లీషుకి సంబంధించిన ప్రతివిషయాన్ని గురించి విష్ణుశర్మ ఎన్నో ప్రశ్నలు వేస్తాడు. అందులో ఉన్న లోపాలు బయట పెడతాడు. కొన్నింటికి వ్యంగ్యార్థాలు తీస్తాడు. ఇలా విష్ణుశర్మకే కాక తిక్కనకు కూడా అనేక సందేహాలు వస్తాయి.

ఇంగ్లీషులో ఉన్న వర్ణమాలల్లో రాయడానికి ఒకరకం, అచ్చుకు మరోరకం అక్షరాలు ఎందుకు? అందులో కూడా చిన్నవి, పెద్దవి ఎందుకు?

A, I - ఏకాక్షర పదాలు కాగా 'You' అనే పదాన్ని కేవలం 'యు' (U) ఉచ్చారణతో మాత్రమే పలుకుతున్నా అది ఏకాకక్షరం పదం ఎందుకు కాదు? అందులో ఉన్న ఇతర వర్ణాలను (Yo) ఉచ్చరించనపుడు వాటి లాభం ఏంటి?

భారతదేశంలోని భాషల్లోని అక్షరాలను వర్ణక్రమంలో ఎలా ఉచ్చరిస్తామో పదంలోకూడ అలాగే ఉచ్చరిస్తాం. కాని ఇంగ్లీషులో అలాకాదు. BAD - ఈ పదాన్ని మన భాషల ప్రకారం చదివితే 'బి ఎ డి' అనే చదవాలి. కాని ఇంగ్లీషు ప్రకారం 'బ్యాడ్' అని చదువుతాం. ఇందులో B - బకారానికి, D - డకారానికి, A - హ్రస్వ అకారానికి గుర్తులను అనుకొని విష్ణుశర్మ 'B A D'ని 'బడ్' అని చదువుతాడు తప్ప 'బ్యాడ్' అని అనడు. అలాగే 'O' (ఓ) - ని దీర్ఘ అకారానికి గుర్తు అనుకొని 'G, O, D'ని గాడ్ అని అనడం సరైనదే అని భావిస్తారు విష్ణుశర్మ, తిక్కనలు.

ఒక్కరోజు పాఠం చెప్పినందుకే వాళ్ళు అడిగిన ప్రశ్నలకు విసిగిపోయిన రచయిత 'బాబు మీరు ఈ ఇంగ్లీషు చదువుకోవలనంటే మీకు వచ్చిన చదువు మరచిపోవలె' అని ఆరోజుతో పాఠం ముగిస్తాడు. ఒకసారి విష్ణుశర్మ రచయిత పిల్లలకు నీతిశాస్త్రం చెప్తానంటాడు. దానికి రచయిత 'మీ నీతికి చాలా తేడా ఉంది. మా చదువులు ఇలా సంవత్సరాల తరబడి చదవవలసిందే అలా చదివితేనే ఉద్యోగాలు వస్తాయి. ఒకవేళ మీ నీతి చదివినా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది కాని ఏం లాభం ఉండద'ని ఆధునిక విద్యలో నీతికి ప్రాధాన్యత లేదని, ఇలా సంవత్సరాల తరబడి చదవ వలసిందేనని, అలా చదివితేనే అది అసలైన చదువని వ్యంగ్యంగా ఎత్తిచూపుతాడు.

ఇంగ్లీషు వర్ణమాల నేర్చుకున్న తర్వాత తిక్కన, విష్ణుశర్మలు ఒకరికొరకు బాగా చదువుకొని, వర్ణమాలను బాగా పరిశీలించి రచయిత దగ్గరికి వచ్చి మళ్ళీ ప్రశ్నల వర్షం కురిపిస్తారు.

B (బ్+ఇ), G (జ్+ఇ), C (స్+ఇ), D (డ్+ఇ), P (ప్+ఇ), T (ట్+ఇ), V (వ్+ఇ) - వీటి చివర ఉచ్చారణ సౌలభ్యం కొరకు ఇకారం చేర్చారు. అలాగే మిగిలిన హల్లులకు కూడా ఎందుకు చేర్చలేదు అని ప్రశ్నిస్తారు. F (ఎఫ్), L (ఎల్), M (ఎం), N (ఎన్), S (ఎస్), - ఈ ఐదు అక్షరాలను ఎకారంతో మొదలు పెట్టాడు. రకారానికి ముందు 'ఆ' పెట్టి 'ఆర్' (R) అన్నాడు. హకారానికి ఎకారం పెట్టి (హ్+ఎ = హె) చకారం తగిలించి 'హెచ్' (H) అన్నాడు. అసలు ఈ అక్షరాలన్నీ ఈ వరుసలో ఎందుకున్నాయి? సరిపడా అచ్చులు లేవు. U - యకారానికి గుర్తు. ఇది ఉకారసహిత యకారం (య్+ఉ = యు). V - వకారానికి గుర్తు. 'V' ఉండగా 'Y' అనవసరం. ఎందుకంటే వకారానికి ఇత్వం చేరిస్తే 'V' (వ్+ఇ = వి) అవుతుంది. అలాగే ఐకారం చేరిస్తే 'Y' (వ్+ఐ = వై) అవుతుంది కదా! Q - ఎందుకు ఉంది? దీని ప్రయోజనం ఏమిటి? ఇలా వారికున్న ఎన్నో సందేహాలు తెలియజేస్తారు. భాష యొక్క తీరు ఇలా ఉండడం తెలిసి ఇది పరమేశ్వరుడు అనుగ్రహించిన భాష కాదని, ఆటవిక భాషగా నిర్ధారిస్తాడు విష్ణుశర్మ.

రచయిత చెప్పే పాఠం ముందుకు పోతున్నకొద్దీ వారికి ఇంకా అనేక సందేహాలు వస్తాయి. జార్జ్ (George) - అనే పదంలో 'G e o r g e' అని రచయిత స్పెలింగ్ చెప్పగా దానికి వారు 'J e o r g e' కూడా జార్జ్ అవుతుంది కదా! దానికి 'G' ఎందుకు వాడాలి? అంతేకాక 'God' (గాడ్) లో 'G'ని గకారంగా వాడి 'George' (జార్జ్) లోని 'G'ని జకారంగా ఎందుకు వాడుతున్నారు అని ప్రశ్నిస్తారు.

'C'ని సకార (City), చకార (Champion), కకారాలుగా (Cat) వాడతారు ఇంగ్లీషులో. ఈ భాషలో చకారం లేదు కావున 'C'ని చకారంగా వాడడం సరే. కాని 'S' ఉండగా సకారంగా ఎందుకు వాడతారు. 'K' ఉండగా కకారంగా ఎందుకు వాడతారని ప్రశ్నిస్తారు.

'Blind' (బ్లైండ్) - అనే మాటలో 'I' పూర్తిగా ఐకారంగా వాడబడుతుంది. కాని 'Wind' - అనే మాటలో 'I' అక్షరం

'ఔఅఅ' నామవాచకం (గాలి) అయితే 'విండ్' అని, అదే క్రియ (త్రిప్పుట) అయితే 'వైండ్' అవుతుంది. అలాగే 'Ghost' (గోస్ట్) - అనే పదంలో 'Gh'లను గకారంగా పలికి, 'Enough' (ఎనఫ్) - అనే పదంలో 'gh'లను ఫకారంగా పలకడం చూసి నివ్వెరపోతారు. 'U'ని ఒక పదంలో ఉకారంగా (Put), మరోపదంలో అకారంగా (Cut) ఎందుకు పలుకుతారు? ఇలా ఎన్నోప్రశ్నలు వేస్తారు.

ఇక వాక్యంల్లోకి వెళ్తే 'రాముడు రావణుని చెంపెను' - ఈ వాక్యంలో 'రావణుని' అన్న శబ్దం తరువాత 'చంపెను' అనే శబ్దం ఉంది. ఇక్కడ చావడం జరిగింది. ఎవడు చంపబడ్డాడో వాడు క్రియకు ముందే చెప్ప బడ్డాడు. చంపుట అనే ధాతువులోని అర్థం రావణునికి తగిలింది. కాని ఇదే వాక్యాన్ని ఇంగ్లీషులో రాస్తే 'Rama Killed Ravana' అని రాయాల్సి ఉంటుంది. మన వ్యాకరణం ప్రకారం దీనిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే క్రియ కర్మకు తగలాలి. కాని అలా తగలక, చంపబడాల్సిన రావణుడు తప్పించుకొని, క్రియకు ముందు చెప్పబడిన రాముడు చంపబడ్డాడు (Rama Killed) అని చమత్కరిస్తాడు విష్ణుశర్మ. నిజానికి ఒకభాష లోని వాక్యాన్ని మరో భాషావ్యాకరణంతో అర్థం చేసు కోవాలని చూస్తే ఏ భాష నిలువదు. ఒక్కో దశలో రచయితకి వారి తర్కం చూస్తూంటే ఆయనను శుద్ధి చేయడానికి వచ్చినవారే కాని చదవునేర్చుకోవడానికి వచ్చినవారు కారు అని అనిపిస్తుంది.

ఇలా కాదని, కనీసం తిక్కన చేత వారి కళాశాలలో ఒక ఉపన్యాసం ఏర్పాటు చేస్తే, డబ్బు వస్తుందన్న ఆలోచన చేస్తారు రచయిత. విష్ణుశర్మ తాను కూడా వచ్చి మాట్లాడుతానని అడుగుతాడు. 'దేని గురించి?' అని అడుగుతారు రచయిత. 'ఇంగ్లీష్ భాష అంత అపభ్రంశ వర్ణమాల ఈ సృష్టిలో లేదని చెబుతాన'ని అంటాడు విష్ణుశర్మ. విష్ణుశర్మ దృష్టిలో సంస్కృత భాషకు ఆకారం ఏర్పడకముందే పరిష్కృతమైన భాష. అంటే అది పుడుతూనే సంస్కరించబడింది. మిగిలినవి ఆటవిక భాషలు. అవి కొన్ని యుగాలుగా మారుతూ నేటి రూపు సంతరించుకున్నాయని అని అంటారు. ఇంకో చోట అసలు అక్షరాలు ఎందుకు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా పలుకుతారని సందేహం వ్యక్తం చేస్తాడు. వారి ప్రశ్నలకు జవాబులు చెప్పలేని రచయిత ''ఏ ఇంగ్లీష్ అక్షరమైనా సరే దాని ఇష్టం వచ్చిన చోట దాని ఇష్టం వచ్చినట్లు పలుకుతుంది''. ఇక ఆ భాష నేర్చుకోవడం అనేది మీ ఇష్టం అని అక్కడి నుండి వెళ్ళిపోతాడు.

ఇలా ఈ నవలలో కేవలం ఇంగ్లీషు భాషను మాత్రమే కాకుండా ఆధునికుల్లో కూరుకుపోయిన ఎన్నో భ్రమలను వ్యంగ్యంగా ఆవిష్కరించారు రచయిత. ఎవరైనా కొత్త భాషను నేర్చుకోవాలి. కానీ వారి మాతృభాషకు ఇవ్వ వలసిన గౌరవం ఇవ్వాల్సిందేనని సూచించటానికి నవల చివర్లో వారికి మెలుకువ రావటం, ప్రమోషన్ రావటం జరుగుతుంది. ఈ నవలలో విశ్వనాథ వారి పదునైన రచనకు మంచి హాస్యం తోడైంది. ఈ నవల ద్వారా విశ్వనాథ వారు మాతృభాష గొప్పతనం, ప్రతివారు తమ సొంత భాషకు ఇవ్వలసిన ప్రాధాన్యత గురించి తెలిపారు.

ఆధార గ్రంథాలు :

1. విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు - విశ్వనాథ సత్యనారాయణ
2. నవలా శిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య
3. తెలుగులో సాహిత్య విమర్శ - ఎస్.వి.రామారావు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గంటేడ గౌరునాయుడు కథలు – స్త్రీల హక్కులు

– బలరాకుమతంతి శశికళ, పరిశోధక విద్యార్థిని, తెలుగు అధ్యయనశాఖ,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఉత్తరాంధ్ర రచయితలు గంటేడ గౌరునాయుడు తన రచనల ద్వారా సంఘంలోని రుగ్మతలను రూపుమాపడానికి తన వంతు ప్రయత్నంచేస్తున్నారు. బడుగులు, బలహీనులు, గిరిజనులు, జానపదులు, స్త్రీలు ఇలా ఏ వర్గం వారైనా పీడించబడుతున్నారని గ్రహిస్తే తన కలాన్ని గళంగా చేసుకొని న్యాయపోరాటం చేస్తారు. సంఘమనే దేహానికి గాయం అయినప్పుడు తన రచనలనే మూలికల ముద్దను రాసి చికిత్స చేస్తున్నారనే చెప్పవచ్చు.

మన దేశంలోనే కాదు, ప్రపంచమంతా మహిళలపై వివక్ష కొనసాగుతోంది. అమెరికా, నార్వే వంటి దేశాలలో మహిళలకు ఎన్నో హక్కులున్నాయి. అయితే జీతాలు, పదవులలో అక్కడా మహిళలకు అన్యాయం జరుగుతోంది. భారత్, పాకిస్తాన్ వంటి వర్ధమాన దేశాల పరిస్థితి చెప్పనక్కరలేదు. ఈ దేశాలలోని మహిళలలపై కొన్ని ప్రత్యేక అణచివేతలు కొనసాగుతున్నాయి.

బాల్య వివాహాలు, వేతనాలలో ధారుణమైన అసమానతలు, వితంతువులపై వివక్ష, ఆస్థిలో వాటా ఇవ్వకపోవటం వంటి నేరాలు ఈ దేశంలోనే ప్రత్యేకమైనవి. మహిళలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం వలన స్త్రీలు అన్యాయాలకు గురియౌతున్నారు.

హక్కులు :

వ్యక్తుల హేతుబద్ధ కోరికలే హక్కులు అవుతాయి.

ప్రాథమిక హక్కులు :

ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ స్వేచ్ఛ కల్పిస్తుంది. కులం, జాతి, లింగ, మత భేదం లేకుండా వ్యక్తులందరి హక్కులను భారత రాజ్యాంగం కాపాడుతుంది. వ్యక్తికి మౌలికమైన కొన్ని హక్కులు వున్నాయి. వీటికి రాజ్యాంగంలో ప్రత్యేక స్థానం యిచ్చారు. ఈ హక్కులనే ప్రాథమిక హక్కులు అంటారు.

భారతరాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు:- భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ప్రాధమిక హక్కులను పేర్కొన్నారు. ప్రాధమిక హక్కులు ఉల్లంఘన జరిగితే ప్రజలు హైకోర్టును గాని, దేశ సర్వోన్నత న్యాయ స్థానమును గాని నేరుగా ఆశ్రయించవచ్చు. రాజ్యాంగ హక్కులను కాపాడడానికి అమలు అయ్యేలా చూడ్డానికి న్యాయస్థానమును ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసే అధికారాన్ని కలిగి వుంది. దీనినే 'రిట్' అంటారు. న్యాయస్థానం తనంతట తాను విచారణ జరుపవచ్చు. ఆదేశాలు జారీ చేయవచ్చు.

మానవహక్కులు :

ప్రపంచ యుద్ధాలు జరిగిన తరువాత శాంతి కాంక్షతో ఐక్యరాజ్య సమితిని నెలకొల్పారు. ఇది 9 దేశాల బృందంతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. 30 అధికరణలతో ఈ సంఘం మానవ హక్కుల ముసాయిదా ప్రతిని తయారుచేసింది. 1948లో ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశం దీనిని ఆమోదించడంతో విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటనగా మారింది. ఈ ప్రకటన పై సంతకం చేసిన సభ్యదేశాలన్నీ ఈ హక్కులను కాపాడాలి. వీటికి చట్టాలకున్నంత బలం లేదు. కానీ, ఈ హక్కుల ఉల్లంఘన జరిగితే అంతర్జాతీయ సమాజానికి ఆమోద యోగ్యంగా వుండదు. అనేక సందర్భాలలో వీటిని ఉల్లంఘించిన ఇతర దేశాలు కొన్ని ఆంక్షలు విధించ వచ్చు.

మానవహక్కుల సంఘం :

1993లో భారత ప్రభుత్వం మానవహక్కులను

కాపాడడానికి ఒక చట్టాన్ని చేసింది. ఈ చట్టం క్రింద జాతీయ మానవహక్కుల సంఘాన్ని నెలకొల్పింది. హక్కుల ఉల్లంఘన జరిగితే, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం జాతీయ మహిళా సంఘం, జాతీయ అల్ప సంఖ్యాకుల సంఘం, రాష్ట్ర మానవ హక్కుల సంఘాలు నెలకొల్పింది. జాతీయ మానవ హక్కుల సంఘానికి తనంత తాను (సుమోటో) విచారణ చేపట్టే అధికారం వుంది. బాధితులు యిచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి న్యాస్థానంలో విచారణ జరుగుచున్నప్పుడు దాని అనుమతితో ఈ సంఘం అందులో జోక్యం చేసుకోవచ్చు. మానవహక్కుల రక్షణకు రాజ్యాంగం ద్వారా వున్న అంశాలను సమీక్షించి అవి మరింత మెరుగ్గా అమలు కావాడానికి తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేస్తుంది.

గంటేడ గౌరునాయుడు కథలు- స్త్రీల హక్కులు:

గౌరు నాయుడు గారు 1989లో విముక్తి రాశారు. ఈ కథలో అప్పిలి కథానాయిక. ఈమె భర్త సిమ్మడు, వీరిది చాకలివృత్తి. ఆ గ్రామములోని గ్రామస్థులు బట్టల నుతికి ఆ ఆదాయంతో ఎంతో సంతోషంగా జీవిస్తూండే వాడు. ఒక రోజు అప్పిలి బట్టలు యివ్వడానికి నాయుడింటికి వెళ్లింది. ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో నాయుడు ఆమెను బలాత్కరించాడు. ఆ రోజు నుండి ఆమె అనారోగ్యం పాలై మంచం పట్టింది. ఈ విషయం భర్త సిమ్మడికి తెలిస్తే గొడవ అవుతుందని అతడికి చెప్పదు. తనను పీడనకు గురి చేసిన నాయుడుని ఎదిరించిన సిమ్మడు స్వతంత్రంగా ఇస్త్రీకొట్టు పెట్టుకొని బ్రతుకుదామని నిర్ణయం తీసుకున్నాడు. ఆ విషయం తెలిసిన అప్పిలి ముఖం వికసించింది. పెదవులపై చిరునవ్వు మెరిసింది. పని ప్రదేశంలో స్త్రీలకు లైంగిక వేదింపుల నిరోధక చట్టం 2013 ఈ నేరాలకు అడ్డు కట్ట వేస్తుంది. ఈ కథలలో అప్పిలిలా ఎవరైనా లైంగిక వేదింపులకు గురైతే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. సి.ఆర్.సి.సి సెక్షన్160 ప్రకారం ఒక మహిళను విచారణ కోసం పోలీసుస్టేషన్‌కు కూడా పిలువనవసరంలేదు. ఆమె ఇంటిలోనే ఆమె కుటుంబ సభ్యుల సమక్షములో విచారించాలి. సి.ఆర్.సి.సి 228/ఎ క్రింద ఫిర్యాదు దశ నుండి కేసు విచారణ అయ్యే వరకు ఆమె పేరును రికార్డులో నమోదు చేయకుండానే సదరు మహిళ పోరాటం చేయవచ్చు.

సెగ :

ఈ కథలో బంగారునాయుడు తన పాలాన్ని అమ్మి కొడుక్కి ఉద్యోగానికి కట్టమని డబ్బు ఇచ్చాడు.

కూతురికి పెండ్లి చేద్దామంటే డబ్బు మిగలదు. మంచం పట్టిన తండ్రి వృద్ధురాలైన తల్లి బాధ్యతను కూతురైన అరుణ తీసుకుంది. హిందూ వారసత్వ చట్టం 1995 ప్రకారం వారసత్వ ఆస్థితో స్త్రీ, పురుషులకు సమాన వాటాయివ్వాలి. కానీ ఈ కథలో బాధ్యత తీసుకోవలసిన కొడుకు బాధ్యత లేకుండా తండ్రి వద్ద నున్న డబ్బును తీసుకొని వెళ్లిపోయాడు. కూతురైన అరుణ తల్లిదండ్రులకు ఆసరాగా వుంది.

భూమిపుండు :

ఆదినాయుడు తన కూతురికి కట్నం యిచ్చి పెళ్లి చేశాడు. కానీ రెండు వేల రూపాయలు కట్నం బాకీ పడతాడు. అందువల్ల ఆమె అత్తింటివారు కట్నం తేస్తేనే మా ఇంటికి రా అని పుట్టింటికి పంపించి వేసారు. కూతురు కట్నం డబ్బులు తీర్చడానికి ఆదినాయుడు తన దగ్గర వున్న వైకల్యంతో బాధపడుతున్న ఎడ్లను కబేళాకు అమ్మివేశాడు. కానీ ఆ బాధను తట్టుకోలేక మతిస్థిమితం కోల్పోయాడు. వరకట్న నిషేధచట్టం 1961 ప్రకారం కట్నం యివ్వడం, తీసుకోవడం కూడా నేరాలు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 5 సంవత్సరములకు తగ్గకుండా జైలు శిక్ష, 15,000రూ॥ జరీమానా విధించబడుతుంది. చాలా సందర్భాలలో స్త్రీలు దురాచారానికి గురైపోతున్నారు. ఎవరైనా కట్నం అడిగినా, వేదించినా బాధితురాలు

కాని, బంధువులుగాని, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

ఒకరాత్రి, రెండు స్వప్నాలు :

ఈ కథలో బలరాం చెల్లిని ఆ వూరి భూస్వామి మోసం చేసాడు. ఈ విధంగా అమ్మాయిలను మోసం చేయడం, అత్యాచారం చేయడం లాంటివి నియంత్రించడం జె.యస్.వర్మమ అధ్యక్షత ఒక కమిటిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటి సూచించిన ప్రాతిపదిక భారత రాష్ట్రపతి 2013 ఫిబ్రవరి 2వ తేదీన ఆర్డినెన్స్ జారీ చేశారు. ఎవరైనా స్త్రీలకు మోసం చేస్తే 20సంవత్సరాలజైలు శిక్ష విధించబడుతుంది. బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకోవడానికి మహిళా పోలీసులు నియామకం చేయడం లాంటివి మహిళల రక్షణకు ఈ చట్టాన్ని రూపొందించారు.

ఏటిపాట :

జముకు పాటుకుడు పైడయ్యకు సూరమ్మ పెళ్లి చేసుకుంటుంది. సూరమ్మ నాయుడు గారి ఆవుల శాలలో పనికి చేరింది. నాయుడు ఆమెను లైంగికంగా వేధించాడు. ఆమె తన మాట వినక పోవడంతో పైడయ్యకు హత్య చేయించాడు.

రాగాల చెట్టు :

ఈ కథలో బాలవితంతువైన సిరిమెల చంద్రాన్ని పెళ్లి చేసుకోవాలనుకుంది. కానీ ఆమె బావ ఆమెను వేధిస్తుంటాడు. అప్పటికే సిరిమెల అక్కను మోసం చేసి రెండవ పెళ్లి చేసుకున్నాడు. సిరిమెల తనకు దక్కడం లేదనే కోపంతో చంద్రాన్ని హత్య చేయించాడు. పై రెండు కథలలో సూరమ్మ సిరిమెలలు సంతోషంగా జీవించే హక్కును కోల్పోయారు. వారిద్దరూ వేధించబడ్డారు. వారు సంతోషంగా జీవించాలని ఆశపడ్డారు కానీ, పైడయ్య, చంద్రాన్ని హత్య చేశారు స్వార్థపరులు.

ఈ విధంగా మానవహక్కుల ఉల్లంఘన జరిగింది. కులం, జాతి, లింగ, మత భేదం లేకుండా అందరి హక్కులను రాజ్యాంగం కాపాడుతుంది. జీవించేహక్కు ప్రాథమిక హక్కు, ఈ చట్టం ద్వారా ఏ వ్యక్తి జీవితానికి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కల్గించకూడదు. న్యాయ సహాయక హక్కు ప్రకారం అన్యాయయానికి గురైన మహిళ ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్‌కు వేళ్తే న్యాయం జరగడం లేదు. పోలీసులు ఆమె ఫిర్యాదులు సరిగా తీసుకోరు, మోసం చేసే అవకాశం కూడా వుంది. అందువల్ల ఆమె న్యాయవాదితో కలిసి వెళ్లి ఫిర్యాదు చేయాలి. లీగల్ సర్వీసెస్ ఆథారిటీ 1987 సెక్షన్12 ప్రకారం న్యాయ సహాయం అందుతుంది.

రంగురంగుల చీకట్లోకి :

శాంతమ్మ కొడుకు అసభ్యకరమైన కథా సాహిత్యాన్ని రాస్తుంటాడు. ఆ గ్రామ నడిబొడ్డున నీలిచిత్రాల, వీడియోలు ప్రదర్శిస్తుంటారు. ఆ గ్రామ యువత వాటి ప్రభావంతో ప్రక్కదారి పడతారు. కొందరు యువకులు హరిజన వాడలోని అమ్మాయిని అత్యాచారం చేసిహత్య చేశారు. బట్టలు అమ్మే ఏలూరి రాజుని నమ్మిన శాంతమ్మ కూతురు పద్మ మోసపోయింది. ఈ విధంగాఆ బాలిక లను మోసం చేసినా అత్యాచారం.

హత్య లాంటి వాటికి పాల్పడినా మరణశిక్ష విధించేందుకు వీలు కల్పించే 'దిశ' బిల్లును ఆంధ్రప్రదేశ్‌లోని శాసన సభ ఆమోదించింది. దీని ప్రకారం 16 ఏళ్లలోపు బాలికలపై సామూహిక అత్యాచారానికి తెగబడే వేరగాళ్లకు జీవిత ఖైదు లేదా మరణ దండన విధించనున్నారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడే వారికి కూడా 10 ఏళ్లకు తక్కువ కాకుండా గరిష్టంగా మరణశిక్ష అమలు చేయనున్నారు.

మహిళలను సామాజిక డిజిటల్ మాధ్యమాల ద్వారా వేధించినా, లైంగిక కోరిక తీర్చాలని ఒత్తిడి చేసినా, ఆయా మాధ్యమాలలో వారిని కించ పరిచేలా వ్యవహరించినా పోస్టులు చేసినా, బాలికలపై లైంగిక దాడులకు పాల్పడినా, కఠిన శిక్షలు విధించనున్నారు. మహిళలపై వేధింపులు(354 ఇ) ప్రకారం మొదటి సారి నేరానిక రెండేళ్లవరకు జైలుశిక్ష, లక్ష వరకు జరిమానా, రెండవసారి

నేరానికి పాల్పడితే నాలుగేళ్లు జైలు శిక్ష, ఐదు లక్షల వరకు జరిమానా వుంటుంది. బాలలపై లైంగిక దాడి చేసే (354ఎఫ్) సెక్షను ప్రకారం 5ఏళ్ల వరకు తక్కువ కాకుండా గరిష్టంగా 7 ఏళ్ల వరకు జైలు శిక్ష జరిమానా వుంటుంది.

కొండమల్లె :

ఈ కథలో గౌరునాయుడుగారు నాగరికులు గిరిజన మహిళలను మోసగించిన వైనాన్ని తెలియజేస్తూ స్త్రీల హక్కుల ఉల్లంఘన జరిగిన తీరును వ్యక్తపరిచారు. బూది అనే గిరిజన బాలికను హాస్టల్‌కు సుక్కడు మోసంచేశాడు. అతడి మాటలు నమ్మిన బూది ఒక బిడ్డకు తల్లైంది. ఈ కథలోని కథానాయిక గిరిజన మహిళ. బాగా చదువుకొని టీచరుగా పనిచేస్తుంటుంది. ఆమెను కంట్రాక్టరు కొడుకు తనకు పెళ్లి అయిందన్న విషయాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకున్నాడు. వ్యభిచారం చేయని ఒత్తిడి చేస్తాడు. విషయం తెలుసుకున్న ఆమె తాళి తెంపి, కాంట్రాక్టరు కొడుకు ముఖాన కొడుతుంది. తానింత చదువుకున్నా బూదిలాగానే మోసపోయినందుకు చింతించి, తమ గిరిజన గూడెం వాసులను విద్యావంతులను చేయాలని సంకల్పించుకుంది.

బతుకాకు :

ఈ కథలో బీడీ కార్మికురాలు సింతల్లి తునికాకు (బీడీఆకు) ఏరడానికి అడవికి వెళ్లింది. ఒక ఫారెస్టు గార్డ్ ఆమెను బలత్కరించబోయాడు. సమాజంలో స్త్రీలకు రక్షణ లేకుండా పోతుందని స్త్రీల స్వేచ్ఛకు భంగం కలుగుతుందని ఈ కథలోని పాత్రలద్వారా వ్యక్తం చేశారు గౌరునాయుడు. పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013లో ఇటువంటి నేరాలకు అడ్డుకట్ట వేస్తుంది.

నీడనివ్వని పందిరి :

ఈ కథలో రాజులు బీడీ కార్మికురాలు, పొగాకు మధ్య పనిచేయడంతో టి.బి.కి గురై మరణించింది. మహిళా కూలీకి సరైన కూలిడబ్బులు యివ్వక పోవడం, ఎక్కువ పనిచేయించుకొని శ్రమదోపిడి చేయడం లాంటి హక్కుల ఉల్లంఘన కనిపిస్తుంది. అక్రమ రవాణా నిరోధక చట్టం (1954) సవరణ చట్టం ప్రకానం తహసీల్దారు, స్థానికి పోలీస్ ఇన్‌స్పెక్టర్ లేదా స్వచ్ఛంద సంస్థలతో చెప్పి అన్యాయాన్ని అరికట్టాలి.

సంధ్య :

ఈ కథలో అనాధ అయిన సంధ్యకు వార్డెను చదివించాడు. కాని ఆమెను తన రెండవ భార్యగా చేసుకున్నాడు. ఉద్యోగం చేసినంత కాలం వుండి ఉద్యోగం పోయిన తరువాత వదిలివేస్తాడు. వ్యభిచారం చేయమని ఒత్తిడి చేశాడు. పాఠశాలలోని ఉపాధ్యాయులు కొందరు సంధ్యను తాకడానికిక ప్రయత్నం చేయడం లాంటివి బాలల. స్త్రీల హక్కుల ఉల్లంఘన కనిపిస్తుంది. కంచే చేను మేసినట్లు, కంటిని రెప్ప కాటు వేసినట్లు సమాజంలో పెద్ద మనుషుల్లా చెలామణి అయిన వారు అనాధల జీవితాలతో ఏ విధంగా ఆడుకుంటారో ఈ కథలో వ్యక్తపరిచారు గౌరునాయుడుగారు. బాలలపై తీవ్రమైన లైంగిక దాడి(345జి) సెక్షను ప్రకారం పోలీసులు, సాయుధ బలగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యాసంస్థలు, మత సంస్థలు యాజమాన్యం లేక సిబ్బంది బాలలపై చేసే లైంగిక దాడి తదితర నేరాలు చేసే 14 ఏళ్లకు తక్కువ కాకుండా గరిష్ఠంగా జీవిత కాల కారాగార శిక్ష జరిమానా విధించబడుతుంది. ఆంధ్రప్రదేశ్ 'దిశ' బిల్లులో సత్వర ధర్యాప్తు, సత్వర న్యాయవిచారణ జరుగుతుంది. నేరం జరిగిన ఏడు పని దినాలలోగా పోలీసులు ధర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రాలు న్యాయస్థానంలో దాఖలు చేయాలి. అభియోగ పత్రం దాఖలైన 14రోజులలోగా కేసు విచారణ పూర్తి చేయ్యాలి. దీని ప్రకారం సత్వర న్యాయం కోసం ప్రతి జిల్లాలోనూ ఒక ప్రత్యేక న్యాయ స్థానాన్ని ఏర్పాటు చేస్తారు.

ఈ కథలలో అబలలు, ధైర్యవంతులు, ఎటువంటి

సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొనే స్త్రీ మూర్తులు కనిపిస్తారు. పౌరహక్కులు, మానవహక్కులు చట్టాలపై మహిళలు, అవగాహన కలిగి వుండాలి. ప్రతి స్త్రీ విద్యావంతురాలై తోటి మహిళలకు స్ఫూర్తి నందించాలి.

ఆధార గ్రంధాలు :

1. మధూలిక (సాహిత్య వ్యాసాలు)- ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, జ్యోతిగ్రంథమాల, హైదరాబాద్ - 2001
2. ఏటిపాట- గంటేడ గౌరునాయుడు - శ్రీకాకుళ సాహితీ సమితి, శ్రీకాకుళం-1997
3. ఒక రాత్రి రెండు స్వప్నాలు - గంటేడ గౌరునాయుడు కథలు - ఎన్.కె.పబ్లికేషన్స్, విజయనగరం- 2006

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దక్షిణ కాశీగా, ఏకాంబరేశ్వరము : తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు

– డా॥. పి. శివకుమార్ సింగ్, తెలుగు సాహిత్య పరిశోధకులు, వృక్షశాస్త్ర పరిశోధకులు, తెలంగాణ.

క్షేత్ర పరిచయము :

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో చారిత్రాత్మక సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు పవిత్ర క్షేత్రాలు ఉన్నాయి. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లాలోని తాండూర్ సమీపంలో గల బషీరాబాద్ మండలం తెలంగాణ మరియు కర్ణాటక అటవీ ప్రాంతంలో ప్రసిద్ధముగా ఉన్నటువంటి పుణ్య క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెంది చారిత్రాత్మక ప్రశస్తిని కలిగి ఉన్నదని చెప్పవచ్చును.

మీరు అనేక ప్రసిద్ధ మరియు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, కాశీ, గయ, ప్రయోగ, శ్రీశైలం, తిరుపతి, వుండాపురం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించారు మరియు తూర్పు కాశీ ఏకాంబరి రామేశ్వరంలో సందర్శించిన చాలా పవిత్రమైన పౌరాణిక తీర్థయాత్ర. ఈ శివాలయం యొక్క ప్రత్యేకత స్వర్గంగా గుర్తించబడింది.ఇంతకు ముందు ఈ దట్టమైన అడవిని చిలుకలు, నెమళ్లు, కోకిలలు, జేస్, చకోర పిట్టలు మొదలైన వివిధ పక్షులతో చుట్టుముట్ట బడిన అరణ్యం అని పిలిచేవారు. దట్టమైన దండ కారణ్యము తో ననిండిన ఈ అడవి చిరుతలు, పులులు వంటి అనేక అడవి జంతువులకు ప్రసిద్ధి చెందిన ప్రదేశంగా ఉండేది అని తెలియవస్తున్నది .

అరవ నిజాం నవాబు మీర్ ముబాబ్ అలీఖాన్ రెండు గర్జించే పులులను వేటాడి మూడు రోజులపాటు మైలవరంలో మకాం వేసినట్లు, జనాలు కథలుగా చెప్పుకోవడం చారిత్రక ఆధారాలు నిరూపిస్తున్నాయి. అప్పుడు ఈ ప్రాంతంలోని సంపన్నులు రాజుకు బంగారం, వెండి, ముత్యాలు మొదలైన అనేక కానుకలను సమర్పించారని ప్రతీతి. ఈ పవిత్ర క్షేత్రానికి గల ఇతిహాసిక ప్రాధాన్యత త్రేతాయుగంలో శ్రీరాముడు రావణ బ్రహ్మను సంహారము చేసిన పిదప, అప్పుడు రాముని వంశ గురువు శ్రీ వశిష్ట మహాముని రామునితో ఇలా అన్నాడు. రామ,! మీరు రావణ బ్రహ్మను చంపినట్లు, చంపినందుకు పాపం ఉండవచ్చు, కావున దీనిని పారద్రోలాలంటే కోటి శివ లింగాన్ని ప్రతిష్టిస్తే ఈ పాపం తొలగిపోతుంది అని తెలుపు తాడు. కోటిలింగాల ప్రతిస్థాపన లో భాగంగా, ఏ శివలింగం దగ్గర స్థాపన చేస్తున్నప్పుడు రావణ అనే శబ్దాన్ని పలికిన కూడా ఆ శబ్దము బయటికి రాదని, అట్టి ప్రదేశము దగ్గర నీ పాప పరిహారము జరుగునని, శ్రీ వశిష్ట మహాముని శ్రీరామచంద్రునితో తెలుపుతారు. అనేక శివలింగాలను స్థాపించి కుంటూ, శ్రీరాముడు తన గురువు యొక్క మార్గదర్శకాలను అనుసరిస్తూ, ఈ క్రూరమైన అరణ్యానికి చేరుకుంటాడు. ఈ ప్రదేశంలో మూడు దిక్కులు ఉన్నాయి, పెద్ద పాదలు ఉన్నాయి మరియు సరైన స్థలం మాత్రమే ఖాళీగా ఉంది. ఈ దురాలయము శివలింగాన్ని ప్రతిష్టించడానికి మంచిది.ఒక శుభదినాన, భగవాన్ శ్రీ రఘురామ చంద్రుడు తన చేతులతో శివలింగాన్ని స్థాపించాడు. ఈ ప్రదేశం రామ లింగం లేదా రామేశ్వర లింగంగా ప్రసిద్ధి చెందింది. ఈ విధమైన ఇతిహాస కథనానికి తోడుగా ఏకాంబర్ అనే పేరు రావడానికి గల కారణభూతమైన యథార్థ గాథ ఒకటి జన ప్రాచుర్యంలో ఉన్నది. ప్రతి కథనూ నేను తదుపరి సంచికల్లో వివరిస్తాను.

ఈ ప్రదేశంలో సరస్సులు కూడా ప్రముఖంగా ఉన్నాయని, అతను భావించాడు. అప్పుడు ఏడు సరస్సులు కనిపిస్తాయి. ఈ ఏడు సరస్సులు తూర్పు

నుండి పడమరకు ప్రవహిస్తూ స్వామివారి ఆలయం దిగువకు ప్రవహిస్తూ ఉంటాయి, మరియు ఈ గంగా నది పుణ్యస్నానం చేయడానికి చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ ప్రదేశాన్ని రావణబ్రహ్మ యొక్క పాప నిర్మూలన తీర్థయాత్ర పుణ్యస్థలం గా పరిగణిస్తారు.

ఈ దక్షిణ కాశీ తీర్థయాత్ర నుండి ప్రారంభించి, గుల్బర్గా జిల్లా (నిజాం రాజ్యంలో), సేడం తాలూకాలోని ఒక ప్రసిద్ధ దేవాలయానికి సమీపంలో శ్రీరామ చంద్రుడు రావణ పదం వినబడని ప్రదేశంగా, ముఖ్యమైన శివలింగాన్ని ప్రతిష్ఠ చేశారని ప్రతీతి. తర్వాతి కాలంలో ఈ ప్రదేశం బాగా ప్రాచుర్యం పొందింది మరియు చివరికి ప్రజలు దీనిని నరుని సరుని అని పిలిచారు. ఇక్కడ ఒక విశ్రాంతి గృహం కూడా అందుబాటులో ఉంది. దక్షిణ కాశీ ఏకాంబర్ రామేశ్వర లింగాన్ని దర్శించుకున్న తర్వాత నరుని ఈ క్షేత్రంలో నిత్యం ప్రవహించే నీటి ధార, పుష్కలంగా పవిత్రంగా నిరాటంకంగా ప్రవహించడంవల్ల దీనిని కాశీ పుణ్య క్షేత్రంతో సమానమని చెప్పవచ్చును. ఇందులో స్నానమాచరించిన వారు కాశీ క్షేత్రంలో స్నానమాచరించి నటువంటి పుణ్యము ప్రాప్తించును అని భావిస్తారు. ఈ పవిత్ర స్థలంలో, శ్రీరాముడు నీటిలో ఆయుధాలను ఉపయోగించడం వలన ఏడు సరస్సులుగా, ఒకె పెద్ద సరస్సులోని చిన్న చిన్నవిగా ఉండే సప్త సరస్సులు కనిపిస్తాయి.

ఈ తీర్థయాత్ర సమీపంలోని ఆలయాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

ఇక్కడ ఏడు చెరువులు (గుండములు) నీటితో నిండిన ఒక విశాలమైన సరస్సు చతురస్రాకారంలో అందుబాటులో ఉంది. ఈ సరస్సు యొక్క కొలతలు 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి మరియు ఈ మధ్య రామలింగేశ్వర దేవాలయం ఉంది, దీనిని శ్రీ రామ చంద్రుడు స్థాపించాడు. ఈ ఆలయ నంది విగ్రహం మరియు ఉత్తరం వైపు శ్రీ ఆంజనేయ దేవాలయం ముందు ఈ ప్రజల ద్వీపకల్పం కనిపిస్తుంది. ఆలయం వెనుక భాగంలో 55 అడుగుల ఎత్తుతో ఒక మాల స్థూపం ఉంది. పూర్వకాలంలో ఈ ఆలయం స్పష్టంగా కనిపించాలంటే దీపం వెలిగించేవారు. దక్షిణం వైపున ఒక విశాలమైన ధర్మశాల ఉంది. ఆగ్నేయ దిశలో శ్రీ మహమ్మద్ కుబాబ్ సాహెబ్ దర్గా, వాయువ్య దిశలో శ్రీ పార్వతీ దేవి ఆలయం ఉంది. ఆలయ మార్గంలో కుడివైపు శ్రీ దివంగత మల్లయ్య స్వామి సమాధి ఉంది. ఆయన ఎదుగుదల, అభివృద్ధికి చాలా కృషి చేశారు. అతని స్వస్థలం శివపూర్ తాలూకా, నాంజింగ్ గూడ జిల్లా, శివమొగ్గ కర్ణాటక, మైసూర్ ప్రాంతం. పైన పేర్కొన్న స్థలాలన్నీ ఈ పూజారి బంగారు చేతులతో నిర్మించ బడ్డాయి మరియు నెరవేర్చబడ్డాయి. మాల స్థూపం మినహా మిగిలిన అతని చరిత్ర ఇందులో విస్తృతంగా వ్రాయబడింది మరియు అది ఇప్పుడు రూపంలో ముద్రించబడింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.జడ తీర్థం, కీశ్ర తీర్థం, శివతీర్థం, దాది తీర్థం, రామ తీర్థం, అంబా తీర్థం, పాప నాసన తీర్థం.తదుపరి సంచికల్లో ఈ పుణ్యక్షేత్రం యొక్క మరొక చారిత్రాత్మక యదార్థగాథ స్కంద పురాణములో చెప్పబడిన టువంటి కదా సంగ్రహమును వివరిస్తాను.

ఈ విధమైన ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాలు వాటి యొక్క చారిత్రక యథార్థకథలు, ప్రదేశాలు, వాటి ఉనికి, వాటి ప్రాశస్త్యము, ఈ మున్నగు విషయాలను నేటితరానికి తెలియపరచి, మన సాహితీ సాంస్కృతిక చారిత్రక భాష పరిశోధనలను ముందుకు తీసుకెళ్లాలి అని ఉద్దేశంతో ఈ విధమైన విషయ సేకరణ, ప్రచురణ, ప్రచారము పరిశోధనలు భవిష్యత్ తరానికి మన సంస్కృతిని మన చరిత్రను మన భాష ప్రాముఖ్యతను అందించడంలో తోడ్పాటు అందిస్తుందని భావిస్తూ .....

ఈ పవిత్ర క్షేత్రానికి చేరుకోవడానికి రవాణా మార్గం యొక్క వివరాలు :

హైదరాబాదు నుండి మహా నగరము నుండి 140 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రసిద్ధ క్షేత్రం విలసిల్లింది.

తాండూరు నుండి బషీరాబాద్ వెళ్లే మార్గంలో నీళ్ల పల్లి అనే గ్రామం దగ్గర క్షేత్రానికి సమీప మార్గం అని చెప్ప వచ్చు. హైదరాబాదు నుండి యాదగిరి వెళ్లే మార్గంలో కొడంగల్ దగ్గర తాండూర్ వైపు వెళ్ళి లక్ష్మీ నారాయణ పురం దగ్గర నుంచి వైపు వెళ్లే మార్గంలో ఈ క్షేత్రాన్ని చేరుకోవచ్చు.

ఆధార గ్రంథాలు :

1. రచయిత స్వయంగా పుణ్య క్షేత్ర పర్యటన.
2. రచయిత స్వయంగా పుణ్యక్షేత్రం లోని పరిసర గ్రామాల పర్యటన విషయ సేకరణ ఆధారంగా
3. పుణ్యక్షేత్ర, దేవాలయము ట్రస్ట్ పూజారులు వయోవృద్ధులు తెలిపిన విషయ సేకరణ ఆధారంగా

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాకాల యశోదారెడ్డి కథలు సామాజికాంశాలు

- సుధామల్ల ప్రవంతి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం.

తెలుగు సాహితి సమాజానికి పరిచయం అక్కరలేని పేరు పాకాల యశోదారెడ్డి. తెలుగు సాహిత్య చరితల్రో తనదైన శైలిలో రచనలు చేస్తూ తెలుగు ప్రజల మన్ననలు పొందిన కథా రచయిత్రి పాకాల యశోదారెడ్డి. సామన్య ప్రజల జీవితాలను, ముఖ్యంగా తెలంగాణ ప్రజల వెతలను కథలుగా మలిచి, కష్టాలను కళ్ళముందు తేలియాడేలా చేసిన రచయిత్రి యశోదారెడ్డి. మావూరి ముచ్చట్లు, ధర్మశాల, ఎచ్చమ్మ కథల సంపుటాలతో సాహిత్య చరిత్రలో మంచి కథా రచయిత్రిగా గుర్తింపుం పొందారు. తన జీవిత చివరాంకం వరకు సాహిత్యంలో లీనమైన సాహిత్యమే ఊపిరిగా బతికిన రచయిత్రిగా మనకు కన్పిస్తుంది. ఈమె రాసిన కథల్లో సామాజిక సమస్యలను ఏ విధంగా తెలియజేసిందో ఈ పరిశోధన పత్రం ద్వారా తెలుగసుకునే ప్రతయ్నం చేద్దాం.

భారతీయ సామాజిక వ్యవస్థ గౌరవానికి మూలకారణం కుటుంబ వ్యవస్థ. భార్య, భర్త, పిల్లలు కలిసి సహజీవనం చేయడం కుటుంబమైతే, పురుషాధిక్య సమాజంలో భర్తే అధికారికంగా కుటుంబ గౌరవాన్ని పొందుతున్నాడు. మాతృస్వామ్య కుటుంబ వ్యవస్థ ఉన్నప్పుడు స్త్రీకి ప్రాధాన్యత ఉండేది. శ్రమ విభజనలో భాగంగా స్త్రీ కుటుంబానికే పరిమితమైంది. పురుషుడు బాహ్యశ్రమకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కుటుంబంలో భర్తకు ప్రాధాన్యత వచ్చింది. స్త్రీ శ్రమ కుటుంబానికే పరిమితం అయ్యింది. ఈ శ్రమే కాలక్రమంలో సేవగా మారి పోయింది. ఇందువలనే కుటుంబంలో స్త్రీ అణచివేతకు గురౌవుతుంది. కుటుంబంలో భర్తే ప్రధాన వ్యక్తిగా గుర్తించిన సమాజం స్త్రీని అప్రధాన వ్యక్తిగా చేసింది. ఇటువంటి స్థితిగతులు గ్రామీణంలో ఎక్కువగా కన్పిస్తున్నాయని, దానికి కారణం స్త్రీలలో నిరక్షరాస్యులు కావడం వల్ల స్త్రీలు గ్రామీణ కుటుంబంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈమె కథల ద్వారా తెలుస్తుంది. మహాబూబ్ నగర్ మాండలికం సుజాతారెడ్డి కథలో కనిపిస్తాయి.

సమాజంలో పురుషుని వలన స్త్రీ అవమానాలకు, వేధింపులకు గురౌవుతోంది. ఇవి లైంగికంగా, మానసికంగా స్త్రీని బాధించేవిగా ఉన్నాయి. ప్రకృతి సహజంగా కాకుండా, సహజ నీతినియమాలకు విరుద్ధంగా, ఆమె ఇష్టంతో సంబంధంలేకుండా కష్టాలను కలుగచేయటాన్ని వేధించటం అని చెప్పవచ్చు. విద్యావంతురాలైన ఆధునిక స్త్రీ నుండి, కూలి చేసుకునే స్త్రీ వరకూ అవమానాలకు గురౌతూనే ఉంది. ప్రయాణా లలో, కాలేజీలో, ఆఫీసుల్లో చాలా చోట్ల స్త్రీలు అవమానా లకు గురి అవుతూనే ఉన్నారు. ఎదిరించి న్యాయాన్ని పొందే స్త్రీలు సమాజంలో తక్కువ శాతం ఉన్నారు. ఎక్కువశాతం స్త్రీలది సర్దుకుపోయే మనస్తత్వం. స్త్రీలు వేధింపులకు, అవమానాలకు గురి కావడానికి ముఖ్య కారణం పురుషస్వామ్యవ్యవస్థ. ఆధునిక స్త్రీ చదువుకొని పురుషునితో సమానంగా ఉద్యోగాలు చేస్తున్నా, ఎక్కువ కుటుంబాలలో ఇంటిపని కూడా స్త్రీయే చేయవలసి వస్తుంది. ఈ శ్రమతో స్త్రీ గొప్పతనం ఆపాదించి సేవా తత్పరతగా భావించటం పురుషాధిక్య సమాజంలో కనబడుతుంది.

మధ్యతరగతి జీవన విధానం :

యశోదారెడ్డి కథలు దాదాపుగా మధ్యతరగతి జీవితా లను కళ్ళకు కట్టినట్లు చూపిస్తారు. సామాన్య పేదప్రజల జీవితాలను తన కథలతో ప్రతి పేదవాడి అంతర్ ముఖీనతను చూపించే ప్రయత్నం చేస్తారు. శాంత రామచెంద్రయ్య చిన్నచెల్లి, మెరుపుతీగ అసొంటి పిల్ల.

ఆ పిల్ల పెద్ద సదువుకని పట్నం బోయింది. రొండో ఏట సన్నిపాత్కం జెర వొచ్చి కన్నుమూసింది. శాంత కన్నుమూసి మురారి బత్కె సీకటి జేసింది. పెండ్లి గాక పోయినా మురారి శాంత ఆలు మొగలైన్రు. శాంత వోయినకం అంగలార్సి, తండ్లాడి, తన్నుకొని మంచానవడి, శాంత ఎంటవో లేక సన్నాసి బండు మురారి మందికోసం బత్కుతుండడు మరారి. శాంత పిల్కేవరకు వోపికతోటి పుట్టెడు దుక్కం నిల్కిండు మురారి. (యశోదారెడ్డి కథలు మొదటి సంపుటి : పుట:76)

ఇంకా అందరి నోళ్లూ తిరచేవున్నాయి. అది గ్రహించిన రంగడు ఇంతకు నా ఘనతేమిటో మీకు చెప్పనేలేదు కదూ వినండి అంటూ ప్రారంభించాడు. మీ మ్మ ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతర్ చేయని రిబెలియస్ బోల్డు హార్టెడ్ నాప్రెండ్స్ కొందరు హెల్మెంట్ లేకుంట స్కూటర్లు నడుపుతూ అమ్మాయిలతో కూడా డబుల్, త్రిబుల్ సవారీగా సైకిళ్లు తొక్కుతూ వెళ్తుతూంటే పోలీసు అదుపులోకి తీసుకుంది.

ఇదంతా చూస్తున్న పద్మ వెనక్కొచ్చి అనసూయమ్మను పట్టుకొని ఆంటీ మీరు బాధపడవద్దు. రంగడు అమాయకుడు మంచి శిక్షణ వుంటే దారికి వస్తాడు. నిరుత్సాహ పడకండి అంటూ కళ్లు తుడచింది. అనసూయమ్మ పద్మను గట్టిగా అలుముకుని బావురు మంటూ ఆశగా చూచింది గడియారం పదిగంటలు కొట్టింది." (రంగడి ప్రయోజకత్వం, పుట :162) నలుగురి ముందు పరువు తీసిన కొడకుకుని చూసి అనసూయ దేవుని ముందు అవమానభారంతో వాలిపోయింది.

ఇలా సమాజంలో మధ్య తరగతి జీవితాలు ఎలా ఉంటాయో చక్కగా కళ్ళకు కట్టే ప్రయత్నం చేసింది. పైగి ఎదగలేక కింది స్థాయిలో నిలబడలేక మధ్యలో కొట్టుమిట్టాడుతూ ఉన్న జీవితాలు ఎన్నో ఈ సమాజంలో కన్పిస్తాయి అని తెలియజేసింది.

స్త్రీల సమస్యలు :

సమాజంలో ప్రతి స్త్రీ కూడా స్వేచ్ఛను కోరుకుంటుంది. స్త్రీ కోరుకునేది పురుషులచేత స్నేహ గౌరవాలతో చూడబడే స్వాతంత్ర్యం, తమ ఆలోచనలను తాను నిర్ణయించుకొనే స్వాతంత్ర్యం, విధిలేకనో, అలవాటుగానో కాక, హృదయంతో ప్రేమించగలిగే స్వాతంత్ర్యం, తమ అభిరుచులను తాము అభివృద్ధి పరచుకోగలిగే స్వాతంత్యం, ఒక్క మాటలో చెప్పాలంటే మరొకరి నీడగా కాక తానొక వ్యక్తిగా నిలవగలిగే స్వాతంత్ర్యం. స్త్రీలు ప్రతిఘటించేది పురుషులను కాదు. పురుషుల అధిపత్యానికి ఆస్కారమిచ్చే సామాజికాచారాలను. స్వేచ్ఛను వాంఛించే స్త్రీలు చెడిపోతారనే అభిప్రాయం ఒకటి ఉంది. అది నిజంకాదు. స్వేచ్ఛగా ఆలోచించ గలిగిన వ్యక్తులే నైతిక విలువలను గ్రహించగలరు ఆచరణలో చూపించగలరు. స్వేచ్ఛే నీతికి మూలం. ఈ మార్గంలో స్త్రీ స్వేచ్ఛను వివరిస్తూ యశోదారెడ్డి అనేక కథలను రాశారు.

యశోదారెడ్డి మూడు కథా సంపుటాలలో స్త్రీల జీవితం లేని కథ లేదు. కొన్ని కథల్లో స్త్రీ పాత్రలు ప్రధానంగా కనబడతాయి. కొన్ని కథల్లో స్త్రీ పాత్రలు అంతర్లీనంగా ఉంటూ ప్రధాన పాత్ర నిర్వహిస్తుంటాయి. మరో మాటలో చెప్పాలంటే స్త్రీలకు ప్రాధాన్యత ఇస్తూ రాసిన కథలు అని చెప్పవచ్చు. ఉదాహరణకు ఎచ్చమ్మ, ముత్యాలమ్మ, నాగి కమలమ్మ, సీతమ్మ, రాధమ్మ, శివమ్మ, అనసూయమ్మ మొదలైన స్త్రీపాత్రలు జీవన వాస్తవికతతో కూడినది.

ముఖ్యంగా కథల సంపుటిలోని కథలన్నీ స్త్రీ పాత్రలు ప్రధానంగా సాగుతాయి. స్త్రీలు అచంచల ఆత్మ విశ్వాసంతో జీవితాన్ని గెలుచుకుంటారు. కష్టాల్లో ధైర్యం కోల్పో కుండా నిబ్బరంగా నిలబడి ఎదుర్కుంటారు. అనుబంధాలు, ఆత్మీయతలు, ప్రేమలు, కుటుంబ సంబంధాలను, స్నేహ సంబంధాలను ఎంత ఆత్మీయం చేస్తాయో ఈ కథల్లో ఎంతో నిబద్ధతతో జీవితానుభంతో చిత్రీకరించారు. ఆయా సంబంధాలను ఆదర్శీ కరించారు. ఆదర్శవంతంగా తామున్న పరిస్థితుల్లో ఎలా జీవించాలో మన ముందుంచారు. ఇలా స్త్రీ పాత్రలను మహోన్నతంగా చిత్రించారు.

నిజానికి లత ఎవరో కాదు, ప్రైవేటు డిటెక్టివ్ ఎంగేజ్ చేసిన అమ్మాయి చాలా చురుకైంది, కరాటే ఘూటింగ్, స్విమ్మింగులలో ఆరితేరింది. అవసరం కొద్ది కాల్ గర్ల్ గా కూడా పనికి వస్తుంది. నటనలో మహా ఘటికురాలు. మొదటే అన్ని విషయాలు బాగా బ్రీఫ్ చేశారు. కాబట్టి సర్వసన్నద్ధంగా టేప్ రికార్డర్ తో సహా వచ్చింది. నిజానికి ఆ అమ్మాయి మత్తు మందు కలిపిన టీ తాగలేదు. చక్కెర కలుపుకునే నెపంతో లోపలికి వెళ్ళి అంతవరకే సిద్ధంగా వుంచుకున్న టీ ని తెచ్చుకుని ఆ టీ ని పారబోసి వచ్చింది. కథ నడిపింది. నాటకాన్ని రక్తి కట్టించింది.

ఇంతలోకే మరొక్క స్త్రీ అందుకొని ఏం బ్రతుకు బ్రతుకైనా ఎంగిలి విస్తరి మళ్లా వడ్డనకు అక్కరకు రాదు కదా అన్నది వీళ్లిట్లా మాట్లాడుకుంటూ వుంటూ యువతరంలో జులాయిగాళ్ళు చేరి ఏరా ఎగాదిగా చూస్తున్నావు దాన్న ఇరాదా క్యాహై అంటూ చాలా నీచంగా తానేదో జోక్ చేస్తున్నట్లు అంటూ పండ్లిగిలించాడు. అంతలో ఒక నిజాయితీ పరుడు ఛీ నోర్ముయ్ ఎవరి గతి ఎట్లుందో నీకూ తోడబుట్టువులున్నారు కదా స్త్రీని గూర్చి అంత నీచంగా మాట్లాకు కొంత సభ్యత నేర్చుకో అన్నాడు. దీంతో అందరి నోర్లూ కట్టుబడి నిజమైన స్థితిని గూర్చి ఆలోచించసాగాయి. అప్పుడు గాని ఒక ఆలోచన తళు క్కున మెరువలేదు. అదే ఆ కారులో వచ్చిన వ్యక్తికి సంబంధించిన విషయం. (పరిత్యక్త, పుట : 234) ప్రమీల, బరిబత్తల బొమ్మ కథలలో స్త్రీల సమస్యలను వివరించారు.

దాంపత్య జీవిత సమస్యలు :

మానవ సంబంధాలు అన్నింటిలో మధురమైనది స్త్రీ, పురుష సంబంధం. దీనిని పాశవిక స్థాయి నుండి తప్పించేది ప్రణయము. దివ్యత్వానికి చేర్చేది ధర్మము. ఇలాంటి ధర్మబద్ధమైన ప్రణయమే నిజమైన దాంపత్యానికి జీవము. దాంపత్య జీవనం అనేది స్త్రీకి ఎంత అవసరమో పురుషుడికి కూడా అంతే అవసరం. స్త్రీకి పురుషుడితో సహజీవనం కావలసినట్లే పురుషుడికి స్త్రీతో సహజీవనం కావాలి. స్త్రీ పురుషు మధ్య సాంఘికంగా వున్న ఈ అసమానత్వం వల్లనే స్త్రీ పురుష సంబంధాల్లో అనేక సమస్యలు పుట్టుకొస్తూ ఉంటాయి. దీనిని యశోదారెడ్డి ఎచ్చమ్మ కథా సంపుటిలో నిశ్చితార్థం అనేక కథలో ఇటువంటి స్త్రీ పురుషుల మధ్య దాంపత్య జీవిత సమస్యలు రాకూడదని దైవ సన్నిధిలో గుడ్లో పెళ్ళి చేసుకొని వచ్చి దంపతులు దీవించమంటారు. ఈ కథలో పల్లెటూరి వాతావరణంలో ప్రేమలు ఆప్యాయతలు కనిపిస్తాయి.

యశోదారెడ్డి ఎచ్చమ్మ కథల్లో 'మిఠాయి రాములు' కథలో నేటి సమాజంలో జరుగుతున్న సమకాలీన ఇతివృత్తాన్ని తీసుకొని ఈ కథ చెప్పడం జరిగినది. రాములుకి ఇద్దరు భార్యలు ఉన్నా వారు తమ స్వార్థం చూసుకున్నారే తప్ప భర్త భాగోగులను చూడరు. దాంతో రాములుని పనికి రాని వస్తువుగా జమకట్టారు. ఆ బాధల్ని మర్చి పోవడానికి తాగుడు అలవాటు చేసుకున్నాడు. ఇటువంటి బతుకులు నిత్య జీవితంలో ఎన్నో చూస్తున్నాము. రచయిత్రి నేటి దాంపత్య జీవిత సమస్యలను ఈ కథలో కళ్ళకు కట్టించారు.

మిఠాయి రాములు ముందు చూపు లేనివాడు. వయసులో ఉన్ననాడు కష్టపడి సంపాదించాడు. కానీ దాన్ని కాపాడుకొని ముందు చూపుతో వెనకేసుకోలేదు. వయసు ఉన్ననాడు, తిని, తాగి, భార్యలతో రాత్రీ, పగలూ అనకుండా సుఖపడ్డాడే తప్ప, ముసలి వయసులో పరిస్థితులు ఎలా ఉంటాయో అని దూరాలోచన చేయని మూర్ఖుడు.

ఈ కథలో రచయిత్రి తన అనుభవంలో ఎదురైన వారి మనస్తత్వాలు, అభిప్రాయాలు వెలిబుచ్చింది. స్వయంగా తన అనుభవంలోని సంఘటనను కూడా తెలియజేసింది. "ఎద్దున్నోనికి బుద్ధిలేదు, బుద్ధిన్నోనికి ఎద్దులేదు" అన్న సామెత గుర్తొస్తుంది ఈ కథలో. భార్య మంచిదైనా భర్త మంచి వాడుకాదు ఒకచోట మరొకరి విషయానికొస్తే భర్త ఎంతో పేరున్నవాడు కాని ఎందుకూ

అంటూ ఈసడించుకుంటుంది భార్య. అదే విధంగా రచయిత్రి భర్త గొప్ప కళాకారుడు కాబట్టి అందమైన బమ్మను చూసి మనసారా సంతోషించాడు. అది చూసి అసూయపడ్డ ఆమె తన తప్పును మెల్లగా తెలుసుకుంది. తన అనుభవంలోని సంఘటనలను సమాజంలో చూసిన అనేక విషయాలను ఎచ్చమ్మ కథలు అనే కథా సంపుటిలో అక్షర బద్ధం చేశారు. భార్యభర్తలు సంసారం అనే బండికి రెండు ఎద్దుల్లాంటి వారు అవి సమానంగా నడుస్తేనే గమ్యం చేరుతాయి. అదేవిధంగా భార్యభర్తలు ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకొని జీవించాలని ఈ కథ ద్వారా వివరించారు.

వివాహ వ్యవస్థ పరిచయం :

భారతీయ వివాహ వ్యవస్థ అతి పవిత్రమైనది. కుటుంబాన్ని నిర్ణయంచేది, నిర్మించేది వివాహం. పురాణాల కాలంలో, రాజరికపు రోజులలో పురుషుడు పరాక్రమాన్ని చూపి స్త్రీని వివాహం చేసుకునేవాడు. ఆ కాలంలో స్త్రీని ఆస్తిగా భావించే వారు. పురుషుడు స్త్రీని పోషించగలడా, కాపాడగలడా మొదలైన అంశాలకు ప్రాధాన్యత ఉండేది. స్త్రీ వ్యక్తిత్వానికి గుర్తింపు ఉండేది కాదు. ప్రేమించుకొని పెళ్ళిచేసుకొన్న భార్యభర్తలు కలిసి మెలసి ఆడుతూ పాడుతూ సంసారాలు చేస్తే ఆ ఇల్లే స్వర్గం అవుతుంది. అయితే ప్రేమ పేరుతో జరిగే ప్రేమ వివాహాల్లో స్త్రీలే ఎక్కువగా మోసపోతున్నారు. ప్రేమ, పెళ్ళి పేరుతో పురుషుడు స్త్రీని ఈనాటికి తన బానిసగానే ఉపయోగించుకొంటున్నాడు. ప్రేమించిపెళ్ళి చేసుకున్నంత మాత్రన ఆడదానిపైన సర్వాధికారాలు పురుషునికి ఎలా వచ్చాయి. స్త్రీ వీటినన్నింటిని నుండి ఎందుకు రక్షించుకోలేక పోతుంది. దీనికి గల ముఖ్య కారణం ఈ నాటికీ మారని సామాజిక దృక్పథమే అని రచయిత్రి చెప్పుతున్నారు.

పరంధామయ్య గారు మీరేమన్నా నాకేం బాధలేదు. మా కులంలో మూడు రకాల పెళ్ళిళ్ళు చెల్లుబడిలో వున్నాయ్. ఇంటి పెద్దలు దాసరిని మధ్యవర్తిగా పెట్టి నిశ్చ యించే పెళ్ళి. ఈ పెళ్ళి కూడా పిల్ల ఇష్టానికి వ్యతిరేకంగా జరుగదు. రెండవది ఎత్తుకట్ల పెండ్లి. ఇది వధూవరుల పెద్దల ప్రమేయం లేకుండా జరుగుతుంది. ఇద్దరూ కలిసి ఒక రాత్రి వెళ్ళిపోయి మరునాడు విందుతో పెద్దలందరి ఆశీర్వాదం పొందే పెండ్లి మూడవది ఇల్లరికపు పెండ్లి ఓలీ ఇవ్వలేని వరుడు ఇల్లరికానికి అంగీకరిస్తాడు.

ముగింపు :

సాహిత్యం సార్వజనీనమైనది. సార్వకాలికంగా ఉంటుది. మనిషిలో పరివర్తన తెచ్చి జ్ఞానజ్యోతిని వెలిగించేలా ఉండా. జీవితంలోని కష్టనష్టాలను తాను కొంత సేపయినా మరిచిపోయేటట్లు రచన చెయ్యాలి. ఇటువంటి రచనలు నేటి కాలానికి ఎంతో అవరసరం. ఇలాంటి రచనలు చేసిన వారు ముదిగంటి సుజాతారెడ్డి గారు. తెలంగాణ సామాజిక జీవితంలో వస్తున మార్పులకు అనుగుణంగా ప్రతిస్పందిస్తూ యశోదారెడ్డి అనేక కథలు రాసింది. సామాజికక జీవన పరిస్థితులను వీరి కథల్లో చిత్రించటం విశేషంగా చెప్పవచ్చు.

ఆధార గ్రంథాలు :

1. పాకాల యశోదారెడ్డి. యశోదారెడ్డి కథలు మొదటి సంపుటి, నవచేతన పబ్లిషింగ్ హౌజ్, హైదరాబాద్.
2. పాకాల యశోదారెడ్డి, యశోదారెడ్డికథలు రెండవ సంపుటి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్, హైదరాబాద్
3. వేదగిరి రాంబాబు, కథానిక, లక్ష్యము - లక్షణాలు, శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్.
4. పోరంకి దక్షిణమూర్తి, కథానిక స్వరూప స్వభావాలు, హైదరాబాద్. 1988.
5. రావి ప్రేమలత, భారతీయ సాహిత్య నిర్మాతలు పాకాల యశోదారెడ్డి, సాహిత్య అకాడమి ప్రచురణలు, 2015

★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దక్షిణాంధ్ర యుగంలో వైదిక కర్మాచరణం

-వై. శివకుమార్, పరిశోధకయ విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

శ్రీకృష్ణదేవరాయల యుగం, తెలుగు సాహిత్యానికి 'స్వర్ణయుగం'గా ప్రసిద్ధికెక్కింది. శ్రీకృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయలు దక్షిణదేశ పరిపాలన కోసం, తెలుగు నాయక రాజులను మధుర, తంజావూరులలో తమ సామంతులుగా నియమించుకొన్నారు. నాయకరాజుల ఆదరణ కోసం తెలుగు సైనికులు, కవి పండితులు తెలుగు ప్రాంతం నుండి దక్షిణ దేశానికి తరలివెళ్ళారు. క్రీ.శ.1565 లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగర సామ్రాజ్యం మహ్మదీయుల వశమైంది. అందువల్ల తెలుగు ప్రాంతంలోని కవులకు, గాయకులకు, శిల్పులకు రాజాదరణ తగ్గిపోయింది. కాబట్టి, తెలుగుప్రాంతంలోని కవులు, పండితులు, శిల్పులు మొదలైనవారు మధుర, తంజావూరుల్లోని రాజులను ఆశ్రయించారు.

సాహిత్య పోషణలో, రాజ నిర్వహణలో నాయక రాజులు విజయనగర రాజులను ఆదర్శంగా తీసుకొని, తెలుగు కవి పండితులను, తెలుగు భాషా సాహిత్యాలను పోషించారు. కాబట్టి, 17, 18 శతాబ్దాలలో తెలుగు సాహిత్యం తెలుగుదేశం సరిహద్దులను దాటి దక్షిణ దేశం, ముఖ్యంగా తంజావూరు, మధుర, చెంజి, పుదుక్కోట, మైసూరు మొదలైన కేంద్రాలలో విలసిల్లింది. తెలుగు సాహిత్య చరిత్రకారులు 'దక్షిణాంధ్ర యుగం' అని ప్రత్యేకించి, ఆంధ్ర వ్యాయ పరిణామంలో ఆ కాలపు ప్రాధాన్యతను గుర్తించారు. ఆ కాలం ప్రక్రియ వైవిధ్యం లోనూ, రచనా స్వరూపంలోనూ, భాష, శైలులలోనూ, సాహిత్య ప్రయోగాలలోనూ ఎంతో ప్రత్యేకతను ప్రదర్శించింది. ఇలా ఎన్నో విశిష్టలతో వెలువడిన ఈ యుగంలో నాయక రాజులు ఆచరించిన వైదిక కర్మాచరణ ప్రశస్తిని గురించి కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

వైదిక కర్మాచరణం :

నాయక రాజులు బ్రాహ్మణులకు అగ్రహారాలు ఇచ్చి పోషించడమే కాకుండా వాళ్ళతో వైదిక కర్మకాండలను నిర్వహింపచేసేవాళ్ళు. వివాహ సమయంలో పురోహితులకు భూరి సంభావనలిచ్చినట్లు కొన్ని కృతుల్లో కనిపిస్తుంది.

విజయరాఘవ కళ్యాణం :

సంకల్పం : శుభశోభనే ముహూర్తే ఆద్యుః బ్రాహ్మణుః ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే, వైవస్వతమన్వంరే, కలియుగే ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరత ఖండే, అస్మిన్వర్తమానే వ్యవహారిక చాంద్రమానే సౌమ్య నామ సంవత్సరే, ఉత్తరాయనే, వసంతరౌ వైశాఖమాసే శుక్లపక్షే ఆద్యశుభ నక్షత్ర, శుభ యోగే, శుభకరణ యుక్తాయాం అస్యాంశుభతితౌ అచ్యుత భూపాల కుమారస్య, విజయ రాఘవ భూపాలస్యవివాహాఖ్యం కర్మ కరిష్యమాణస్త దాదౌ.

పైన తెలుపబడిన కాలం వల్ల ఈ నాటకం క్రీస్తుశకం 1669 ఏప్రిల్ 21 మే 7 తేదీల్లో రచించబడింది.

మన్నారుదాస విలాసం :

సంకల్పం : శుభే శోభనముహూర్తె..... శుభకృన్నామ సంవత్సరే, ఉత్తరాయణే, వసంతరౌ చైత్రమాసే శుక్ల పక్షే ఆద్వ పంచమ్యాంశుతిథౌ గురువాసర యుక్తాయాం..... ఆస్యాం శ్రీ రఘునాథభూపాల కుమారస్య అచ్యుత విజయ రాఘవ భూపాలస్య ఉద్వాహాఖ్యం కర్మకరిష్యమాన తదాదౌ

పై సంకల్పం వలన మన్నారు దాస విలాసం నాటకం క్రీస్తుశకం 1662 ఏప్రిల్ 18వ తేదీన రచించారు.

రంగాజమ్మ తన నాటకంలో రచనా కాలాన్ని తెలపడంతో పాటు, వివాహ ప్రక్రియ, అక్కడ జరిగే విషయాలన్నింటిని ఈ విధంగా వివరించింది.

"నుముహూర్తో స్మిత్యనుగృహ్ణంతు సముహూర్తమస్తు సుప్రతిష్టితమస్తు"

అంటూ....

వా. అని యీ విధాన, దేవతాహ్వాన, నాంద్యగ్నిముఖ, స్నాతకవ్రత, పునఃపుణ్యాహవచన, అంకురార్పణ, కన్యావరణ, మంగళాష్టక, నవ వస్త్రధారణ మంగళ సూత్రధారణ వివహప్రధాన హోమాది శుభకర్మంలాచ రింప జేయుసమయంబున" అని మరియు పురోహితులు వివాహ శేష హోమంబులు శేఖరించు కళ" అని వివాహ విధానాన్ని, చేయాల్సిన కృత్యాలను గురించి రంగాజమ్మ చాలా వివరంగా వివరించింది.

మన్నారు దేవుడుహేమబ్జనాయికా స్వయంవరంలో

సంకల్పం-శుభేశోభనే ముహుర్తౌ.....సౌమ్యనామ సంవత్సరే, ఉత్తరాయణే, వసంతర్తే, చైత్రమాసే శుక్లపక్షే, అద్యశుభ అద్య శుభ నక్షత్ర. రక్తాబ్జనాయికా రాజ గోపాలయోః ఉద్వాహాఖ్యం కర్మకరిష్య మాణ" అని కాల నిర్దేశాన్ని తెలుపుతున్నారు. దీని వలన నాటకం క్రీ.శ 1667-మార్చి21-ఏప్రిల్ తేదిల మధ్య రచించిందని చెప్పవచ్చు. విజయ రాఘవ కళ్యాణనికి, దీనికి మధ్య ఒక నెల రోజుల వ్యవధి ఉండవచ్చు.

విజయ రాఘవ నాయకుడు పూతనహరణంలో కాల నిర్దేశం చేశాడు. ఇక్కడ వివాహం ప్రక్రియ లేదు కాని స్వస్తివాదనం అనే వైదిక ప్రక్రియ ఉంది.

స్వస్తి వాచక అంటే శుభసమయాలను, శుభ సమయాల తర్వాత సర్వారిష్ట శాంత్యర్థం చేసే వైధిక కర్మ. ఇక్కడ నందుడు పురోహితులను పిలిపించి, తన కుమారుడైనా శ్రీ కృష్ణుడికి స్వస్తి వాచనం ఆచరించమని కోరే సమయంలో..

"శుక్లాంబరధరం విష్ణుమ్"అని ....శుభేశోభనముహుర్తే ఇత్యాదిగా ప్రారంభించి అస్మిన్ వర్తమానే, వ్యావహారికే, చంద్రమాన ఖరనామ సంవత్సరే ఉత్తరాయణే వసంతర్తే చైత్రమాసే, శుక్ల పక్షే ఆద్య పంచమ్యాం శుభతిధౌ గురు వానర సంయుక్తాయాం..... అస్యకుమారస్య సర్వారిష్ట శాంత్యర్థం కలశపూజాం కరిష్యే. అనేనకలశోదక మార్జనేన అన్యకుమారస్య సమస్త పీడాపరిహారోస్తు.... అస్మిన్ గృహేశోభన పరంపరావాప్తిరస్తు" ఖర సంవత్సరం క్రీ.శ. 1658తో సరిపోతుంది. ఇక్కడ పుణ్యాహవచన విధానం చెప్పబడింది. కళశంలో నీటిని ఉంచి, మామిడి కొమ్మల పై నుండి, కలశజలాన్ని మంత్ర సంస్కారంగా చేసి కలశ పూజ అయిన తర్వాత ఆ జలాన్ని ఇంటిలోపల చల్లుతారు. దీని వలన ఇంట్లో ఉండేవారికి, ప్రత్యేకంగా స్వస్తి పుణ్యాహవచనం కావాల్సిన వారికి సమస్త పీడలు పరిహారం అవుతాయని నమ్మకం.

విప్రనారయణ చరిత్ర- తిరువారాధన సమయంలో సంకల్ప ఇలా ఉంది. శుభేశోభన ముహుర్తే.....అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమానేన నందననామాసం మత్పరే ఆయనే, శుభమానే శుభకరనే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథే చంపకారణ్య పుణ్య క్షేత్రే శ్రీరాజగోపాల స్వామి సన్నిధౌ. ''విజయరాఘవ భూపాలస్య సర్వాభిష్ట సిధ్యర్థం శ్రీరాజగోపాల స్వామి పూజాంకరిష్యే." ఇందులో తెలుపబడిన సంవత్సరం-నందన- ఇది విజయరాఘవ నాయకుడు రాజ్య పాలన చేసిన కాలం. (క్రీ. శ 1652) దీనిని బట్టి ఈ నాటకం విజయ రాఘవ నాయకుని పరిపాలన కాలంలో వెలువడిందని అర్థం అవుతుంది.

పై ఉదాహణలను బట్టి వైదిక కర్మలను ఆచ రించడంలో నాయక రాజులు ఎంత భక్తి శ్రద్ధలు వహిస్తున్నారో అర్థం అవుతుంది. అంతేకాకుండా ఈ సంకల్పంలో 'చాంద్రమానం' అని వ్యవహరింపబడింది. దీనిని బట్టి నాయక రాజులు, మాసపరిగణాన్ని తెలుగు దేశ పద్ధతినే పాటిస్తున్నారనేది స్పష్టం అవుతుంది. 'సౌరమాన మానం' అనేది ద్రావిడ ప్రాంతంలో ప్రచారంలో ఉంది. ఈ కారణం వల్లనే తమిళ సంవత్స రాలు, తెలుగు సంవత్సరాలలో కొన్ని రోజులలో స్వల్ప మైన తేడాలుంటాయి.

ఆనాటి నాటకాలలో ఇటువంటి సంకల్పం రాయడం ఈ కాలంలోని కొందరికి ఛాందసవాదంగా కనిపించవచ్చు, కానీ చరిత్ర ప్రకారంగా చూస్తే ఇటువంటి సాంప్ర దాయాల వలన చరిత్ర, సాహిత్యాల చిక్కుముడులు విప్పడానికి ఎంతగానో సహకరిస్తాయి.

నాయకరాజుల కాలంలో మరొక విశేషం ఉంది, అదేంటంటే నాయకరాజుల కాలంలో ఉన్న బ్రాహ్మణ ప్రభావం, వైదిక కర్మ విధానం, మొదలైనవి మహారాష్ట్ర రాజులు రాసిన రచనల్లో కనిపించవు.

ముగింపు :

దక్షిణాంధ్ర యుగంలోని16,17 శతాబ్దాల మధ్య కాలంలో ఉన్నటువంటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, సారస్వత అంశాలను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతాయి. సమాజంలోని ప్రజల జీవన విధానాన్ని గురించి శివకవుల తర్వాత, మళ్ళీ నాయక రాజుల కాలంలో వెలువడిన రచనలలోనే ఎక్కువ వివరాలు తెలుస్తున్నాయి. దక్షిణాంధ్ర యుగంలోని సాంఘిక పరిస్థితుల పరిస్థితులను గురించి చేస్తున్న అధ్యయనంలోని కొన్ని ప్రధాన విషయాలను ఈ పత్రంలో చర్చించడం జరిగింది. ఇటువంటి అధ్యయనాలు ఇంక వివరణాత్మకంగా, విమర్శనాత్మకంగా జరపవలసిన అవసరాన్ని ఈ పత్రం ద్వారా సాహిత్య అధ్యయన శీలురకు, పరిశోధకులకు జ్ఞప్తికి తీసుకురావడం జరుగు తున్నది.

ఉపయుక్త గ్రంథసూచి :

1. ఆరుద్ర. 2004. సమగ్రాంధ్ర సాహిత్యం (2వ సంపుటం). హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
2. ఆరుద్ర. 2015. ముద్దుపళని, రాధికా సాంత్వనం. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.
3. కుసుమాబాయి, కె. 2001. నాయక రాజుల చరిత్ర- కళా సంస్కృతి. హైదరాబాదు: కావ్యశ్రీ గ్రాఫిక్స్.
4. కృష్ణారావు, వై. 1986. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: తెలుగు అకాడమి.
5. జయ రాములు, బి. 1992. సాంత్వన కావ్యాలు - శృంగార నాయికలు. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్. పరిశోధన వ్యాసం.
6. నాగయ్య, జి. 2009. తెలుగు సాహిత్య సమీక్ష. తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణ.
7. తెలుగు అకాడమి. 2005. తెలుగు-తెలుగు నిఘంటువు . హైదరాబాదు: తెలుగు అకాడమి ప్రచురణ.
8. ప్రతాపరెడ్డి, సురవరం. 2015. ఆంధ్రుల సాంఘిక చరిత్ర. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్
9. రామారావు, ఎస్వి. 2012. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: పసిడి ప్రచురణలు.
10. వెంకటరావు, నిడదవోలు. 1978. దక్షిణ దేశీయాంధ్ర వ్యాయం. మద్రాసు: మద్రాసు విశ్వ విద్యాలయం.
11. వేంకటావధాని, దివాకర్ల. 2009. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర. హైదరాబాదు. ఆంధ్ర సాహిత్య పరిషత్తు.
12. వెంకటరమణయ్య, నేలటూరు.1980. దాక్షిణాత్యాంధ్ర సాహిత్యం. మదరాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.
13. శ్రీరామమూర్తి, కొర్లపాటి. 1996. తెలుగు సాహిత్య చరిత్ర. విశాఖ పట్టణం: రమణ శ్రీ ప్రచురణ.
14. సత్యనారాయణ, కంభంపాటి. 2008. ఆంధ్రుల సంస్కృతి- చరిత్ర2. హైదరాబాదు: హైదరాబాదుబుక్ ట్రస్ట్.(అనుపమ ప్రింటర్స్)

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 7 (3), July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాత్ర సృజన పద్ధతి

- ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు

'ఈ ప్రపంచం ఒక నాటకరంగం' అన్న సూక్తి మౌక్తికాన్ని రాల్చిన మహాకవి ఎంతటి అనుభవశాలో గదా! ఈ రంగస్థలంలో ఎన్నో రకాల పాత్రలు తారసపడుతుంటాయి. ఛలోక్తులు విసిరేవాళ్ళు, తనపై తనే జోకులు వేసుకొనేవాళ్ళు, ప్రతి విషయాన్నీ మతిమరుపుకు వదిలేవాళ్ళు. దైన్యానికి మారుపేరుగా బతుకు సాగించే వాళ్ళు, తడబాటుగా ఏకాంతంగా ఉండేవాళ్ళు, ఏ నిర్ణయానికి రాలేక ఊగిసలాడే వాళ్ళు మూర్ఖులైన వాళ్ళు, జ్ఞానార్కులైనవాళ్ళు, దుష్టులు, ధర్మ విశిష్టులూ ఇలా.... ఇలా.... ఎన్ని పాత్రలో!

అటువంటి పాత్రలకు ప్రాతినిధ్యం వహించేది సాహిత్యం. సాహిత్యంలో కనిపించే పాత్రలన్నీ లోకంలోని మానవులకు సంకేతాలే. రచయితల వివిధ ప్రక్రియలలో పాత్రల పేరుతో మానవ జీవితాన్ని ప్రతిబింబింపచేశారు.

మన సాహిత్య ప్రక్రియలలో కథానిక, నవల, నాటకం వంటివి కథ లేకుండా లేవు. ప్రాచీనకాలంలో కథ లేకుండా, కథాస్పర్శలేకుండా కవిత్వం దాదాపు లేదు. ఒక వేళ ఉన్నా అది చాలా తక్కువే. కావ్యమంటే కథతో కూడిన కావ్యమనే ప్రాచీన కాలంలో తాత్పర్యం. ప్రాచీన కాలంలో కవిత్వ ధోరణులలో ఒకటైన భావకవిత్వంలో కథ ఏముందని అడగవచ్చు. కాని అవి సంఘటనలకు స్పందనలు. స్పందనలు సైతం కథాస్పర్శలేకుండా స్పష్టతను పొందలేవు. కథాస్పర్శ, కథాంశం అని అన్నా మంటే దాని అనుభవ స్పర్శతో కూడిన పాత్ర యుంటుంది.

మనం ఏదయినా ఒక కథనో, నవలనో చదివాక మనకు గుర్తుండేది, మన మనసును వెంబడించేది ఏమిటి? అసలు ఏ రచననయినా చదివాక మనకు ఎలాంటి అనుభవమో, అనుభూతో మిగలకపోతే ఆ కావ్యాన్నో రచననో చదవటం వలన సమయం వృథాయే తప్ప లాభమేమీ లేదు. శక్తి గల పాఠకుడైతే అటువంటి రచనను చదివి ఎలా రాయకూడదో నేర్చుకుంటాడు. ఏ రచననయినా చదివాక సహృదయ పాఠకుని మనసును వెంబడించి వెంటాడేది. అందులోని సంఘటనో, పాత్రో, వాక్యమో, అలంకారమో ఏదో ఒకటి ఉంటుంది. అలా వెంబడించేదానిని సృష్టించటంలో రచయితలకుపకరించే శక్తి కావ్యలోకాదుల్ని[1] పరిశీలించటం వలననే సిద్ధిస్తుంది.

అలా పరిశీలించి చెప్పేటప్పుడు సృజనశక్తిని ఏ మేరకు రచయిత ఉపయోగించగలుగుతాడో దానిని బట్టే కావ్యానికిగాని, మరో ప్రక్రియారచనకుగాని గౌరవం కలుగుతుంది. నవనవోన్మేషంగా లేకుండా, నవ్యత లేకుండా ఏ రచనా ఆదరించబడదు.

రచయితలు బ్రహ్మదేవుళ్లేంకాదు. లోకాన్ని చూసే కథను, అందులోని పాత్రల్ని నిర్మించుకుంటారు. అందుకే 'లోకమ్ము వీడి రసమ్ములేదు'[2] - అని అన్నారు. కథను పాత్రల్ని సృష్టించటంలోకవికి పరిస్థితుల ప్రోద్బలం చాలాఉంటుంది. బ్రహ్మసృష్టి సైతం ఇందుకు భిన్న మైందేమీ కాదు. ఇష్టం వచ్చినట్లు ప్రాణుల్ని సృష్టించటానికి స్వేచ్ఛలేదు. ఆ ప్రాణి పాపపుణ్యాల బాలెన్స్ షీట్‌ను బట్టే పుట్టుక. పాపపుణ్యాలను మనం అంగీకరించకపోతే, తల్లిదండ్రుల జీన్స్ వంటివే ప్రధాన పాత్ర వహిస్తాయి అని చెప్పుకుందాము! తల్లిదండ్రులను, పూర్వులను అనేక విషయాలలో పోలిన పిల్లలనే సృష్టించగలడు తప్ప ఇతరత్రా అవకాశంలేదు. రచయిత కూడా అంతే. తాను చూచిన లోకంలోని అనుభవంతోనో, దోహదంచేసిన ఇతర పరిస్థితులతోనో కావ్యంలో పాత్రల్ని సంఘటనల్ని సృష్టించ గలుగుతాడు.

తిలక్ రాసిన అమృతంకురిసిన రాత్రిలో 'నా కవిత్వంలో నేను దొరుకుతాను' - అనే ఖండిక ఉంది. అందులో

"సృష్టియొక్క రహస్యం
స్రష్టకు తెలియకపోవటమే చిత్రం అద్భుతం
అద్భుతం విచిత్రం
ఇలాంటి పిల్లవాణ్ణి ఎందుకుకన్నావు...
ఏయే మార్పులు శక్తులు నీలో పని చేశాయి
అంటే ఏ తల్లీ చెప్పలేదు.
ఏ ద్రవ్యసంయోజితం వల్ల ప్రాణం కలుగుతుంది
ప్రాణానికి ఏరూపం కావాలో
ఏరూపం సరిపోతుందో
ప్రాణమే నిర్ణయించుకుంటుంది
శరీరం ముందుగా ఏర్పడి
